# పునరావాసం - పోరాటం




title 1st page



title 2nd page

# సూరంపాలెం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం

## ఆర్. ఆర్. ప్యాకేజి అమలు తీరు - పరిశీలనా నివేదిక

(REPORT ON SURVEY ON THE STATUS OF DISPLACED FAMILIES UNDER SURAMPALEM PROJECT)

Submitted to

Hon'ble Shri. M. SUBRAMANYAM, I.A.S

District Collector & Magistrate

Kakinada

and

Hon'ble Shri. K. MURALI

Project Officer - I.T.D.A,

Rampachodavaram.

*Legal Aid and Research cell*

**RAJIV GANDHI INSTITUTE OF LAW**

KAKINADA - 533 005

Phone No. 0884-2378922

Cell No. 94409 76303

## తప్పనిసరి

- జి.ఒ.68, 76, 119, 120ల ప్రకారం.
- పునరావాసం గూర్చి కుటుంబంవారీగా అన్ని వివరాలతో జిల్లా గజెట్‌లో ప్రకటన. (క్లాజు-5.18)
- 2.5 హెక్టార్లు అంటే 6.25 ఎకరాల మెట్ట (లేదా) (క్లాజు-6.5) 1.25 హెక్టార్లు అంటే 3.15 సెంట్ల పల్లం. భూమి అభివృద్ధి ఖర్చు.
- ప్రతి వయోజనుడికి 5 సెంట్ల ఇళ్లస్థలం, ఇల్లు. అన్నివసతులతో కాలనీ (క్లాజు-6.2)
- రిజర్వాయర్‌లో చేపలు పట్టుకునే హక్కు.
- ఇళ్లస్థలంలో, పొలంలోగల కట్టడాలు, బావులు, బోర్లు, చెట్లకు పరిహారం (క్లాజు-6.2)
- అటవీ ఫలసాయం పోగొట్టుకుంటున్నందుకు 500 రోజులు వ్యవసాయ కూలీ. (క్లాజు-6.19)
- స్థానభ్రంశం చెందినందుకు 240రోజుల కూలీ (క్లాజు-6.14)
- రవాణా ఖర్చులు, పశువులకొట్టం రూ.3000/-
- వృత్తిపనివారికి రూ.25000/- (క్లాజు-6.9)

## ఇంకా అవకాశాలు

- భూమికి పరిహారంగా 20% అధికంగా రెవిన్యూడివిజనల్ ఆఫీసర్ చెల్లించవచ్చు. ఇంకా ఎక్కువకోసం కలెక్టరు, అంతకంటె ఎక్కువ ప్రభుత్వాన్ని కోరవచ్చును.
- చదువుకున్నవారికి పాలిటెక్నిక్‌లో సాంకేతిక విద్యలో శిక్షణ.
- చేపలు పట్టుకునే శిక్షణ, సాధనాలు.
- బాంక్ ఖాతా తెరచి రావలసిన సొమ్ము దాంట్లో జమ.



## ఇప్పడే అందిన వార్త

ప్రాజెక్టుల భూసేకరణలో బాధితులకు ఉద్యోగాలు, షేర్లు

మెగా ప్రాజెక్టుల కోసం భూములు స్వాధీనం చేసుకున్నట్టయితే, ఆ భూములు కోల్పోయిన వారికి అక్కడ స్థాపించే పరిశ్రమలలో ఉద్యోగాలు లేదా ఈక్విటీ షేర్లు ఇవ్వాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ప్రత్యేక ఆర్థిక మండలుల పట్ల వ్యతిరేకత తగ్గించడానికి ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఒక పాలసీ నోట్‌ను అన్ని మంత్రిత్వ శాఖలకు పంపించింది. భూమి సేకరించిన పరిశ్రమ నిర్వాసిత కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని గ్రామీణాభివృద్ధిశాఖ తమ నోట్‌లో సూచించింది. ఒక వేళ ఉద్యోగం ఇవ్వలేనట్టయితే, 750రోజుల వ్యవసాయ కూలీలో 20 శాతం విలువకు సమానమైన షేర్లు పరిహారంగా ఇవ్వాలని కూడా ప్రతిపాదించింది. ఒక వేళ స్వాధీనం చేసుకున్న ప్రాంతం ఇంటి కోసం ఉద్దేశించినదైతే, ఆ కుటుంబానికి ప్రాజెక్టు ప్రాంతంలో అపార్ట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. స్వాధీన ప్రాంతంలో నీటిపారుదల ప్రాజెక్టు చేపడితే, పరిహారంగా చేపలుపట్టే హక్కునివ్వాలి. ఈ ప్రతిపాదన ప్రకారం, ప్రాజెక్టు మొదలు కాకముందే పరిహారంచెల్లింపు జరగాలి. భూమి కోల్పోయిన వారిని సంప్రదించిన మీదటనే పునరావాస పరిహారం నిర్ణయించాలి. కొత్త జాతీయ పునరావాస విధానంపై అన్ని మంత్రిత్వ శాఖలు సూచనలు, అభ్యంతరాలు వ్యక్తం చేసిన తరువాత క్యాబినెట్ పరిశీలించి తగిన మార్పులతో ఆమోదిస్తుంది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3, వార్త

## విషయసూచిక


1 పోరాటం – పునరావాసం – అవకాశాలు

ప్రభుత్వ ఉత్తర్వులు 5

2 ప్రాజెక్టువల్ల నష్టపోయే కుటుంబాలకు పునరావాసం జి.ఒ.68 11

3 పై జి.ఒ.కు సవరణలు (1) 13–4–2006, (2) 26–6–2006 17

4 ఉపాధిలో శిక్షణపై 1991లో దేవీపట్నం మండలంలో నిర్వహించినసర్వే 18

5 పోలవరం వివాదంలో కేంద్రసాధికార కమిటీ విధించిన నిబంధనలు 22

6 పోలవరం ప్రాజెక్టుకింద పునరావాసం అమలు జరుగుతున్న

తీరు – వార్తలు 27

7 సెస్, సూరంపాలెం అంచనా 41

8 సూరంపాలెం కేసు ముగిస్తూ కోర్టు ఉత్తర్వులు 43

9 రాజీవ్ లా ఇన్స్టిట్యూట్ (కాలేజి) కాకినాడవారి సూరంపాలెం

పునరావాసంపై అధ్యయనం – సిఫార్సులు 44

10 అనుభవాలు – గాంధీనగరం గ్రామస్తులతో జూన్ 2005లో

ప్రాజెక్టు ఆఫీసర్ (గిరిజనసంక్షేమ) ఒప్పందం 76

11 పునరావాసం ఓ బృహత్తర కర్తవ్యం – పలుకోణాలనుండి పోలవరం 81

12 వనరులు పంచుకోవాల్సిందే 84

13 పోలవరంకింద పశ్చిమ, తూర్పుగోదావరిలో పునరావాసం–ప్రభుత్వం ఏర్పాటు

⁂ 'పోలవరం' కింద మునిగిపోతున్న గ్రామాలు పశ్చిమగోదావరి 88





⁂ స్టేట్‌మెంట్ 'ఎ' 89

ప్రాజెక్టుస్థాయి పునరావాస కమిటీ

ప్రాజెక్టుస్థాయి పర్యవేక్షణ కమిటీ

⁂ పునరావాసం కోసం జిల్లా అధికారులు రూపొందించిన ప్రణాళిక 92

⁂ గ్రామ పంచాయితీ కమిటీలు 94

⁂ నిర్వాసితులను, గ్రామాలను, భూమిని గుర్తించిన వివరాలు 96

⁂ గ్రామసభ నిర్వహించిన తేదీలు, ప్రదేశాలు 98

⁂ ఇందిరాసాగర్ ప్రాజెక్ట్ తూర్పుగోదావరి పునరావాసం

చిత్తుప్రతి నమునా 99

## పోరాటం - పునరావాసం - అవకాశాలు

చేతులుకాలాక ఆకులుపట్టుకున్నట్లు, ప్రాజెక్టులు అడ్డుకోవడానికి అన్ని ప్రయత్నాలు విఫలమైన తరువాతనే ప్రజాసంఘాలు, కట్టుకోడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్న తరువాతనే ప్రభుత్వం పునరావాసంమీద దృష్టి పెడుతున్నాయి. అనుమతులు వచ్చేంత వరకే, అదీ కోర్టులు కల్పించుకుంటే, పనులు ఆగుతున్నాయి. నిర్వాసితులలో, ఉన్నవారు ఎక్కువ పరిహారంకోసం తంటాలుపడుతుంటే – లేనివారు సంఘాలచుట్టూ, అధికారులచుట్టూ తిరిగి విసిగిపోతున్నారు.

ప్రతీ ప్రాజెక్టుకు పునరావాస ప్రణాళికలు తయారుచేయవలసిందిగా, మెరుగైన పునరావాసానికి సలహాలివ్వవలసిందిగా ప్రభుత్వం, సెస్ (సెంటర్ ఫర్ ఎకనామిక్ సోషల్‌స్టడీస్), అగ్రికల్చరల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌వంటి సంస్థలను కోరుతుంది. వారి సలహాలు నచ్చినమేరకు అమలుచేయవలసిందిగా ఆదేశిస్తుంది. ఈ ఆదేశాల అమలులో అవకతవకలు, అప్పటికే పోరాటంలో అలసిపోయి, దిక్కుతోచని జనాన్ని మరింత దగాచేస్తున్నాయి.

### కళ్ళఎదుట అనుభవాలు – అమలు జరగని ఒప్పందాలు – కోర్టుతీర్పులు

గ్రామసభను సంప్రదించనందుకు తూర్పుగోదావరిజిల్లా గిరిజన ప్రాంతం గంగవరంమండలంలో సూరంపాలెం రిజర్వాయర్ నిర్వాసితుల తరపున ఆనాటి సర్పంచ్ సారపుపోతురాజు, ఒక స్వచ్ఛందసంస్థ 'సమత' కోర్టుకెక్కారు. ఆసంప్రదింపులు పూర్తి చేయవలసినదిగా ఆదేశిస్తూ కోర్టు రిజర్వాయర్ నిర్మాణాన్ని నిలుపు చేసింది. ప్రభుత్వం'సెస్'వారిచేత పునరావాస ప్రణాళిక తయారు చేయించింది. నిర్వాసితుల్లో 243 కుటుంబాలకు 'సెస్' పునరావాసం సూచిస్తే[1] – అధికారులు, స్వచ్ఛందసంస్థ, సర్పంచ్ 167ఇళ్ళకుమాత్రమే పునరావాస ప్రణాళికతయారుచేశారు.[2] పునరావాసంలో ప్రగతిని ఆరు నెలలకోసారి తెలియచేయవలసిందిగా కోర్టు ఆదేశించింది. భూమికి భూమి ప్రణాళికలో చూపించారుకాని గిరిజనులకు ఈనాటికి ఈ భూమి అభివృద్ధి చేసి అప్పగించలేదు. ఇళ్ళనిర్మాణం పూర్తికాలేదు. పునరావాసంలో భాగస్వామియైన స్వచ్ఛంద సంస్థగాని, సర్పంచ్‌గాని ఈ లోపాలను కోర్టు దృష్టికి తీసుకురాలేదు.



నీరు ఎగదన్ని మునిగిపోయే ఒక గ్రామం 'చోడివీధి' వారు అదనంగా ఇళ్ళు సాధించుకున్నారు. పునరావాసం చక్కగా జరుగుతున్నది అనే ప్రభుత్వ విన్నపాన్ని విశ్వసించిన కోర్టుకేసు ముగించింది.[3] ఈమధ్యన కాకినాడలో రాజీవ్ లా కాలేజివారు ఈ రిజర్వాయర్ పునరావాసంలో వైఫల్యాలను సర్వేచేసి నివేదికను జిల్లాకలక్టర్‌కు పంపించారు.[4] దానిమీద ఏ చర్య తీసుకున్నట్లులేదు.

### భూపతిపాలెం రిజర్వాయర్ – గాంధీనగరంతో ఒప్పందం

1991నుండి ముంపు గ్రామాల ఆందోళన ఫలితంగా రిజర్వాయర్ పూర్తి నీటిమట్టం 210 అడుగులనుండి 204కు తగ్గించారు. రిజర్వాయర్‌కిందసాగయ్యే భూమి, ఇళ్ళు, రిజర్వాయర్‌లో చేపలు పట్టుకునే హక్కుయిస్తూ తూర్పుగోదావరి జిల్లా కలక్టర్ తరపున సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి (నేటి ఖమ్మంజిల్లా జాయింట్ కలక్టర్) సాల్మన్ ఆరోగ్యరాజ్ గాంధీనగరం గ్రామస్థులు 116 కుటుంబాల వారితో వ్రాతపూర్వకంగా జూన్2005లో ఒప్పందం కుదుర్చుకున్నారు.[5] రిజర్వాయర్ ప్రక్కనే ఈకుటుంబాలకు ఇళ్ళనిర్మాణం జరుగుతుంది. వారిభూమి ఇంకా చూపించలేదు కాని రిజర్వాయర్‌కింద మునిగిపోయే అటవీభూమికి బదులుగా గంగవరం మండలంలో రెవిన్యూ భూమి 2004లోనే చూపించారు.


గాంధీనగరం పునరావాస కాలనీ

### వనరులొకచోట - వసతి మరోచోట - కొత్తపాకల, భూపతిపాలెం

నిర్వాసితులైన రెండు గ్రామాలు భూపతిపాలెం, కొత్తపాకల రైతుకూలీ సంఘాల నాయకత్వంలో డిసెంబరు 2004లోనే పునరావాసానికి అంగీకరించాయి. వారిలో భూపతిపాలెంవారికి 20కి.మీ. దూరంలో సుద్దగుమ్మిలో, కొత్తపాకలవారికి రంపచోడవరంలో పునరావాసం కల్పించారు. గాంధీనగరంవారు మాత్రం రిజర్వాయర్‌కు ప్రక్కనే అడవికిదగ్గరగా పునరావాసకాలనీ కట్టుకొన్నారు. నిర్వాసితులలో కొన్ని కుటుంబాలకు చేపలుపట్టడంలో గిరిజనాభివృద్ధిసంస్థ శిక్షణ ఇప్పిస్తున్నది. దూరం, దగ్గరలో స్థిరపడినవారు చేపలు పట్టుకోవడంలో ముందు ముందుపడే ఇబ్బందులు చెప్పనవసరంలేదు. చేపలుపట్టుకోవడంలో తూర్పుగోదావరిగిరిజనాభివృద్ధి సంస్థ శిక్షణ ఇప్పిస్తుందనే విషయం పోలవరం ప్రాజెక్టుకింద నిర్వాసితులయ్యే గిరిజనులకు తెలియదు. **కొన్ని గ్రామాలు ముంపుకు గురవుతున్నాయని ఒకసారి, లేదనిఒకసారి చెపుతున్నారు. రిజర్వాయర్ పూర్తినీటిమట్టానికి 100 మీటర్ల హద్దు వరకు గ్రామంలో నేలమీద రాళ్ళుపాతి చూపించవలసిందిగా పట్టుపట్టాలి.**

❁ చేతిపంపులు (Hand Pumps) బిగించి నీరుతీరువా కల్పించినట్లు సుద్దగుమ్మిలో భూపతిపాలెం నిర్వాసితులకు నచ్చచెప్పారు.



చేతిపంపుతో సాగునీరు కొట్టుకుంటున్న నిర్వాసితురాలు తుంబుదుసోమాయమ్మ, భర్త నాగిరెడ్డి



8-4-2005 రాష్ట్రప్రభుత్వం తన పునరావాసం విధానం ప్రకటించి, పంచరంగుల పుస్తకం ప్రచురించింది. దీన్ని 13-4-2006లో సవరించింది. ఈ సవరణ ప్రకారం ఇంటికోసం 3సెంట్ల బదులు, 5సెంట్ల భూమి, మునిగిపోయే మిగతా ఇంటి స్థలానికి అందులోగల కట్టడాలు, నూతులు వగైరాలకు పరిహారం ఇవ్వాలి. భూమికిభూమి రిజర్వాయర్‌లో చేపలు పట్టుకునే హక్కు నిర్వాసితులకు ఇవ్వాలని కేంద్రప్రభుత్వ గిరిజన వ్యవహారాల శాఖ షరతుపెట్టింది. ది. 26-6-2006న భూమికి భూమి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 100కి.మీ. (జీలుగుమిల్లిమండలంలో) దూరంలో పునరావాసం కల్పిస్తున్నారు. వారు జలాశయంలో చేపలు ఎలా పట్టుకుంటారు? నిర్వాసితులకు ఆయకట్టుకింద భూమి ఇవ్వాలి. చేతి పంపులు (బోర్లు, సుద్దగుమ్మి) వేసి సరిపెట్టారు. ఖమ్మంజిల్లాలో ఎత్తిపోతల పథకంకింద నిర్వాసితుల భూములను సాగునీరు ఇస్తామంటున్నారు. ఇంతవరకు నాగార్జునసాగర్ నిర్వాసితులకు సాగునీరు ఇవ్వలేదు.[6]

పునరావాసం కల్పించే గ్రామాల్లో చాలామంది గిరిజనులు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నారు. వాళ్ళపేర్లు రికార్డ్‌లో లేవు. కాబట్టి వారి భూములు లాక్కుని నిర్వాసితులకు ఇస్తున్నారు. ఎప్పటినుండో ఉళ్ళోఉన్నవారు నిర్వాసితులై, వచ్చినవాళ్ళతో గొడవపడుతున్నారు.[8] **నిర్వాసితులమీద వత్తిడిపెంచడానికి ముంపుగ్రామాలలో పాఠశాలలు ముందే మూసేస్తున్నారు.**

### సంప్రతింపు(Consult) - అనుమతి(Consent)

గిరిజనప్రాంతాలకు వర్తించే పంచాయితీరాజ్‌చట్టం ప్రకారం 'గ్రామసభ'ను సంప్రదించాలి. కాని రాష్ట్రప్రభుత్వచట్టం ప్రకారం మండలప్రజా పరిషత్తును సంప్రదించినప్పటికీ సరిపోతుంది. కేంద్రచట్టానికి విరుద్ధంగా రాష్ట్రచట్టంలోగల ఈ అంశాన్ని (క్లాజ్) కొట్టివేయవలసిందిగా కోర్టును కోరడం జరిగింది. సంప్రతింపుకాదు (Consult) గ్రామసభ 'అనుమతి' (Consent) కావాలని కొందరు సొంతఅర్ధాలు చెప్తున్నారు. కేంద్రప్రభుత్వం పంచాయతీరాజ్ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఒకటి రెండు గ్రామాలు మాత్రమే మునిగిపోయే సందర్భంలో గ్రామసభను సంప్రదించనక్కర లేదు. ఈమెలిక అడ్డంపెట్టుకొని అటువంటిగ్రామాలను అధికారులు లెక్కచేయడంలేదు.

నిర్వాసితులు ఎక్కువ ప్రయోజనాలు సాధించుకోవడంలో, ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేయడంలో కలిసికట్టుగా పోరాడాలి. ఆ దిశలో ప్రజాఉద్యమాలు నిర్మించాలి. జనంలో అజ్ఞానాన్ని పోగొట్టి–వాడు ఒక్కొక అడుగు ముందుకు వేసేందుకు అందరం కృషి చేయాలి.

పోలవరం వివాదం సందర్భంగా కేంద్రసాధికారిక కమిటీ పునరావాసం కోసం అనేక నిబంధనలు విధించారు, హెచ్చరించారు.[9]

**అవకాశాలు**

- పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులయ్యే యువతరం ఉపాధికి ఐటిఐ శిక్షణ ఇవ్వడానికి 1991లో ఒక సర్వే నిర్వహించారు (దేవీపట్నం)[7]. ఈ శిక్షణకోసం కావలసిన పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు వెంటనే ప్రారంభించ వలసినదిగా పట్టుపట్టాలి.
- చేపలు పట్టుకొనేందుకు వీలుగా పునరావాసం ఏర్పాటుచేయాలి. నిర్వాసితులకు రావలసిన సొమ్ము వారి బాంకు ఖాతాలో వేయాలి.
- తుది ప్రకటన ఇంకా వెలువడని రక్షిత అడవులను (Protected Forest) స్వాధీనం చేసుకొని గిరిజనులకు పంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భూములు సర్వేచేయడానికి సిబ్బందికోసం నిధులు మంజూరు చేసింది. రిజర్వాయర్, డామ్‌లు పక్కన ఉన్న ఇటువంటి భూములలో గిరిజనులకు పునరావాసం చేపట్టాలి. Tribes Advisory Council (TAC), Andhra Pradesh, Resolutions, 1st July, 2005. 4/05 - Resolution: It is resolved to complete the Forest Settlement in tribal areas involving an extent of twelve lakh hectares by posting Deputy Collectors and supporting staff exclusively for the work and if necessary by notifying POs of ITDAs as Forest Settlement Officers.



- చేపలు పట్టుకోవడంలో నిర్వాసితులైన గిరిజన కుటుంబాలందరికీ శిక్షణ, సాధనాలు ఇవ్వాలి.
- గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములు రికార్డ్‌లేదన్న సాకుతో నిర్వాసితులకిచ్చి కొత్తసమస్యలు సృష్టించరాదు.
- చేతిపంపులకింద – ఎత్తిపోతలకింద కంటితుడుపు ఆయకట్టులు సృష్టించి మోసం చేయరాదు.
- 40వేల రూపాయల ఇంటికి 80వేల రూపాయలు అయిందని నిర్వాసితులకు రావలసిన సొమ్ములో మినహాయించుకుంటున్నారు. ఇది సరి కాదు. 40వేల రూపాయలకు ఇల్లు నిర్మించడం సాధ్యంకాకపోతే ప్రభుత్వానికి రాసి అంచనా మార్పించుకోవాలి. ప్రాజెక్టు నిర్మాణ ఖర్చు ఎక్కువైనపుడు ప్రభుత్వానికి రాసి ఆ డబ్బు తెప్పించుకోవడం లేదా?


- **ఈ వివరాలకు సంబంధించిన ఉత్తర్వులు, వార్తలు, అధ్యయనాలు వరుసగా చూడండి.**

## ప్రాజక్టువల్ల నష్టపోయే కుటుంబాలకు పునరావాసం - జి.ఓ. నెం. 68, 08 ఏప్రిల్, 2005 (జి.ఒ.76,119,120 సవరణలతో) పూర్తినీటిమట్టంనుండి 100 మీటర్లవరకు

| ఉచిత ఇంటిస్థలం (క్లాజు-6.2) | గృహనిర్మాణ సహాయం (క్లాజు-6.3) | చిన్న,సన్నకారు రైతులకు; భూమిలేనివారికి భూమి కేటాయించిన భూమి అభివృద్ధికి (క్లాజు-6.4) | షెడ్యూల్ తెగలు, చిన్న, సన్నకారుగా లేక భూమి లేని రైతుగామారినట్లైతే భూమి కేటాయింపు (క్లాజు-6.5) | పశువుల కొట్టం సహాయం (క్లాజు-6.7) | వస్తువుల రవాణాకు (క్లాజు-6.8) | ఉపాధి పథక సహాయం (క్లాజు - 6.9) | భూయజమాని భూమిలేని రైతుగా మారితే (క్లాజు - 6.10) | భూయజమాని సన్నకారు రైతుగా మారితే (క్లాజు-6.11) |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. గ్రామంలో **202 చ॥మీ (5 సెంట్లు)**<br>2. పట్టణంలో **75 చ॥మీటర్లు**<br>**జి.ఒ.76,13-4-2006** కుటుంబంలో ప్రతి వయోజనుడికి 5సెంట్ల ఇళ్లస్థలం, ఇళ్లస్థలంలోగల నిర్మాణాలకు పరిహారం | **రూ. 40,000/-** (దారిద్ర్య రేఖకు దిగువవారికి) | 1. బంజరు భూమి అభివృద్ధికి హెక్టారుకు **రూ. 10,000/-**<br>2. వ్యవసాయ భూమి అభివృద్ధికి **రూ. 5,000/-** | 1. ఖుష్కీ (మెట్ట) అయితే **2.5 హెక్టార్లు**<br>2. తరి (మాగాణి) అయితే **1.25 హెక్టార్లు**<br>**జి.ఒ.119, 26-6-2006**<br>❁ **భూమి తప్పనిసరిగా ఇవ్వాలి** | **రూ. 3,000/-** కొత్తగా పశువుల కొట్టం నిర్మాణానికై | **రూ.5,000/-** | వృత్తిదారులు, చిన్న వ్యాపారస్తులు, స్వయం ఉపాధిగల వ్యక్తులు తిరిగి షెడ్డులు, షాపులు నిర్మించుకోవటానికి ఒక్కో కుటుంబానికి **రూ. 25,000/-** | వ్యవసాయ భూమికి బదులు వేరే భూమి కేటాయించని కుటుంబానికి **750 రోజుల** కనీస వ్యవసాయ వేతనం నగదు సహాయంగా ఇవ్వాలి | భూమి కేటాయించని పక్షంలో **500 రోజుల** కనీస వేతనాలను సమాన నగదు సహాయం ఇవ్వాలి (ఈ మొత్తం ఒకేసారి చెల్లించాలి) |

రాష్ట్రమంతటా కార్మికశాఖ నిర్ణయించిన కనీస వేతనం
**మొదటి, రెండవ జోన్‌లలో రోజుకు రూ.91/- మూడవ జోన్‌లో రోజుకు రూ.82/-**

ఏజెన్సీ ప్రాంతంలో (మూడవ జోన్) వ్యవసాయ కూలీకి తూర్పుగోదావరి కలెక్టరు 2005 సం॥లో నిర్ణయించిన **కనీస వేతనం రోజుకు రూ. 85/-**

| భూయజమాని చిన్నకారు రైతుగా మారితే (క్లాజు - 6.12) | కూలీలకు వేతనాలు (క్లాజు-6.13) | స్థానభ్రంశంచెందిన కుటుంబానికి జీవన భృతి (క్లాజు-6.14) | అటవీభూములు స్వాధీనంలోఉండి నష్టపోయినకుటుంబాలకు (క్లాజు-6.16) | పునరావాస కేంద్రంలో అందించే ప్రాథమిక సదుపాయాలు (క్లాజు-6.18) | షెడ్యూలుతెగల కుటుంబాలకు సదుపాయాలు (క్లాజు-6.19) | పునరావాస కేంద్రంవద్ద |
|---|---|---|---|---|---|---|
| భూమికి బదులు భూమి కేటాయించని పక్షంలో ఒక్కో కుటుంబానికి **375 రోజుల** కనీస వ్యవసాయ వేతనం చెల్లించాలి | వ్యవసాయకార్మికుడు వ్యవసాయేతరుడు అయినప్పుడు **625 రోజుల** కనీస వ్యవసాయ వేతనంతో సమానమైన నగదును చెల్లించాలి | **240 రోజుల** కనీస వ్యవసాయ వేతనంతో సమానమైన నగదును చెల్లించాలి | **1980 అక్టోబర్ 10 యాక్ట్ 25కి** ముందు అటవీ భూములు తమ స్వాధీనంలో ఉన్నవారు అన్ని సదుపాయాలు పొందుతారు. | 1. ఒక ప్రత్యేక సముదాయమునకు చెందినవారైతే వారందరికీ ఒకే ప్రాంతంలో పునరావాసం కల్పించాలి.<br>2. త్రాగునీరు, మురుగునీటి కాలువలు, విద్యుత్, స్కూలు భవనం, ఆటస్థలం, కమ్యూనిటీ కేంద్రం, రోడ్డు వంటి సదుపాయాలు కల్పించాలి<br>3. వీటితోపాటుగా పూర్వము గ్రామంలోఉన్న ఇతర కమ్యూనిటీ సదుపాయాలుకూడా కల్పించాలి. | 1. షెడ్యూలుతెగల వారికి భూమి కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలి.<br>2. అటవీ ఉత్పత్తుల ఉపయోగాలను పోగొట్టుకున్నందుకు ప్రతి కుటుంబానికి **500 రోజుల** వ్యవసాయ వేతనాలకు సమానమైన నగదు అందచేయాలి.<br>3. సాధ్యమైనంతవరకు వారు కోరిన సహజ నివాస స్థలంలో పునరావాసాన్ని ఏర్పాటు చేయాలి<br>4. తమ జిల్లాకు వెలుపల లేక అటవీ ప్రాంతం అవతల పునరావాసం కల్పిస్తే నగదు రూపంలో పరిష్కార సదుపాయాల్లో 25% అదనంగా చెల్లించాలి.<br>5. చేపలు పట్టే హక్కు ఉన్నట్లయితే అలాంటి హక్కులను రిజర్వాయర్ ప్రాంతంలోకూడా ఇవ్వాలి. | **ఎస్.సి./ఎస్.టి./బి.సి.లు** అనుభవించిన రాజ్యాంగబద్ధ సదుపాయాలను నూతన పునరావాస గ్రామంలో కూడా ఇవ్వాలి.<br>❁ గిరిజన ప్రాంతంలో నిర్వాసితులుకానున్న గ్రామసభ సంప్రదింపు తప్పనిసరి<br> |

## జి.ఒ. 33, కార్మిక, ఉపాధి, శిక్షణ & కర్మాగారాలశాఖ ది. 17-07-2004 ప్రకారం **వ్యవసాయంలో రకరకాల కూలీపనులు చేసుకునేవారికి (నిర్వాసితులకు) రావలసిన కనీసవేతనం**

| క్రమ సంఖ్య | కూలీపని వివరం | కనీసవేతనం జోను I | జోను II | జోను III |
|---|---|---|---|---|
| **(1)** | **అనుబంధ పనివారలకు** వయోజన వ్యవసాయ కూలీలు (ఏడాది ఒక్కంటికి) | 23423-00 | 23423-00 | 23423-00 |
| **(2)** | **తాత్కాలిక పనివారు** | | | |
| 1. | దున్నడం | 84-00 | 74-00 | 64-00 |
| 2. | నూర్చడం | 93-00 | 79-00 | 64-00 |
| 3. | స్కోయింగు | 80-00 | 73-00 | 64-00 |
| 4. | నాటడం | 80-00 | 73-00 | 64-00 |
| 5. | పంటకోయడం | 80-00 | 73-00 | 64-00 |
| 6. | కలుపుతీయడం | 80-00 | 73-00 | 64-00 |
| 7. | నైపుణ్యంగల, ప్రమాదకరమైనటువంటివికాని ఏదేని ఇతర తేలికపాటి పని | 68-00 | 64-00 | 64-00 |
| 8. | గడ్డినికోసే పనివారు | 68-00 | 64-00 | 64-00 |
| 9. | తవ్వడం | 90-00 | 68-00 | 64-00 |
| 10. | కుప్పవేయడం | 90-00 | 68-00 | 64-00 |
| 11. | కొమ్మలు నరకడం | 90-00 | 68-00 | 64-00 |
| 12. | సూపరువైజరు | 112-00 | 90-00 | 64-00 |
| 13. | ప్రధాన మాలి | 112-00 | 79-00 | 68-00 |
| 14. | మాలి | 90-00 | 68-00 | 64-00 |



| | | | | |
|---|---|---|---|---|
| 15. | ట్రాక్టరు డ్రైవరు (నెలకు) | 3886-00 | 3337-00 | 2771-00 |
| 16. | వాచ్‌మెన్ | 112-00 | 79-00 | 68-00 |
| 17. | పురుగుమందుల స్ప్రేయరు | 135-00 | 107-00 | 88-00 |
| 18. | పొగాకు ప్లక్కరు | 112-00 | 112-00 | 101-00 |
| 19. | పొగాకు క్యూరింగ్ ఆపరేషన్ | 130-00 | 90-00 | 90-00 |
| 20. | దూది ప్లక్కింగ్ ఆపరేషన్ | 112-00 | 112-00 | 101-00 |
| 21. | చెరకునాటడం, డ్రెస్సింగ్ | 112-00 | 112-00 | 101-00 |
| 22. | వర్గీకరించనివికాకుండా, పొలాలలోని ఇతర ప్లాంటేషన్ ఆపరేషన్లు | 112-00 | 112-00 | 101-00 |
| 23. | లోడింగు, అన్‌లోడింగ్ ఆపరేషన్లు | 112-00 | 79-00 | 70-00 |

**మీ పనికి రావలసిన కూలీరేటు ప్రకారం పరిహారం లెక్కగట్టించుకోండి**

**సాధారణంగా గిరిజన ప్రాంతాలన్నీ మూడవ జోనులో ఉన్నాయి**

**జి.ఒ. 68 ప్రకారం 5.18 పునరావాస, పునఃపరిష్కార ముసాయిదా పథకంలో యీ క్రింద పేర్కొన్న వివరాలు వుండాలి. వీటిని గెజిట్‌గా ప్రకటించాలి**

5.18. పునరావాస, పునఃపరిష్కార ముసాయిదా పథకంలో యీ క్రింద పేర్కొన వివరాలు వుండాలి.

(ఎ) ప్రాజెక్టు కోసం సేకరించవలసిన ప్రాంతం విస్తీర్ణం మరియు సంబంధిత గ్రామాల పేర్లు.

(బి) ప్రాజెక్టు వల్ల నష్టపోయే కుటుంబాల, గ్రామాలవారీ జాబితా, కుటుంబ వారీగా, స్థానభ్రంశమయ్యే వ్యక్తులసంఖ్య, భూమి స్వభావం, దాని విస్తీర్ణం వారివద్దనున్న స్థిరాస్తులు, సర్వే నెంబర్లు.

(సి) ఆ ప్రాంతంలో వున్న వ్యవసాయ కార్మికుల జాబితా, వ్యవసాయ పనులపై జీవనాధారంతో ఉన్న అలాంటి వారి పేర్లు.

(డి) తమ జీవనాధారం, ఉపాధి పోగొట్టుకోవలసిన వారి జాబితా, ప్రధాన వనరుగా వున్న వృత్తులను పోగొట్టుకొనే వారి జాబితా.

(ఇ) భూమివుండి పట్టాలేనివారి జాబితా.

(ఎఫ్) నష్టానికి గురయ్యే ప్రభుత్వ వసతులు, ప్రభుత్వ భవనాల జాబితా.

(జి) నష్టపోయే కుటుంబాలకు యిచ్చే సహాయం, ప్యాకేజీల సమగ్రమైన జాబితా.

(హెచ్) పునరావాస ప్రాంతంలో సేకరించేందుకు అందుబాటులో వున్న భూమి విస్తీర్ణ వివరాలు.

(ఐ) నష్టానికి గురయ్యే వారికి భూమిని కేటాయించేందుకు, అందుబాటులో వున్న ప్రభుత్వ భూముల వివరాలు.

(జె) ప్రాజెక్టువల్ల లాభపడే ప్రాంతంలో, అందుబాటులో వున్న పట్టా భూముల విస్తీర్ణం, వాటి వివరాలు (నష్టపోయే వారికి కేటాయించేందుకు గాను)

(కె) పునరావాసానికి అందించే ప్రాథమిక సదుపాయాలు, మౌలిక సదుపాయాలు గురించిన వివరాల జాబితా.

(ఎల్) పునరావాస ప్రాంతాల్లోకి స్థానభ్రంశమైన కుటుంబాలను తరలించే కాలం షెడ్యూలు.



(ఎం) నిర్వహణాధికారి అవసరమైనవిగా భావించే యితర వివరాలు.

- 26-6-2006 (జి.ఒ.120), పునరావాస అధికారి (గిరిజనాభివృద్ధిసంస్థ ప్రాజెక్టు ఆఫీసర్) చిత్తు ప్రతిపాదనలు అందిన 45రోజులలోగా పునరావాస పథకాన్ని జిల్లాఅధికారులు గజెట్‌లో ప్రకటించాలి. ఈప్రకటన ప్రతి గ్రామ పంచాయితికి అందజేయాలి.

  5.19 నిర్వహణాధికారి (పునరావాసం పునఃపరిష్కారం) ఒక ముసాయిదా ప్రణాళికను ప్రభుత్వ అనుమతి కోసం పంపాలి. దాన్ని ఆమోదించే ముందు అవసర సంస్థ యొక్క అనుమతిని తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. ముసాయిదా పథకాన్ని సంబంధిత గ్రామం/ ప్రాంతంలో ప్రచురించాలి. నష్టానికి గురయ్యే ప్రాంతంలో విస్తృత ప్రచారం నిమిత్తం ముసాయిదా పథకాన్ని అధికారిక గెజిట్‌లో ప్రచురించాలి.

- 26-6-2006 (జి.ఒ.120), పునరావాస అధికారి పునరావాస పథకం చిత్తుప్రతిని గ్రామపంచాయితీకి ఇవ్వాలి. పంచాయితీ కార్యాలయంలో పెట్టాలి.

  5.20 అలాంటి పథకం నోటిఫికేషన్ ద్వారా అమలులోకి వస్తుంది.

**ముసాయిదా నోటిఫికేషన్‌మీద మీ అభ్యంతరాలను తెలియజేయండి. అధికారులు, అనధికారులు ఇచ్చే వాగ్దానాలను నమ్మకండి**

ఈ విధంగా జిల్లా గెజిట్‌లో మీ పేర్లతో పేర్కొంటేనే ఎప్పటికైనా ఆ పరిహారం దక్కేది

**హెచ్చరిక:**

- చాలామంది భూమిఉన్నవారికి పట్టాలులేవు. వారికి పరిహారంరాదు, భూమిరాదు.
- అటవీ భూముల్లో ఉన్నవారి హక్కులు తేల్చలేదు కాబట్టి వారికి పరిహారం కాని భూమికాని ఇచ్చే అవకాశంలేదు.
- వ్యవసాయ వేతనం ఇవ్వాలని జీ.ఒ. చెబుతుంది. ఆయా పనులకు నిర్ణయించిన కనీసవేతనం ఇవ్వాలి. ఆ విధంగా పరిహారం లెక్కగట్టాలి.
- ఈ పరిహారాలు ఎప్పుడిస్తారో ఈ జీ.ఒ. చెప్పలేదు.
- పట్టాలు లేకుండా భూములు చేసుకుంటున్న గిరిజనులభూములను నిర్వాసితులకు ఇస్తున్నారు. ఈవిధం కొత్త నిర్వాసితులను తయారు చేస్తున్నారు.

## జి.ఒ.68కి సవరణలు (1) 13-4-2006, (2) 26-6-2006

* 13-4-2006 జి.ఒ.76

క్లాజు 6.2

ఎ) జి.ఒ 68లో పేర్కొన్నట్లు ఇకనుండి గ్రామీణ ప్రాంతాల నిర్వాసితులందరికీ 202 చ.మీ. అంటే ఐదుసెంట్ల ఇళ్ళ స్థలం.

బి) కుటుంబంలో 18 సంవత్సరాలపైబడిన పెళ్లికాని యువకులను కూడా ప్రత్యేక కుటుంబంగా పరిగణిస్తున్నారు. అంటే వీరికికూడా ప్రత్యేకంగా ఒక ఇంటిని కేటాయిస్తారు.

సి) వారి గ్రామంలో అంతకంటే ఇళ్ళస్థలం ఎక్కువగాఉంటే 5 సెంట్లకు మించిన స్థలానికి, దాంట్లోగల నిర్మాణాలకు పరిహారం ఇవ్వాలి.

* 26-6-2006 (జి.ఒ.120)

క్లాజు 5.19 పునరావాస అధికారి పునరావాస పథకం చిత్తుప్రతిని గ్రామ పంచాయితీకి ఇవ్వాలి. పంచాయితీ కార్యాలయంలో పెట్టాలి.

క్లాజు 5.18 పునరావాస అధికారి (గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్) చిత్తు ప్రతిపాదనలు అందిన 45 రోజులలోగా పునరావాస పథకాన్ని జిల్లాఅధికారులు గజెట్‌లో ప్రకటించాలి. ఈప్రకటన ప్రతీ గ్రామపంచాయితికి అందజేయాలి.

* 26-6-2006 (జి.ఒ. 119)

క్లాజు 6.5 భూమికి భూమి ఖచ్చితంగా ఇవ్వాలి.



## దేవీపట్నం మండలంలో సాంకేతికవిద్యలో శిక్షణ పొందడానికి ఇష్టపడేవారి వివరాలు [7] పాలిటెక్నిక్

| క్రమ సంఖ్య | గ్రామంపేరు | అభ్యర్థిపేరు | అర్హత | సర్టిఫికెట్ వివరాలు | ఎక్కడికైనా వెళ్ళగలరా | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | అంగులూరు | - | - | - | - | - |
| 2 | పూడిపల్లి | - | - | - | - | - |
| 3 | పరగసానిపాడు | - | - | - | - | - |
| 4 | గొందూరు | - | - | - | - | - |
| 5 | దండంగి | - | - | - | - | - |
| 6 | కె.వీరవరం | - | - | - | - | - |
| 7 | గంగంపాలెం | - | - | - | - | - |
| 8 | బోడిగూడెం | - | - | - | - | - |
| 9 | డి.రావిలంక | - | - | - | - | - |
| 10 | దేవీపట్నం | లింగంపల్లి సత్యనారాయణ S/o. సుబ్బారావు | - | - | - | - |
| 11 | ఎనుగులగూడెం | - | - | - | - | - |
| 12 | గానుగులగొంది | - | - | - | - | - |
| 13 | వెలగపల్లి | - | - | - | - | - |
| 14 | దామనపల్లి | - | - | - | - | - |
| 15 | తొయ్యేరు | - | - | - | - | - |
| 16 | అగ్రహారం | - | - | - | - | - |
| 17 | మూలపాడు | - | - | - | - | - |
| 18 | ఎ.వీరవరం | - | - | - | - | - |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 19 | ఎ.వీరవరంలంక | - | - | - | - | - |
| 20 | నాగళ్ళపల్లి | - | - | - | - | - |
| 21 | మంటూరు | - | - | - | - | - |
| 22 | పెనికలపాడు | - | - | - | - | - |
| 23 | మడిపల్లి | - | - | - | - | - |
| 24 | కచ్చులూరు | - | - | - | - | - |
| 25 | కొండమొదలు | - | - | - | - | - |
| 26 | తాల్లూరు | - | - | - | - | - |
| 27 | నడిపూడి | - | - | - | - | - |
| 28 | మెట్టుగూడెం | - | - | - | - | - |
| 29 | తెలిపేరు | - | - | - | - | - |
| 30 | తాడివాడ | - | - | - | - | - |
| 31 | కొక్కెరగూడెం | - | - | - | - | - |
| 32 | కాటనపల్లి | - | - | - | - | - |
| 33 | సొమర్లపాడు | - | - | - | - | - |
| 34 | పెద్దగూడెం | - | - | - | - | - |
| 35 | చిన్నరమణయ్యపేట | - | - | - | - | - |
| 36 | సీతారం | - | - | - | - | - |
| 37 | గుబ్బలంపాడు | - | - | - | - | - |

మండల రెవిన్యూఆఫీసర్,
20-1-91,
దేవీపట్నం



## దేవీపట్నం మండలంలో
## ఐ.టి.ఐ. శిక్షణలో చేరదలచిన నిర్వాసితుల వివరాలు

| క్రమ సంఖ్య | గ్రామంపేరు | అభ్యర్ధిపేరు | అర్హత | సర్టిఫికెట్ వివరాలు | ఎక్కడికైనా వెళ్ళగలరా | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | అంగులూరు | - | - | - | - | - |
| 2 | పూడిపల్లి | - | - | - | - | - |
| 3 | పరగసానిపాడు | - | - | - | - | - |
| 4 | గొందూరు | - | - | - | - | - |
| 5 | దండంగి | - | - | - | - | - |
| 6 | కె.వీరవరం | - | - | - | - | - |
| 7 | గంగంపాలెం | - | - | - | - | - |
| 8 | బోడిగూడెం | - | - | - | - | - |
| 9 | డి.రావిలంక | - | - | - | - | - |
| 10 | దేవీపట్నం | లింగంపల్లి వీర వెంకటమోహనరావు S/o. సుబ్బారావు | ఐ.టి.ఐ. | - | - | - |
| 11 | ఎనుగులగూడెం | - | - | - | - | - |
| 12 | గానుగులగొంది | - | - | - | - | - |
| 13 | వెలగపల్లి | - | - | - | - | - |
| 14 | దామనపల్లి | - | - | - | - | - |
| 15 | తొయ్యేరు | పెనుమల్లి బాలకృష్ణ S/o. పోసయ్య | ఐ.టి.ఐ. | - | - | - |
| 16 | అగ్రహారం | - | - | - | - | - |
| 17 | మూలపాడు | - | - | - | - | - |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 18 | ఎ.వీరవరం | – | – | – | – | – |
| 19 | ఎ.వీరవరంలంక | – | – | – | – | – |
| 20 | నాగళ్ళపల్లి | – | – | – | – | – |
| 21 | మంటూరు | – | – | – | – | – |
| 22 | పెనికలపాడు | – | – | – | – | – |
| 23 | మడిపల్లి | – | – | – | – | – |
| 24 | కచ్చులూరు | – | – | – | – | – |
| 25 | కొండమొదలు | – | – | – | – | – |
| 26 | తాల్లూరు | చెదుగురి పెంటారెడ్డి S/o. లింగారెడ్డి | ఐ.టి.ఐ. | – | – | – |
| 27 | నడిపూడి | – | – | – | – | – |
| 28 | మెట్టుగూడెం | పైడి వెంకటరావు | ఐ.టి.ఐ. | | | – |
| 29 | తెలిపేరు | – | – | – | – | – |
| 30 | తాడివాడ | – | – | – | – | – |
| 31 | కొక్కెరగూడెం | – | – | – | – | – |
| 32 | కాటనపల్లి | – | – | – | – | – |
| 33 | సొమర్లపాడు | కాకసుబ్బయ్య S/o. చిన్నయ్య | ఐ.టి.ఐ. ఫిట్టర్ | – | – | – |
| 34 | పెద్దగూడెం | – | – | – | – | – |
| 35 | చిన్నరమణయ్యపేట | – | – | – | – | – |
| 36 | సీతారం | – | – | – | – | – |
| 37 | గుబ్బలంపాడు | – | – | – | – | – |

వీరి సర్టిఫికెట్లు వగైరా సేకరించి త్వరలో దాఖలు చేయగలము

మండల రెవిన్యూఆఫీసర్,
20-1-91,
దేవీపట్నం



## పోలవరం వివాదంలో
## కేంద్రసాధికార కమిటీ విధించిన నిబంధనలు [9]

**గుణపాఠాలు మరవొద్దు**

పోల'వరానికి' సీఈసీ ముందస్తు షరతులు

సాయంపై నిర్దిష్ట సూచనలు

బాధితులకు భూమికి భూమి ఇవ్వాలి

పునరావాసంపై స్వతంత్ర కమిటీ వేయాలి

అమలు బాలేకుంటే ప్రాజెక్టునే నిలిపేయాలి

ప్రత్నామ్నాయాలనూ పరిశీలించాలి

ముందు జాగ్రత్త తప్పనిసరి

అది లేకుంటే ముప్పే

న్యూఢిల్లీ - న్యూస్‌టుడే

* సర్దార్ సరోవర్ ప్రాజెక్టు, దేశంలోని ఇతర భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో ఎదురైన గుణపాఠాలను దృష్టిలో ఉంచుకొని సహాయ పునరావాస ప్రణాళికను ఖరారు చేయాలి.

* ప్రాజెక్టు డిజైన్లకు జలసంఘం అనుమతిచ్చేటప్పుడు ప్రత్యామ్నాయాలను, వాటి ఆర్థిక-సాంకేతిక యోగ్యతలనూ పరిగణనలోకి తీసుకోవాలి.

* సహాయ పునరావాస కార్యక్రమాలు అనుకున్న సమయానికి జరక్కపోయినా, అవి నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోయినా ప్రాజెక్టు నిర్మాణాన్ని వాయిదా వేయాలి. లేదంటే అటవీభూమిని ప్రాజెక్టు కోసం ఉపయోగించాలి.

పోలవరానికి కొత్త చిక్కులొచ్చి పడ్డాయి! సహాయపునరావాస అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించకుండా కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ) దాని మెడన గుదిబండ కట్టింది. వన్యమృగ సంరక్షణ అనుమతి విషయంలో కొంత

సానుకూలంగా స్పందించిన ఈ కమిటీ.. పునరావాసంపై పలు కఠిన షరతులూ పెట్టింది. అన్నీ సరిచూసుకొని జాగ్రత్తగా అడుగులేస్తే తప్ప, లక్ష్యం చేరలేని పరిస్థితి కల్పించింది. వాస్తవానికి వన్యమృగ సంరక్షణ అంశంపై సిఫార్సు చేసేందుకే సీఈసీ ఏర్పాటైనా... ముంపు ప్రభావంనుంచి, పునరావాసం వరకు పలు అంశాలను అది తన నివేదికలో సవివరంగా ప్రస్తావించింది. ముంపు పరంగా 'సర్దార్ సరోవర్ ప్రాజెక్టు'లాగే ఈ ప్రాజెక్టుతీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొంది. ప్రాజెక్టుకు చాలా అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని, తాము సూచించిన అత్యవసర ముందస్తు షరతులకు అంగీకరిస్తేనే.. దీనిగురించి పరిశీలించాలని సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదికలో విస్పష్టంగా సూచించింది. పునరావాస విషయంలో ముందు జాగ్రత్తలు లేకపోతే ముప్పు తప్పదని కమిటీ హెచ్చరించింది. ప్రాజెక్టు డిజైన్లకు అనుమతిచ్చేటప్పుడు ప్రత్యామ్నాయాలను, వాటి ఆర్థిక-సాంకేతిక యోగ్యతలనూ పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర జల సంఘానికి సూచించింది.

సర్దావర్ సరోవర్ ప్రాజెక్టు, దేశంలోని ఇతరత్రా భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో ఇప్పటి వరకూ ఎదురైన గుణపాఠాలను దృష్టిలో ఉంచుకొని సహాయ-పునరావాస ప్రణాళికను ఖరారుచేయాలని సూచించింది. ముంపు బాధితుల కోసం పక్కా పునరావాస ప్రణాళిక రూపొందించి, నిర్ధారిత గడువులో తు.చ. తప్పక అమలయ్యేలా చూడాలని సర్వోన్నత న్యాయస్థానానికి విన్నవించింది. వాస్తవానికి సహాయ పునరావాస విషయాలు తమ పరిధిలోకి రానప్పటికీ సర్దావర్ సరోవర్ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని... ఈ సూచనలు చేస్తున్నట్లు సీఈసీ సభ్యకార్యదర్శి జీవరాజిక ఈ నివేదికలో పేర్కొన్నారు. అంశాలవారీగా కమిటీ సిఫార్సుల వివరాలివీ.

### సహాయ పునరావాసం..

ఈ పనుల కోసం గుర్తించిన స్థలం కచ్చితమైన వివరాలు, ఇళ్ల నిర్మాణం చేపట్టే స్థలం, వ్యవసాయం కోసం కేటాయించే భూమి వివరాలను బహిరంగపర్చాలి. ముంపు బాధితుల్లో ఎవరికి ఎంత భూమి కేటాయించేదీ ముందుగానే నిర్ణయించాలి.

ఈ పనుల అమలు పర్యవేక్షణ, మదింపు కార్యక్రమం స్వతంత్ర పర్యవేక్షక కమిటీ ఆధ్వర్యంలోనే జరగాలి. ఇందులో ప్రముఖ నిపుణులకు, స్వచ్ఛంద సంస్థలకు స్థానం కల్పించాలి. ప్రభుత్వ ప్రభావానికి లోనుకాకుండా స్వతంత్రంగా వ్యవహరించేందుకు ఆ కమిటీకి తగిన అధికారాలూ ఇవ్వాలి.



సహాయ పునరావాస (ఆర్‌ఆర్) పథకం అమలు మొత్తం కమిటీ పర్యవేక్షణలో, దాని మార్గదర్శకాల మేరకే జరగాలి. పునరావాస కార్యక్రమాలు అనుకున్న సమయానికి జరక్కపోయినా, అవి నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోయినా ప్రాజెక్టు నిర్మాణాన్ని వాయిదా వేయాలి. లేదంటే నిలిపేయాలి.

ప్రాజెక్టువల్ల ప్రభావితమయ్యే ప్రజలకు నష్టం కనిష్ఠంగా ఉండేలా జాగ్రత్తపడాలి. ముంపు బాధితులకు భూమికి భూమి పరిహారంగా ఇవ్వాలి. ఆర్‌ఆర్ పనులపై ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహించాలి.

### కేంద్రం తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఈ ప్రాజెక్టుకు అనుమతులిచ్చేటప్పుడు ఆయకట్టు పరిధిలో ఇప్పుడున్న నీటిపారుదల పథకాలనూ పరిగణలోకి తీసుకోవాలి. ప్రాజెక్టు ప్రస్తుత ప్రతిపాదనతోపాటు, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు, వాటి సాంకేతిక, ఆర్థిక యోగ్యతలను దృష్టిలో ఉంచుకోవాలి. ఈ ప్రాజెక్టు ద్వారా కచ్చితంగా ఎంత ఆయకట్టుకు అదనంగా నీటిసౌకర్యం సమకూరుతుందనే విషయాన్నీ పరిగణనలోకి తీసుకోవాలి.

సీడబ్ల్యూసీ ఖరారుచేసిన ఆనకట్ట డిజైన్ ప్రకారం ఉందో లేదో కేంద్ర గిరిజన శాఖ చూడాలి. షెడ్యూల్ ఏరియా చట్టం (పీసా), ఇతరత్రా చట్టపరమైన నిబంధనలు దీనికి ఎంత వరకు వర్తిస్తాయన్న విషయాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.

బచావత్ అవార్డుతోపాటు, ఇతరత్రా అంశాలపై ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు లేవనెత్తిన అంశాలను జలవనరులశాఖ పరిగణనలోకి తీసుకోవాలి.

అటవీ సంరక్షణ చట్టం ప్రకారం అనుమతులు లభించిన తర్వాతే అటవీ భూమిని ప్రాజెక్టు కోసం ఉపయోగించాలి.

### ఆంధ్రప్రదేశ్ చేయాల్సింది..

ఈ ప్రాజెక్టు కింద ముంపునకు గురయ్యే పాపికొండ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం సంపద విలువను అంచనావేసి, కొత్తగా అటవీ అభివృద్ధికి అవసరమైన నిధులను డిపాజిట్ చేయాలి. అవసరమైతే కోర్టు సూచనల ప్రకారం అదనపు మొత్తం కూడా డిపాజిట్ చేస్తామని అధీకృత లేఖ ఇవ్వాలి.

వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో అక్కడక్కడ ఉన్న గ్రామాలను ఇతరచోట్లకు తరలించాలి. ఆ ప్రాంతం మొత్తాన్ని జాతీయ పార్క్‌గా నోటిఫై చేయాలి.

వృక్ష, జంతుజాలంపై ఈ ప్రాజెక్టు చూపే ప్రభావం, అందుకు తీసుకోవాల్సిన ఉపశమన చర్యలతోపాటు, కాలువల నిర్మాణం వల్ల నివాస ప్రాంతాల మధ్య సంబంధాలు తెగిపోవడంలాంటి వాటి ప్రభావంపై డెహ్రాడూన్‌లోని భారత వన్యప్రాణి సంస్థతో అధ్యయనం జరిపించాలి. ఆ సంస్థ సూచించిన ఉపశమన చర్యలకయ్యే ఖర్చును ప్రాజెక్టు వ్యయంలో చేర్చి, నిర్ధారిత సమయంలో వాటిని తు.చ. తప్పక అమలుచేయాలి.

**ఇవీ పెండింగ్!**

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనుమతుల జాబితాను సీఈసీ కోర్టుకు సమర్పించింది. ఇవీ ఆ వివరాలు..

1. అటవీ సంరక్షణ చట్టం కింద అనుమతులు
2. కేంద్ర జలసంఘం నుంచి సాంకేతిక, ఆర్థిక అనుమతి
3. బచావత్ అవార్డు ప్రకారం ఆనకట్ట డిజైన, దాని అమలు షెడ్యూల్‌కు సీడబ్ల్యూసీ అనుమతి
4. సహాయ-పునరావాస ప్రణాళికకు కేంద్ర గిరిజన శాఖ అనుమతి
5. ప్రణాళికా సంఘం నుంచి పెట్టుబడి అనుమతి.

**సంపాదకీయం**

**చిత్తశుద్ధితోనే పోలవరం**

కేంద్ర సాధికారిక కమిటీ- ముంపు సమస్యనుంచి పునరావాసందాకా పలు అంశాలను స్పృశిస్తూ అనేక సిఫార్సులు చేసింది. ప్రాజెక్టు ప్రస్తుత ప్రతిపాదనతోపాటు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు, వాటి సాంకేతిక ఆర్థిక యోగ్యతల్నీ పరిశీలించాకే కేంద్ర జలసంఘం అనుమతులివ్వాలని సూచించింది. సహాయ పునరావాస ప్రణాళిక రాజ్యాంగబద్ధంగా ఉందోలేదో గిరిజన మంత్రిత్వశాఖ చూడాలనడంతో సరిపుచ్చకుండా సాధికారిక కమిటీ విధి విధానాల్నీ నిర్దేశించింది. నిర్వాసితులకు సహాయ పునరావాస



కార్యక్రమాలు స్వతంత్ర పర్యవేక్షక సంఘం ఆధ్వర్యంలో సాగాలని సూచించి, ఆ విషయంలో ముందు జాగ్రత్తలు లేకపోతే ముప్పు తప్పదంటూ చేసిన హెచ్చరిక పాలకశ్రేణికి కనువిప్పు కావాలి!

మొత్తం ప్రాజెక్టు వ్యయంలో రెండొంతులు నిర్మాణానికి, మిగిలింది పర్యావరణ పరిరక్షణ సహాయ పునరావాసాలకూ కేటాయిస్తామన్న హామీ నిర్వాసితుల్లో భరోసా కలిగించడం లేదు. నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా సహాయ పునరావాస కార్యక్రమాలు జరక్కపోతే ప్రాజెక్టు నిర్మాణాన్ని వాయిదా వేయాలి లేదా నిలిపేయాలి అన్నది సాధికారిక కమిటీ చేసిన పదునైన సిఫార్సు.

*17-11-06, ఈనాడు, హైదరాబాద్.*

❀ కేంద్రసాధికారిక కమిటీ, శ్రీరామచంద్రరావు, శ్రీవిద్యాసాగర్‌రావు, శక్తి స్వచ్ఛంద సంస్థ దాఖలుచేసిన పిటీషన్‌పై విధించిన నిబంధనలు.

## పోలవరం పునరావాసం అమలు జరుగుతున్న తీరు - వార్తలు

### అందీఅందని ఫలం సాగుభూమి - పోలవరం నిర్వాసితుల గోడు

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు ఏర్పాటుచేసిన పునరావాసం ఆదిలోనే హంసపాదు ఎదురైంది. ఇటీవల డి. రావిలంక, బోడిగూడెం, పరగసానిపాడు గిరిజన గ్రామాల తరలింపు కార్యక్రమాన్ని చేపట్టిన అధికారులు వారికి అందించే భూముల విషయంలో మాత్రం నిస్సయత ప్రకటిస్తున్నారు. అధికారులు భూసేకరణ అయితే చేపట్టారుగాని, దానిపై అజమాయిషీ రెవెన్యూ అధికారులు సాధించలేకపోవడంతో నిర్వాసితుల చేతికి అందకుండా పోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఎదురైందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పునరావాసం ముందు నుయ్యి, వెనుకగొయ్యి, చందంలా తయారైందని, అధికారుల విషయానికొస్తే చినభీంపల్లి గ్రామంలో నిర్వాసితులకు భూపంపిణీ ఏర్పాటుచేస్తూ అన్ని హక్కులు పుస్తకాల రూపంలో తయారయ్యాయని, వాస్తవంలోకివస్తే ఆభూములపై ఆగ్రామ గిరిజనుల ఆక్రమణలో ఉండటం అర్థంకాని పరిస్థితని బాధితులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత అధికారులు పత్రాల్లో పంపిణీ చేసాం కాదా అని చేతులు దులుపుకునే ప్రమాదం నెలకొందని, దేశంలో ఎక్కడాలేని విధంగా పునరావాసం ఏర్పాటు ప్రకటనకైతే ఉందిగాని, ఆచరణలో మాత్రం మొట్టమొదటి మూడు గ్రామాల గిరిజనులకే సక్రమంగా ఏర్పాటు లేదని డి.రావిలంక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పునరావాస భూముల వ్యవహారంలో బాధితులకు ఏవిధమైన న్యాయం జరగనుందో తెలియని పరిస్థితి అటు అధికారుల్లోను, ఇటు నిర్వాసితుల్లోను నెలకొంది.

*10-10-2006, వార్త, తూర్పుగోదావరి*

**చిచ్చు**[8]

***భూమి పంపిణీలో లోపాలు***

***నిర్వాసిత ప్రాంతాల్లో వివాదాలు***

***గిరిజనుల మధ్య ఘర్షణలు***

నిన్నటివరకు వారంతా కొండకోనల్లో ప్రశాంత వాతావరణంలో చెట్టాపట్టాలేసుకొని హాయిగా జీవించారు. ఎవరికైనా ప్రమాదం జరిగితే అందరూ కలిసికట్టుగా స్పందించేవారు. వివాదం వస్తే అదేరీతిలో పరిష్కరించుకునేవారు. కానీ నేను పరిస్థితి మారింది. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటున్నారు. గిరిపుత్రులు బద్దవిరోధులుగా మారిపోతున్నారు. దీనికి కారణం భూ వివాదాలు.. ప్రాజెక్టు కింద లబ్ధిదారులకు భూమిని పంచడంలో అధికారులు అవలంబిస్తున్న తీరుతెన్నులు..



దేవీపట్నం మండలంలోని పోలవరం ముంపు గ్రామాల్లో ఘర్షణాత్మక వాతావరణం నెలకొంటోంది. దీనికి సూచికగా మండలంలోని చినభీంపల్లి గ్రామం కొద్దిరోజులుగా భూమి తగాదాలతో ఉద్రిక్తంగా మారింది. ఇక్కడి గిరిజనులు ఒకరిపై మరొకరు సమరానికి కాలుదువ్వుతున్నారు. పోలవరం ప్రాజెక్టువలన నష్టపోయిన ముంపు బాధితులకు ఇవ్వటానికి అధికారులు కొన్ని భూములను కొనుగోలు చేశారు. **చినభీంపల్లి గ్రామానికి సంబంధించి సర్వేనెం. 139/2లో 52 ఎకరాల భూమిని ముంపుబాధితులైన డి. రావిలంక గ్రామస్థులకు అధికారులు పంపిణీచేశారు. ఈభూమిని అదే గ్రామానికి కొందరు పది సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నారు. అధికారులు ఈభూమిని సర్వే చేసేటప్పుడు వీరంతా అడ్డుకున్నా తమ పనులు యథావిధిగా చేసుకుపోయారు. భూములు పది సంవత్సరాలుగా ఈ భూమిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు వీధిన పడ్డాయని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ఈ భూమిని సాగుచేయడానికి వచ్చిన ముంపు బాధితులను వీరంతా అడ్డుకోవడంతో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు.** దీంతో దేవీపట్నం ఎం.ఆర్.ఒ. హరిహర బ్రహ్మాజీ, ఎస్.ఐ. అంకబాబు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్‌సర్వే రమేష్‌బాబు విచారణ చేపట్టారు. గ్రామంలో సమావేశం నిర్వహించి వాదోపవాదనలు విన్నారు. తమ భూములు తమే సాగుచేసుకుంటామని, వేరేవారికి ఎలా ఇస్తాం అని ఇదెక్కడి న్యాయం అని చినభీంపల్లి గిరిజనలు ఆవేదన వ్యక్తంచేశారు. పోలవరం ప్రాజెక్టువల్ల నష్టపోయిన తమ భూములకు భూమిని వెంటనే చూపించాలని ముంపు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాల్సి ఉందని అధికారులు వెళ్ళిపోయారు. ప్రస్తుతం ఈ గ్రామంలో పరిస్థితి ఎప్పుడు ఉద్రిక్తంగా మారుతుందోనని ప్రజలు భయపడుతున్నారు.

**అన్యాయం చేస్తే సహించం**

పదేళ్లుగా భూమిని సాగుచేసుకుంటున్నాం. రాళ్ళురప్పలతో ఉన్న పొలాన్ని

బాగుచేసుకున్నాం. ఇప్పుడు ప్రాజెక్టు పేరుతో మాకు అన్యాయం తలపెడితే సహించేదిలేదు. – మడకం కుమారి, చిన్నభీంపల్లి.

### మాకు అన్యాయం చేస్తారా

ఇప్పటివరకు ఈపొలాన్ని నమ్ముకొని 13 కుటుంబాలు బతుకుతున్నాయి. ఎవరికోసం మాకు అన్యాయం చేస్తారా? పోలవరం ప్రాజెక్టు మాజీవితాలతో ఆడుకుంటుంది. – పరదాలక్ష్మి, చిన్నభీంపల్లి

### సర్వేచేసే ఇచ్చాం

ఇక్కడి భూమి సర్వేచేశాం. ముంపు బాధితులకు కేటాయించాం. ఇక్కడి గిరిజనులు అడ్డుకోవడంతో వివాదం తలెత్తింది. ఉన్నతాధికారులకు తెలియపర్చాం.

– రమేష్‌కుమార్, డిప్యూటి ఇన్‌స్పెక్టర్

### వేరేచోట ఇస్తామని చెప్పాం

చిన్నభీంపల్లి గ్రామస్థులకు వేరే చోట భూములు ఇస్తామని చెప్పారు. డి. రావిలంక గ్రామస్థులకు ఈ భూములు పంపిణీ జరిగింది. కేసులు పెట్టుకున్నారు. ఈ విషయాలను పై అధికారులకు తెలియపర్చుతున్నాం. గొడవలు జరుగకుండా ప్రయత్నిస్తాం. – హరిహర బ్రహ్మాజీ, ఎమ్మార్వో, దేవీపట్నం.

*6-10-2006, ఈనాడు, తూర్పుగోదావరి*

### వీరిక ఖాళీ చేయాల్సిందే...!

- పునరావాస ఏర్పాట్లు ముమ్మరం
- నిర్వాసితుల కోసం రూ.60 కోట్లు విడుదల
- మొదటి దశలో ఆరు గ్రామాల తరలింపు
- 18 ఏళ్లు నిండినవారికి గృహవసతి
- నెలరోజుల్లో భూసేకరణ
- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు



న్యూస్‌టుడే – ఏలూరు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వరకే సుప్రీం ఆంక్షలు... పునరావాస ప్యాకేజీకి ఎటువంటి ఇబ్బంది లేదంటూ రాష్ట్రప్రభుత్వం కీలక చర్యలను ప్రారంభించింది. మొదటి దశలో భాగంగా ముంపునకు గురయ్యే ఆరు గ్రామాల కోసం 60కోట్ల రూపాయలతో ఆర్ అండ్ ఆర్ ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయనుంది. పోలవరం మండలంలోని దేవరగొంది, మామిడిగొంది, చేగొండిపల్లె, శింగనపల్లి, తోటగొంది పైడిపాక గ్రామాల ప్రజలను త్వరలో తరలించనున్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఒక పక్క సుప్రీంకోర్టులో వాదోపవాదాలు జరుగుతుండగానే మరోపక్క నిర్వాసితులను తరలించేందుకు రాష్ట్రప్రభుత్వం వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. సుప్రీం ఉత్తర్వుల ప్రభావం నిర్మాణ పనులవరకేనని, పునరావాస ఏర్పాట్లతో సంబంధం లేదని అధికారులు చెబుతున్నారు. గ్రామాల వారీగా ఇప్పటికే పునరావాస కమిటీలను ఏర్పాటు చేసిన జిల్లా అధికారులు ఎక్కడికక్కడ పునరావాస ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పోలవరం ప్రాజెక్టు వల్ల జిల్లాలో 29 గ్రామాలు ముంపునకు గురవుతాయి. వీటిలో ఆరు గ్రామాలకు మొదటి దశ పునరావాసంలో అవకాశం కల్పించారు. దీనికిగాను రాష్ట్రప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరో నెలరోజుల్లో భూసేకరణ చట్టాన్ని ఉపయోగించి నిర్వాసితులకోసం స్థలాలు సేకరించనున్నారు. 'రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్' (ఆర్ అండ్ ఆర్) పాలసీ ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని నిర్వాసిత గ్రామాలవారికి అధికారులు హామీ ఇస్తున్నారు.

వీలైనంత త్వరలో నిర్వాసితులను తరలించాలన్నది అధికారుల వ్యూహం. ఇందుకోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) ప్రాజెక్టు అధికారి దశరథ్, జాయింట్ కలెక్టర్ దుర్గాదాస్, ఆర్డీవో సీతామహాలక్ష్మి తదితరులు పని చేస్తున్నారు. ఆరుగ్రామాల ప్రజల కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో కొత్తగా కొన్ని మార్పులు చేర్పులు చేశారు. ఇప్పటివరకు పెళ్లికాని యువకులను, తల్లిదండ్రులను ఒకే కుటుంబంగా చూపించారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం 154 జి.ఓ. ఇచ్చింది. దీని ప్రకారం కుటుంబంలో 18 సంవత్సరాలపైబడిన పెళ్లికాని యువకులను కూడా ప్రత్యేక కుటుంబంగా పరిగణిస్తున్నారు. అంటే వీరికి కూడా ప్రత్యేకంగా ఒక ఇంటిని కేటాయిస్తారు. ఇళ్ల కోసం ఒక్కో గిరిజన కుటుంబానికి

అయిదు సెంట్ల భూమిని ఇవ్వాలని తాజాగా నిర్ణయించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 40వేలు నగదును, ముంపు గ్రామాల నుంచి తరలివచ్చేందుకు అవసరమైన రవాణా ఖర్చును కూడా అందజేస్తారు. 18 సంవత్సరాలపైబడిన యువకులకు ఇళ్లను మాత్రమే ఇస్తారు.

**ఏఏ గ్రామాలు ఎక్కడికి...?**

పోలవరం మండలంలోని ఆరుగ్రామాలకు ప్రత్యామ్నాయంగా స్థలాల ఎంపికను ఇప్పటికే చేపట్టారు. పైడిపాక గ్రామంలోని కుటుంబాలను రెండు భాగాలుగా విభజించారు. 203 కుటుంబాల కోసం గోపాలపురంలోని హుకుంపేటలో 20 ఎకరాల 30 సెంట్ల స్థలాన్ని సేకరించనున్నారు. పైడిపాక రెండో భాగంలో 298 కుటుంబాలున్నాయి. వీరికి 27 ఎకరాలను కొయ్యలగూడెం మండలంలోని నర్సన్నపాలెం సమీప గ్రామాల్లో సేకరించే ప్రయత్నాల్లో ఉన్నారు. మామిడిగొందిలో మొత్తం 163 కుటుంబాలున్నట్లు గుర్తించారు. వీరందరిని ప్రగడపల్లికి తరలించేందుకు రంగం సిద్ధమైంది. ఇక్కడ గిరిజనులుండడంతో వీరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద భూమికి భూమి ఇస్తున్నారు. ఇలా ఇచ్చేందుకు 170 ఎకరాలు, ఇళ్లనిర్మాణానికి 16.3 ఎకరాలు సేకరించారు. గ్రామస్తులు ఇక్కడికి తరలివెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. చేగొండిపల్లిలో అధికారుల లెక్కల ప్రకారం 278 కుటుంబాలున్నాయి. వీరికి కూడా ప్రగడపల్లిలోనే స్థలాలు సేకరించారు. మొత్తం 328.19 ఎకరాలు కావాలి. ఇళ్ల కోసం 25 ఎకరాలు అవసరం అవుతుంది. సింగన్నపల్లిలో 176 కుటుంబాలున్నాయి. వీరికి భూమికి భూమి పథకంలో 113 ఎకరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇళ్ల కోసం 15.79 ఎకరాలను సేకరించాల్సి ఉంది. దేవరగొందిలోని 116 కుటుంబాలు గిరిజన కుటుంబాలే. వీరికి 255.17 ఎకరాల వ్యవసాయభూమి, సుమారు 44 ఎకరాల ఇళ్ల స్థలాలు కావాలి. వీరికి ప్రగడపల్లిలోనే స్థలాలను ఎంపిక చేశారు. గ్రామస్తులు కూడా వెళ్లేందుకు సుముఖంగా ఉన్నట్లు అధికారులతో చెప్పారు. తోటగొందిలోని 69 కుటుంబాల వారికి 85 ఎకరాల వ్యవసాయభూమిని, ఏడెకరాల ఇళ్ల స్థలాల్ని ఎల్ఎన్‌డి పేటలో సేకరించారు. అయితే అక్కడ తాము ఉండబోమని చెప్పారు. పోలవరంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో తమకు స్థలాలను కేటాయించాలని కోరుతున్నారు. మొదటి దశలో ఈ గ్రామాలతోపాటు రామయ్యపేటను కూడా తరలించే ఆలోచనతో అధికారులు ఉన్నారు. ఇక్కడ గిరిజనేతరులే ఉన్నారు. మొత్తం 573 కుటుంబాలను గుర్తించారు. అయితే



వీరికి భూములు, నష్టపరిహారం ఇచ్చే విషయం ఇంకా తేలలేదు.

**నెలరోజుల్లో భూసేకరణ ఏర్పాట్లు పూర్తి**

నెలరోజుల్లోగానే భూసేకరణ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు సేకరణ కూడా జరగాలని నిర్ణయించారు. అవసరమైతే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఎమ్మార్వోలను కూడా ఇదే పనిలో నియమించనున్నారు. గిరిజన, గిరిజనేతర సమస్య తలెత్తకుండా ఉండేందుకు వీలైనంత వరకు గిరిజనులందరికీ ఒకేచోట స్థలాలు ఇవ్వనున్నారు. దీంతోపాటు వీరు నివసించే ప్రాంతాలను గిరిజన ప్రాంతాలుగా గుర్తించేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.(?)

– పశ్చిమగోదావరి, ఏలూరు

**మాయమవుతున్న పొలాలు – అన్నదాతల్లో గుబులు**

**ముసురుమిల్లి కాలువ నిర్వాసితుల్లో ఆందోళన...**

**పనులను అడ్డుకున్న రైతన్నలు...**

*కష్టాలను ఈడేర్చిన నేలఅది... నట్టింట సిరులు కురిపించిన భూమి అది... ఆకలివేసినప్పుడు అన్నంపెట్టిన తల్లి అది... ఆపద సమయంలో నేనున్నానంటూ ఓదార్చిన తోటలు... ఇప్పుడు చేతినుంచి జారిపోతోంది... గిరిపుత్రులకు గుండెనిండా దుఃఖాన్నే మిగుల్చుతోంది...*

ఏళ్లతరబడి సాగుచేసుకుంటున్న ఆ పొలాలు ఒక్కసారిగా కనుమరుగై పోతుండటంతో రైతన్నలు విలవిల్లాడిపోతున్నారు. 'తూర్పు' ఏజెన్సీలో చేపట్టిన ముసురుమిల్లి ప్రాజెక్టు కోసం నిర్మిస్తోన్న కాలువలు పేద గిరిజన రైతుల పొలాలను మింగేస్తున్నాయి. బంగారంలాంటి భూముల్ని పోగొట్టుకొంటున్నా... ఎంతో కొంత పరిహారం వస్తుందని రైతులు ఇంతవరకూ సమాధానపడ్డారు. అయితే ఆ పరిహారం అందే మార్గాలు సన్నగిల్లుతుండటంతో ఇప్పుడు బాధితుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

దేవీపట్నం మండలం చినభీంపల్లి గ్రామం సమీపం నుంచి ముసురుమిల్లి కాలువ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఫోక్సుపేట నుంచి ఫజుల్లాబాదు, చినభీంపల్లి

మీదుగా ఇందుకూరు పేటవైపు ఈ కాలువ తవ్వకం జరగాల్సి ఉంది. అయితే ముసురుమిల్లి కాలువ తవ్వకంవల్ల వందలాదిఎకరాల పంటపొలాలకు, పండ్లతోటలకు అపారనష్టం సంభవిస్తుంది. భూములు నష్టపోతున్న రైతులకు విషయాన్ని చెప్పి పరిహారం అందజేయాల్సి ఉంది. కాలువ నిర్మాణంలో ఎవరెవరి భూములు, తోటలు నష్టపోయినవి, తెలుసుకొని ముందుగా పరిహారం అందించి, ఆతర్వాత పనులు చేపట్టాలి. కానీ ఇందుకు విరుద్ధంగా చినభీంపల్లి గ్రామ సమీపంలో పనులు ప్రారంభించారు. ఎలాంటి నష్టపరిహారం రైతులకు చెల్లించకుండా కాలువ పనులు చేపట్టారు. దీంతో మామిడితోటలు, వరిపంట, పొలాలు, కాలువ తవ్వకంలో కలిసిపోయాయి. అన్నదాతలు ఆగ్రహంతో అధికారులను నిలదీయడంతో పరిహారం ఇస్తామని చెప్పి రెండునెలలు గడిచినా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. దీంతో రైతన్నలు కాలువ తవ్వకం పనులను అడుకున్నారు. యంత్రాలను నిలిపివేశారు. ఎనిమిది ఎకరాల మామిడితోటగల కుడిమెట్ల సత్తిరెడ్డి కాలువ తవ్వకంవల్ల అయిదు ఎకరాల తోట పోగొట్టుకున్న ఇంతవరకు పైసా నష్టపరిహారం అందలేదు. ఎం. రామిరెడ్డి రెండు ఎకరాలు పోగొట్టుకొని పరిహారం కోసం ఎదురు చూస్తున్నాడు. కుంజం బుచ్చమ్మ ఇలా సుమారు 40మంది రైతులు భూములు పోగొట్టుకున్నవారే. తమ పొలాలలో నష్టపోయిన చెట్లను అధికారులు విక్రయించారని అయినా ఇంతవరకు ఎలాంటి పరిహారం అందలేదని వాపోయారు.

*10-10-2006, ఈనాడు, తూర్పుగోదావరి*

**పునరావాస భూముల తిరస్కరణ**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కేటాయించిన భూములను బాధితులు తిరస్కరిస్తున్నారు. రాళ్లురప్పలతో ఉన్న భూములు తమకొద్దని, సేద్యానికి అనువుగా ఉన్నవాటిని ఇవ్వాలని కోరుతున్నారు. దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టువలన నష్టపోతున్న డి.రావిలంక, చోడిగూడెం, పరగసానిపాడు గ్రామాలకు అధికారులు పునరావాసం ఏర్పాటు చేశారు. ఇక్కడ నిర్వాసితులకు భూములకు భూములు అప్పగించాల్సి ఉంది. చినభీంపల్లి గ్రామ సమీపంలో రెవెన్యూఅధికారులు కొన్ని భూములను కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేశారు. అయితే ఆ భూములు రాళ్ళు, తుప్పలతో నిండి ఉండటం వలన నిర్వాసితులు తిరస్కరిస్తున్నారు. ఇదే విషయాన్ని శుక్రవారం పునరావాసం కాలనీకి వచ్చిన రంపచోడవరం ఆర్డీవో నరసింగరావు దృష్టికి తీసుకువచ్చారు. అటువంటి భూముల్లో వ్యవసాయం చేయడం



కష్టమని, వేరే పొలాలు ఇవ్వాలంటున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని ఆర్డీవో హామీ ఇచ్చారు.

*14-10-2006, ఈనాడు, తూర్పుగోదావరి*

**భూములు నచ్చాయ్**

జీలుగుమిల్లి, అక్టోబర్17, ప్రభాతవార్త

నిర్వాసితులకోసం కొనుగోలు చేస్తున్న భూములు తమకు నచ్చాయని. ఇక్కడకు వచ్చేందుకు తాము సిద్ధంగా వున్నామని పోలవరం మండలం కొరుటూరు గ్రామ పంచాయితీ ప్రజలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా ముంపు గ్రామాలైన కొరుటూరు గ్రామపంచాయతీ ప్రజలకు భూములు. ఇళ్ళస్థలాలు ఇచ్చేందుకు జీలుగుమిల్లి మండలం పి.నారాయణపురం గ్రామంలో వెయ్యి ఎకరాల భూములను మంగళవారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు. ఐటిడిఎ పి.ఒ. బి.ధశరథ్‌తో కలిసి ఆ గ్రామగిరిజనులు భూములను పరిశీలించారు. మొత్తం గ్రామ పంచాయతీలోని ఆరు గ్రామాల ప్రజలకు 100 ఎకరాల్లో ఒకేచోట గృహాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎంత చిత్తశుద్దితో పనిచేస్తున్నామో నిర్వాసితుల పునరావాసం కూడా అంతే చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్వాసితులకు నచ్చినచోటే భూములను కొనుగోలు చేస్తున్నామని, పంచాయతీ మొత్తానికి ఒకేచోట భూములు దొరకడం కూడా చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. గిరిజనులుకూడా సకల సహకారం అందిస్తున్నారని. మిగిలిన ముంపుగ్రామాల నిర్వాసితులకుకూడా భూములను కొనుగోలు చేస్తామన్నారు. నిర్వాసితుల పశువులను తరలించేందుకు మూడువేలు, ఇంటి సామానులు తరలింపుకు ఐదువేల రూపాయల రవాణా ఖర్చులను కూడా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ముంపు గ్రామాల్లోని గిరిజనులకు మాత్రమే భూమికి భూమి కొనుగోలు చేస్తున్నామని. మిగిలిన వారికి ఇళ్ళస్థలాలు అందజేస్తామని, భూములకు నష్టపరిహారం అందజేస్తామని ఆయన అన్నారు. నిర్వాసితులకు భూములు నచ్చితే రైతులతో మాట్లాడి ఎకరా ధరను ఖరారు చేస్తామని ఆయన తెలిపారు. కొత్తగా వస్తున్న ముంపు గ్రామాల

ప్రజలకు తమ సహకారాన్ని పూర్తిగా అందజేస్తామని ఎంపిపి సోదెం విజయకుమారి అన్నారు. మాజీ జడ్.పి.టి.సి. గద్దమణుగు రవికుమార్, ఎమ్మార్వో ఎం.బాపూజీ, కొరుటూరు గ్రామసర్పంచ్ చెంచాయమ్మ, గ్రామనాయకులు బాడిస రామారావు, సంకురు బాబూ రావు. కృష్ణరెడ్డి, శివ, డిప్యూటీ సర్వేయర్ రామకృష్ణ, కార్యదర్శి కె.గంగరాజు పాల్గొన్నారు.

*- 18-10-2006, వార్త*

**మళ్లీ మొదలైన బాంబుల మోత**

**ముసురుమిల్లి హెడ్‌వర్క్స్ పనులతో భయం భయం**

ఒకపక్క బాంబులమోత.. మరోపక్క పూర్తికాని పునరావాసపనులు. గ్రామాన్ని ఖాళీచేయమంటున్న అధికారులు. వెరసి ముసురుమిల్లి ప్రాజెక్టు నిర్వాసితులు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. ముసురుమిల్లి గ్రామం పక్కన ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ పనులకోసం పెద్దపెద్ద బండరాళ్లను సమయం సందర్భం లేకుండా పేలుస్తుండటంతో అక్కడి గిరిజనం తీవ్రభయాందోళనకు గురౌతున్నారు. ఇటీవల జరిపిన పేలుళ్లలో కొత్తవీధి గ్రామంలోకి రాళ్లు వచ్చిపడ్డాయి. ఈ ప్రమాదం నుంచి ఒక బాలిక త్రుటిలో తప్పించుకుంది. ఇలాంటి పరిస్థితుల నుంచి బయటకు వెళ్లాలంటే పునరావాస కాలనీలు పూర్తికాలేదు. పునరావాసం పూర్తయి గ్రామం విడిచి వెళ్ళేవరకు ఎటువంటి పేలుళ్లు జరుపరాదని అక్కడి గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ముసురుమిల్లి గ్రామంలో ఇంకా ప్రాజెక్టులో నష్టపోయే కొన్ని ఇళ్లకు పరిహారం అధికారులు ఇవ్వలేదని వాపోతున్నారు. కాలనీలకు వెళ్లిన తరువాత ఆర్.అండ్.ఆర్. ప్యాకేజీ పూర్తిస్థాయి అమలుతోపాటు అన్నీ చూస్తామంటున్న అధికారుల మాటలపై తమకు నమ్మకం లేదని తేల్చిచెబుతున్నారు.

**పర్యవేక్షణ గాలికి వదిలేసిన అధికారులు**

ముసురుమిల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు చేపట్టిన కాలనీ నిర్మాణపనులను సంబంధిత అధికారులు గాలికి వదిలేశారు. ముసురుమిల్లి ప్రాజెక్టు నిర్మాణ దిగువభాగంలో పనులు జరుగుతున్న 41 పునరావాస కాలనీలు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు బుధవారంనాడు అక్కడ లేకపోవడంతో కాంట్రాక్టర్ సిబ్బందే అక్కడ తతంగాన్నంతా చూస్తున్నారు. గృహనిర్మాణశాఖ అధికారులు పునరావాస కాలనీల నిర్మాణాల వద్దకు



సక్రమంగా రాకపోవడంతో కాంట్రాక్టర్‌లు ఇష్టారాజ్యంగా పనులు జరుగుతున్నాయని నిర్వాసితులు వాపోయారు. అలాగే నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారని తెలిపారు.

**అప్పడే ఖాళీ చేయం**

పునరావాస కాలనీ పనులు పూర్తయేవరకు తాము గ్రామాన్ని విడిచి వెళ్లేదిలేదని ముసురుమిల్లి గిరిజనులు అంటున్నారు. అధికారుల ఆదేశాలప్రకారం ఈనెల ఆఖరుకు గ్రామాన్ని వదిలి వెళ్ళాలని అధికారులు నిర్వాసితులకు సూచించారు. అయితే ప్రాజెక్టువలన నష్టపోయే మొత్తం అందరం ఒకేసారి గ్రామాన్ని ఖాళీ చేస్తామని వాళ్ళు అంటున్నారు.

*26-10-2006, ఈనాడు, తూర్పుగోదావరి*

**గుజ్జన గూళ్లు**

ముసురుమిల్లి ప్రాజెక్టు నిర్వాసితులవ్యధ అంతా ఇంతా కాదు... ఏజెన్సీలో పలు మండలాలకు సాగు, తాగునీటి ఇబ్బందులు తొలగిస్తుందనే కారణంతో తమ ఇళ్లు, పొలాలు వదులుకున్న గ్రామస్థులు ఇకముందు కష్టాల గూళ్లలోనే కాపురాలు చేసే పరిస్థితులు దాపురిస్తున్నాయి... అడుగడుగునా నిర్లక్ష్యం... కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం కారణంగా రూ.2.5 కోట్లతో పునరావాస కాలనీల్లో చేపట్టిన 254 ఇళ్లు అనతికాలంలోనే అంతరించే గుజ్జన గూళ్లను తలపిస్తున్నాయి... ఏ మాత్రం నాణ్యత జాడలేకుండా... నిర్మాణం పూర్తికాకముందే విరిగిపోతున్న తలుపులు, పగుళ్లు బారుతున్న గోడలతో పాడుబడ్డ గృహాల మాదిరిగా దర్శనమిస్తున్నాయి. ఇదేమని అడిగితే అధికారులు మాత్రం అంతా సవ్యంగానే ఉందంటున్నారు. నిర్వాసితులు మాత్రం తమ వెతల తీర్చేవారెవరనీ. కొంపా గోడూ పోగొట్టుకున్న తమకు భవిష్యత్తులో భరోసా ఏమిటని ఆవేదనతో ప్రశిస్తున్నారు. ఎవరు సమాధానం చెబుతారు...?

**ఇవేం ఇళ్లు...!**

**రూ. 2.5కోట్ల ఇళ్ల నిర్మాణంలో నాణ్యతలోపం**

**ముసురుమిల్లి పునరావాస కాలనీ తీరు ఇది**

రంపచోడవరం మండలకేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో సీతపల్లి వాగుపై రూ.207 కోట్లతో ముసురుమిల్లి ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కారణంగా

ముంపునకు గురవుతున్న గ్రామాల ప్రజలకు మూడుచోట్ల రూ. 2.50 కోట్లతో 254 ఇళ్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఇర్లపల్లి వద్ద 85, బొర్నగూడెం వద్ద 128, ముసురుమిల్లి వద్ద 42 ఇళ్ల నిర్మాణాన్ని ఏజెన్సీ గృహనిర్మాణశాఖ చేపట్టింది. ఒక్కో ఇంటికి రూ. 90,000 ఖర్చు చేస్తున్నారు. రెండు గదులు, వరండాతో నిర్మిస్తున్న ఈ గృహాలకు ఉపయోగించే సిమెంట్ ఇటుక, తలుపులు నాసిరకంగా ఉన్నాయని బాధితులు వాపోతున్నారు. ఇర్లపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న 20 ఇళ్ల తలుపులు కొన్ని విరిగిపోగా మరికొన్ని ఊడిపోయే స్థితిలో ఉన్నాయి.

నిర్మాణ సామగ్రిలో నాణ్యత లేదు: ఇళ్ళకు వాడుతున్న సిమెంటు ఇటుక నాసిరకంగా ఉందనే మాట వాస్తవం. ముంపు బాధితులూ మాకీ విషయం చెప్పారు. ఒక్కసారి నాణ్యత నియంత్రణ అధికారి పరిశీలిస్తే వాస్తవం వెల్లడవుతుంది.

*-యర్రా వెంకటరామకృష్ణ, జడ్పీటీసి సభ్యుడు*

**తలుపులు విరిగిపోయాయి**

మా ఇంటి తలుపులు విరిగిపోయాయి. వర్షం వస్తే లోపలి గదిలో నీరు చేరుతుంది. మేం అన్నీ పోగొట్టుకొని ఇక్కడికి వస్తే మాకు నిర్మిస్తున్న ఇళ్లు అసలు బాగోలేదు.

*- బండారు నరసింహమూర్తి, బాధితుడు, ముసురుమిల్లి*

**పొరపాట్లు సరిచేస్తాం**

నిర్మాణ పనులు సక్రమంగా సాగుతున్నాయి. పొరపాట్లు జరిగినా సరిదిద్దుతున్నాం. తలుపులు నాసిరకంగా ఉన్నాయనే విషయం మా దృష్టికి వచ్చింది. అవి మార్చే ప్రయత్నంలో ఉన్నాం. నాణ్యతగల సిమెంటు ఇటుకలే వాడుతున్నాం.

*-నారాయణస్వామి, డి.ఇ.ఇ., గృహనిర్మాణశాఖ, రంపచోడవరం*

**నాణ్యత లేనేలేదు**

పునరావాస కాలనీ నిర్మాణం నాసిరకంగానే సాగుతుంది. స్లాబులు వేయడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. వర్షం పడితే నీరు కారుతున్నాయి. శ్లాబులో ఇనుపచువ్వలు బయటకు కన్పిస్తున్నాయంటే పనితీరు ఏమిటో అర్ధమవుతుంది.

*-ఎమ్మెల్యే బాబూరమేశ్*

*17-11-2006, ఈనాడు, తూర్పుగోదావరి*



**పోల'వరం'... శాపం**

ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సాగునీటి ద్వారా ఎంతవరకు ప్రయోజనం కల్పిస్తుందో తెలియదుకానీ పోలవరం నిర్మాణదశలోనే కొందరికి వరమైంది. అదీ అనర్హులు.. అక్రమార్కులకే! కాలువల తవ్వకానికి చేపట్టిన భూసేకరణలో పరిహారం కోసం కొందరు దొడ్డిదోవన యత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే అధిక ప్రయోజనం పొందేందుకు లేని ఇళ్లను సృష్టిస్తున్నారు. తుని మండలంలో ఇలాగే నివాస ప్రాంతం కాని చోట్ల... పొలాల మధ్యన తాత్కాలిక గృహాలను నిర్మిస్తూ.. పక్కా ఇళ్ల పేరిట పరిహారం దక్కించుకోజూస్తున్నారు. అధికారులు కళ్లు మూసుకుంటే అర్హులకు అన్యాయం జరగక తప్పదు.

పోలవరం దేవీపట్నం మండలంలోని భూనిర్వాసితులకు నిజంగానే శాపంగా మారింది. ప్రాజెక్టు పనులు ఇప్పుడు ఆగిపోయినా ఇంకా పరిహారం అందకపోయినా ఆ మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలను గ్రామాల నుంచి ఖాళీ చేయిస్తున్నారు. నిర్వాసితుల కోసం కట్టిన కాలనీలకు తరలిస్తున్నారు. అన్ని పరిహారాలు అందకముందే తాము వెళ్లమని చెపుతున్నా పట్టించుకోని అధికారులు తమ పంతం నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఉన్న ఊరిని వదిలితే తరువాత తమను ప్రభుత్వం పట్టించుకుంటుందా అని బాధితులు ఆవేదన చెందుతున్నారు.

**పరిహారం అందకుండానే పునరావాసం**

**పోలవరం నిర్వాసితులకాలనీ ప్రారంభం నేడు. మూడుగ్రామాల తరలింపు.**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో ఎన్నో వివాదాలకు కేంద్రబిందవు... గోదావరి నీటికి నిలకడ నేర్పే అద్భుతకట్టడం... అదే పోలవరంప్రాజెక్టు... ఈ ప్రాజెక్టువల్ల ఖమ్మం, ఉభయగోదావరి జిల్లాల్లోని 274 గ్రామాలు... జలమయమై పోతుండగా... లక్షలాది ఎకరాలు కనుమరుగవుతాయి... తూర్పుగోదావరి జిల్లాలో ఈ ప్రాజెక్టువల్ల దేవీపట్నం మండలం దాదాపు జలగర్భంలోకి జారుకోనుంది. వీటిలో పరగసానిపాడు, డి.రావిలంక, బోడిగూడెం గ్రామాల నిర్వాసితుల కోసం నిర్మించిన కొత్త కాలనీనీ గాంధీజయంతి సందర్భంగా ప్రారంభించనున్నారు. వారందరినీ అక్కడికి తరలించనున్నారు. అయితే బాధితులెవరకీ పూర్తిస్థాయి పరిహారం అందకుండానే వీరిని తరలిస్తున్నారనే నిరసనలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.

పోలవరం ప్రాజెక్టు పనులు నిలిపివేశారు. కాలువ తవ్వకాలు ఆగిపోయాయి. అయినా ముంపు బాధితులను పునరావాస కాలనీలకు అధికారులు తరలిస్తున్నారు. ఎటువంటి ప్యాకేజీ ఇస్తున్నారు, ఏ భూములు పరిహారంగా అందజేస్తున్నారో నిర్వాసితులకు వివరించకుండానే వారిని కొత్త చోటుకు తీసుకెళ్తున్నారు. అక్టోబరు 2వ తేదీన సోమవారం నాడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టు వల్ల 42 గ్రామాలకు నష్టం వాటిల్లుతుంది. వీరందరికీ పునరావాసం కల్పించడంతోపాటు నష్టపోయిన వాటికి పరిహారం ఇవ్వాల్సి ఉంది. భూములకు భూములు అప్పగించాల్సి ఉంది. భూములకు ఎకరాకు రూ.35 వేలు విలువ కట్టి పునరావాసానికి ముందే చెల్లించాల్సి ఉండగా బాధితులకు ఆ విధమైన చర్యలేమి చేపట్టలేదు. ఇళ్ళ వద్ద నష్టపోయిన చెట్లకు పరిహారం అందించలేదు. పునరావాసానికి సంబంధించిన విషయాలను పక్కనపెట్టి హడావుడిగా బాధితులను కాలనీలకు తరలించడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ముందుగా మునిగే గ్రామాలను పట్టించుకోరా...

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంవల్ల దేవీపట్నం మండలంలోని 42 గ్రామాలూ దాదాపు తుడిచిపెట్టుకుపోతుండగా. ముందుగా అంగుళూరు, పోశమమ్మగండి, పూడిపల్లి గ్రామాలతో పాటు కాలువ తవ్వకం ద్వారా నేలకోట, గొందూరు, నాగళ్లపల్లి గ్రామాలు మునగిపోతాయి. వీటిలో ఏ ఒక్క గ్రామానికీ మొట్టమొదట పునరావాసం కల్పించకుండా ముంపునకు దూరంగా ఉన్న పరగసానిపాడు, డి.రావిలంక, బోడిగూడెం గ్రామాలను కొత్త కాలనీలకు తరలిస్తున్నారు. దీంతో అధికారులపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మూడు గ్రామాల గిరిజనులను భయపెట్టి బలవంతంగా పునరావాస కేంద్రానికి పంపుతున్నారనే విమర్శలూ స్థానికంగా వినిపిస్తున్నాయి. సోమవారం మూడుగ్రామాల ప్రజలకు అధికారులు కాలనీని అప్పగించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవడంతోపాటు నిర్వాసితులను తరలించే ప్రయత్నంలో ఉన్నారు.

### కాలనీ కథ ఇది

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారనుకున్న పోలవరం పునరావాసం కాలనీని ఏజెన్సీ అధికారులే లాంఛనంగా సోమవారం ప్రారంభించనున్నారు. ఈ కొత్త కాలనీని ఇందుకూరు, పెదభీంపల్లి గ్రామాల మధ్యగల



ఆర్అండ్బీ రోడ్డుపక్కన నిర్మించారు. రూ.3కోట్లతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులో 166 ఇళ్లు, సిమెంట్‌రోడ్డు, విద్యుత్ స్తంభాలు, రక్షితనీటి పథకం, కమ్యూనిటీ హాలు, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, దేవాలయం వంటివి నిర్మించారు. బాధితుల ఇంటికి ఇళ్లను నిర్మించి ఇవ్వడంతోపాటు వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పశువులు పాకల కోసం రూ.3వేలు, రవాణా ఖర్చుల నిమిత్తం రూ.5వేలు చెల్లిస్తున్నారు. సోమవారం రవాణా ఖర్చులు పూర్తిగా చెల్లించేవిధంగా అధికారులు చర్యలు చేపట్టారు. తొలిరోజున పాలు, బియ్యం వంటివి అధికారులే సరఫరా చేస్తున్నారని ముంపు బాధితులు తెలిపారు. సోమవారం ఉదయం పదిగంటల సమయంలో పునరావాస కాలనీ ప్రారంభం కానుంది.

### అందరికీ న్యాయం చేస్తాం!

పోలవరం ప్రాజెక్టువల్ల నష్టపోతున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిన్యాయం చేస్తుందని, బాధితులు ఆందోళన చెందనక్కర్లేదని రాష్ట్ర గిరిజన సహకార సంఘం ఛైర్‌పర్సన్ టి.రత్నాబాయి అన్నారు. దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాలైన పరగసానిపాడు, బోడిగూడెం డి. రావిలంక గ్రామాల్లో ఆమె పర్యటించారు. ముంపు గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. భూములకు సంబంధించిన పట్టాలు ఇవ్వాలని, ఇంటి నష్టపరిహారం చెల్లించాలని, తమకు రావలసిన నష్టపరిహారం ముందుగా అందజేయాలని బాధితులు వినతి పత్రాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముర్ల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కట్టాసత్యనారాయణ, పడమటి లక్ష్మణరావు, శానంపూడి సూర్యారావు, పూడిపల్లి ఎంపి.టి.సి. కుంజం చెల్లన దొర, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

*2-10-2006, ఈనాడు, తూర్పుగోదావరి*

## సెస్, సూరంపాలెం అంచనా [1]

**సెస్ (సెంటర్‌ఫర్ ఎకనామిక్ సోషల్‌స్టడీస్) వారి సూరంపాలెం పునరావాసం అంచనాలు**

| క్ర.సం. | వివరాలు | రూ. లక్షల్లో |
|---|---|---|
| 1. | వ్యవసాయ భూములకు పరిహారం 600 ఎకరాలకు (460 ఎకరాల పట్టాభూమి, 220 ఎకరాలు డి. పట్టాభూమి, 250ఎకరాలు కాలువలకిందపోయే భూమి,220 ఎకరాలు. ఎకరానికి ముప్పైవేల చొప్పున. | 256.800 |
| 2. | ప్రకటన మీద 30% పెంపుదల | 54.540 |
| 3. | ఫలసాయాన్నిచ్చే చెట్లకు పరిహారం | 50.000 |
| | **మొత్తం** | **361.340** |
| 4. | 243 ఇళ్ళకు పరిహారం | 24.300 |
| 5. | బలహీనవర్గాల ఇళ్ళ పథకంకింద ఇంటికి రూ. 22000/- చొప్పున | 59.180 |
| 6. | 243 కుటుంబాలకు రవాణాఖర్చు ఇంటికి మూడువందలు | 7.290 |
| 7. | ఆరునెలలపాటు భత్యం 269 కుటుంబాలకు 6నెలలపాటు కుటుంబానికి రూ.600/- చొప్పున | 9.684 |
| 8. | పశుపోషణకు 6 నెలలకు నెలకు రూ.300/- చొప్పున | 4.374 |
| 9. | సౌకర్యాలకోసం రోడ్లు, కరెంటు, నీటిసరఫరా, స్కూలు గుడి వగైరా | 60.500 |
| 10. | ఆర్థికంగా పునరావాసం | 17.040 |
| 11. | బావులు ఇతర కట్టడాలకు పరిహారం | 3.000 |
| | **మొత్తం** | **185.368** |
| 12. | స్వచ్ఛందసంస్థల సేవలకు | 5.000 |
| 13. | పునరావాసంమీద నివేదిక తయారు చేసిన సంస్థకు | 12.000 |
| 14. | పునరావాసం పనులు సమీక్షించేందుకు రవాణా, ఇతర ఖర్చులు | 5.000 |
| | **మొత్తం** | **22.00** |
| | మొత్తం 1-14 | 568.708 |
| | 10% అధికం | 56.871 |
| | మొత్తం | 625.579 |
| | మొత్తం ప్రాజెక్టు వ్యయంలో పునరావాస ఖర్చు శాతం | 14.33% |



## పునరావాసానికి అంగీకరించిన అధికారులు, సమత స్వచ్ఛందసంస్థ [2]

పుట.67, పోలవరానికి పునాది – గిరిజన ప్రాంతానికి జల సమాధి.

ది.19.3.2002వ తేదీన మధ్యాహ్నం గం. 2.30లకు గంగవరం మండల రెవిన్యూ కార్యాలయమునందు, శ్రీ రంపచోడవరం రెవిన్యూ డివిజనల్ అధికారి వారి ఆధ్వర్యంలో సూరంపాలెం రిజర్వాయరు ప్రాజెక్టు భూసేకరణ విషయమై కొత్తాడ గ్రామస్తులతో సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఇందుకుగాను హాజరైన కొత్తాడ గ్రామస్తులు.

**హాజరైన గిరిజనులు:**

1. కె. సూరందొర, 2. బి.వెంకటేస్

**హాజరైన అధికారులు, అనధికారులు:**

1.టి.సీతారాములు, ఎమ్.పి.పి., గంగవరం 2.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గంగవరం 3.రవిప్రగడ, డైరెక్టర్, సమత 4............, సమత 5.డి.ఇ.ఇ. 6.ఆర్.డి.ఒ. రంపచోడవరం 7.ఎ.ఇ.ఇ. 8.మండల రెవిన్యూ ఆఫీసర్.

ది. 19.3.2002వ తారీఖు మధ్యాహ్నం గం.2.30లకు శ్రీ రంపచోడవరం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువారు ఆధ్వర్యములో సూరంపాలెం రిజర్వాయరు ప్రాజెక్టు భూసేకరణ గురించి ఏర్పాటు చేసిన సమావేశమునకు దోనెపల్లి గ్రామస్తులు హాజరైనారు.

**హాజరైన గిరిజనులు:**

1.బెల్లం బుచ్చన్నదొర 2.కుంజం పార్వతి 3.కుంజం బాబూరావు 4.కుంజం చిన్నబాబురావు 5.కుంజం లక్ష్మీ 6.బడేసీత 7.పెదకాపు సత్యవతి 8.పెదకాపు సర్వరాజు మరియు 31 మంది గిరిజనులు.

**హాజరైన అధికారులు - అనధికారులు:**

1.టి.సీతారాములు ఎమ్.పి.పి., గంగవరం 2.గ్రామసర్పంచి, సూరంపాలెం 3.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూరంపాలెం 4.రవిప్రగడ డైరెక్టర్, సమత 5...... సమత 6.డి.ఇ.ఇ. 7.ఆర్.డి.ఒ. రంపచోడవరం 8.ఎ.ఇ.ఇ. 9.మండల రెవిన్యూ ఆఫీసర్.

## సూరంపాలెం కేసు ముగిస్తూ కోర్టు ఉత్తర్వులు [3]

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

"ఉత్తర్వులు ది. 2-4-2004. రిట్ పిటీషన్ నెం. 8476/2001.

12-2-2002 తేదీనాటి ఆర్డరులో ఈ కోర్టు సూరంపాలెం బాధితుల పునరావాసం పర్యవేక్షించవలసిన బాధ్యత సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థదే అని ఆదేశించింది.

ఆ ఆదేశం ప్రకారం పునరావాసానికి కొత్తాడ, దోనెలపల్లి గ్రామాల కుటుంబాలకు చినగార్లపాడులో 166+57 ఇళ్ళను నిర్వాసితుల భాగస్వామ్యంతో నిర్మించారు. ప్రతి ఇల్లు రూ. 47,000/- ఖర్చుతో నిర్మించగా, ప్రభుత్వం గృహనిర్మాణ పథకంకింద రూ. 2000/- మంజూరు చేసింది. ఇందిరా ఆవాస యోజన పథకం కొలతల ప్రకారం పనులు పూర్తిచేసుకోవలసిందిగా నిర్వాసితులకు సూచించినట్లు అధికారులు తెలియచేశారు.

ఈ విధంగా కోర్టు ఆదేశాలను ఆయా అధికారులు పాటించారు. కావలసిన సొమ్ము రిలీజ్ చేశారు, ప్రాజెక్టు కూడా పూర్తి కావస్తుంది. కాబట్టి పునరావాసాన్ని గూర్చి ఇంకా ఆదేశాలు అవసరం లేదు. కేసు క్లోజ్ చేయడమైనది".



## సూరంపాలెం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం [4]

### ఆర్. ఆర్. ప్యాకేజి అమలు తీరు - పరిశీలనా నివేదిక

(REPORT ON SURVEY ON THE STATUS OF DISPLACED FAMILIES UNDER SURAMPALEM PROJECT)

**శ్రీ ఎమ్. సుబ్రహ్మణ్యం,** ఐ.ఎ.ఎస్.

**జిల్లా కలెక్టర్**

**కాకినాడ వారికి**

**శ్రీ కె. మురళి**

**ప్రాజెక్టు ఆఫీసర్** ఐ.టి.డి.ఎ.

**రంపచోడవరం వారికి**


న్యాయసహాయ & పరిశోధన విభాగం

**రాజీవ్‌గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా**

కాకినాడ - 533 005

ఫోన్ : 0884-2378922 సెల్ : 9440976303

తూర్పుగోదావరి జిల్లా ఏజన్సీ గంగవరం మండలంలో సూరంపాలెం గ్రామం వద్ద శ్రీ కె.వి.రామకృష్ణ రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం 163మంది గిరిజన రైతులనుండి ఎ.సి.461.08 ఎకరాలు భూమిని సేకరించింది మరో 129 గిరిజనులు తమ ఆవాసాలను ప్రాజెక్టు కోసం కోల్పోవలసి వచ్చింది. వీరికి ప్రభుత్వం నామమాత్రపు నష్టపరిహారాన్ని అందజేసింది. దీనికి సంబంధించిన వివరాలన్నీ ఈ క్రింద ఇవ్వబడిన పట్టికల ద్వారా మనం తెలుసుకొనవచ్చు.

**పట్టిక - 1**

**సూరంపాలెం ప్రాజెక్టు కోసం దోనెలపల్లి గ్రామంలో భూమిని కోల్పోయిన రైతులు**

| క్రమ సంఖ్య | సర్వే నెం. | | సొంతదారు/అనుభవదారుపేరు | విస్తీర్ణం ఎక./సెం. |
|---|---|---|---|---|
| 01. | 9 | మెట్ట | బొరగ సూరన్నదొర, S/o. చిన్నాలుదొర | 0-60 |
| 02. | 10/1 | మెట్ట | బల్లెం పెంటన్నదొర S/o. చిన్నాలుదొర | 3-66 |
| | | | బుచ్చెన్నదొర S/o. చిన్నాలుదొర | |
| | | | సంకురుదొర S/o. మల్లుదొర | |
| | | | అబ్బాయిదొర S/o. రామన్నదొర | |
| | | | పండుదొర S/o. మల్లుదొర | |
| 03. | 10/2 | మెట్ట | సారపు రామన్నదొర S/o. లచ్చన్నదొర | 5-00 |
| | | | సారపు నరసన్నదొర S/o. ఛ్చిన్నబ్బలదొర | |
| 04. | 12 | మెట్ట | బల్లెం పండుదొర S/o. మల్లుదొర | 0-88 |
| | | | గంగరాజుదొర S/o. సంకురుదొర | |
| | | | పెంటన్నదొర S/o. చెల్లన్నదొర | |
| | | | అబ్బాయిదొర S/o. రామన్నదొర | |
| 05. | 18 | మెట్ట | బొరగ సూరన్నదొర S/o. చిన్నాలుదొర | 1-60 |
| 06 | 19/1ఎ | మెట్ట | కుంజం చిన్నాలుదొర | 5-02 |
| 07. | 23/1 | మెట్ట | బొరగ సూరన్నదొర S/o. చిన్నాలుదొర | 0-58 |
| 08. | 23/2 | మెట్ట | బొరగ సూరన్నదొర S/o. చిన్నాలుదొర | 8-30 |
| 09. | 25/1 | మెట్ట | కుంజం చిన్నాలుదొర S/o. పాపన్నదొర | 8-80 |



| | | | | |
|---|---|---|---|---|
| 10. | 25/2 | మెట్ట | కుంజం కాంతమ్మ S/o. అబ్బాయిదొర | 1-40 |
| 11. | 25/4 | మెట్ట | సారపు చినపోతురాజుదొర, | 1-63 |
| | | | శింగరయ్యదొర S/o. రాజన్నదొర | |
| 12. | 25/5 | మెట్ట | సారపు చినపోతురాజుదొర, శింగరయ్యదొర | 0-58 |
| | | | S/o. రాజన్నదొర | |
| 13. | 26 | మెట్ట | బల్లెం గంగరాజుదొర S/o. సంకురుదొర | 3-20 |
| 14. | 27 | మెట్ట | దాదివీర్రాజు | 6-18 |
| | | | దాది బాబురావు S/o. పైడియ్య | |
| 15. | 29/1 | మెట్ట | బొరగ సూరన్నదొర S/o. చిన్నాలుదొర | 1-31 |
| 16. | 29/2 | మెట్ట | కుంజం బాలుదొర S/o. పండుదొర | 0-70 |
| 17. | 29/3 | మెట్ట | కుంజం లక్ష్మి W/o. నరసన్నదొర | 3-06 |
| 18. | 29/4 | మెట్ట | కుంజం బాలుదొర S/o. పండుదొర | 0-20 |
| 19. | 31/1 | మెట్ట | సారపు చిన్నాలుదొర, గంగన్నదొర | 1-56 |
| | | | S/o. రామన్నదొర | |
| 20. | 31/2 | మెట్ట | ప్రగడ నాగయ్య S/o. గంగరాజుదొర | 7-15 |
| 21. | 33 | మెట్ట | కుంజం చినబాలుదొర S/o. తమ్మన్నదొర | 20-42 |
| | | | కుంజం కాంతమ్మ W/o. అబ్బాయిదొర | |
| | | | పరద రాములమ్మ D/o. చెల్లమ్మ | |
| | | | కుంజం బాబురావుదొర S/o. బాలుదొర | |
| | | | కారంరామన్నదొర,అబ్బులుదొర S/o.రాజమ్మదొర | |
| | | | సారపు శింగరయ్యదొర, చిన్నపోతురాజుదొర | |
| | | | S/o. రాజమ్మదొర | |
| 22. | 39/1 | మెట్ట | కుంజం బాతురావుదొర S/o. బాలుదొర | 4-29 |
| | | | చిన్నాలుదొర S/o. కన్నయ్యదొర | |
| 23. | 39/2 | మెట్ట | కుంజం చెల్లన్నదొర S/o. పండుదొర | 6-30 |
| 24. | 41/1బి | మెట్ట | బల్లెం రమణ S/o. పెంటన్నదొర | 1-42 |

| | | | | |
|---|---|---|---|---|
| 25. | 41/3 | మెట్ట | కుంజం బాబురావుదొర S/o. బాలుదొర | 3-60 |
| | | | కుంజం చినబాలుదొర S/o. పండుదొర | |
| 26. | 47/2 | మెట్ట | కుంజం కాంతమ్మ S/o. అబ్బాయిదొర | 0-59 |
| 27. | 47/3 | మెట్ట | కుంజం బాదురావుదొర S/o. బాలుదొర | |
| 28. | 47/4 | మెట్ట | కుంజం చిన్నాలుదొర S/o. బాపన్నదొర | 4-08 |
| 29. | 47/5 | మెట్ట | కుంజం రాజన్నదొర S/o. రామన్నదొర | 1-77 |
| 30. | 47/6 | మెట్ట | కుంజం పోతురాజుదొర S/o. చిన్నాలుదొర | 1-61 |
| 31. | 51/2 | మాగాణి | బల్లెం పండుదొర S/o. మల్లుదొర | 0-63 |
| | | | గంగన్నదొర S/o. సంకురుదొర | |
| | | | పెంటన్నదొర S/o. చెల్లన్నదొర | |
| | | | బల్లెం అబ్బాయిదొర S/o. రామన్నదొర | |
| 32. | 51/2 | మాగాణి | బల్లెం పండుదొర S/o. మల్లుదొర | 2-80 |
| | | | గంగన్నదొర S/o. సంకురుదొర | |
| | | | పెంటన్నదొర S/o. చెల్లన్నదొర | |
| | | | బల్లెం అబ్బాయిదొర S/o. రామన్నదొర | |
| 33. | 51/3 | మెట్ట | బల్లెం పెంటన్నదొర S/o. చెల్లన్నదొర | 1-50 |
| | | | (Enjoyer) సీతారాములువారి దేవస్థానం | |
| | | | land purchased by the villagers. | |
| 34. | 51/5 | మెట్ట | బల్లెం బుచ్చెన్నదొర S/o. చెల్లన్నదొర | 1-44 |
| 35. | 51/6 | మెట్ట | బల్లెం పెంటన్నదొర S/o. చెల్లన్నదొర | 0-81 |
| 36. | 53/1 | మెట్ట | నడిమింటి సింహాచలం W/o. కనకం | 2-66 |
| 37. | 53/4 | మెట్ట | నడిమింటి గవరమ్మ W/o. రాములు | 0-36 |
| 38. | 53/5 | మెట్ట | | 3-36 |
| 39. | 53/6 | మెట్ట | | 0-27 |
| 40. | 54 | మెట్ట | బల్లెం పండుదొర S/o. మల్లుదొర | 7-00 |
| | | | బల్లెం గంగన్నదొర S/o. సంకురుదొర | |



| | | | | |
|---|---|---|---|---|
| | | | బల్లెం పెంటన్నదొర S/o. చెల్లన్నదొర | |
| | | | బల్లెం అబ్బాయిదొర S/o. రామన్నదొర | |
| 41. | 57 | మెట్ట | కరనాసుల బాబ్జి, సీతారామాంజనేయులు, | 13-48 |
| | | | పుష్పరాజు, S/o. సుబ్బారావు | |
| | | | తన్ను సత్యాజిరావు S/o. సుఅన్న | |
| 42. | 61 | మెట్ట | కరనాసుల బాబ్జి, సీతారామాంజనేయులు | 5-98 |
| | | | పుష్పరాజు, S/o. సుబ్బారావు | |
| 43. | 64 | మెట్ట | కుంజం పార్వతి W/o. బాబురావుదొర | 15-84 |
| | | | బల్లెం పెంటన్నదొర S/o. చెల్లన్నదొర | |
| | | | బల్లెం బుచ్చన్నదొర S/o. చెల్లన్నదొర | |
| 44. | 66/1 | మెట్ట | బడెసీతమ్మ W/o. | 3-08 |
| 45. | 69/1 | మెట్ట | కుంజం గంగరాజుదొర S/o. నరసన్నదొర | 7-66 |
| | | | కుంజం లక్ష్మి W/o. రాజన్నదొర | |
| 46. | 69/2 | మెట్ట | కుంజం లక్ష్మి W/o. రాజన్నదొర | 0-40 |
| 47. | 70/1 | మెట్ట | కుంజం వీరాస్వామిదొర S/o. పండుదొర | 4-45 |
| | | | కుంజం బాబురావుదొర S/o. బాలుదొర | |
| | | | కుంజం కృష్ణవేణి W/o. రమన | |
| 48. | 74/2 | మెట్ట | బల్లెం పెంటన్నదొర, బుచ్చన్నదొర | 2-68 |
| | | | S/o. చెల్లన్నదొర | |
| | | | కుంజం పార్వతి W/o. బాబురావుదొర | |
| 49. | 74/3 | మెట్ట | గుల్ల వీర్రాజు S/o. | 0-28 |
| 50. | 74/3 | మెట్ట | గుల్ల వీర్రాజు S/o. | 2-68 |
| 51. | 75/1 | మెట్ట | కుంజం రాజన్నదొర S/o. రామన్నదొర | 0-51 |
| 52. | 75/2 | మెట్ట | సారపు సింగరయ్యదొర S/o. రాజన్నదొర | 4-12 |
| 53. | 75/3 | మెట్ట | కుంజం రాజన్నదొర S/o. పండుదొర | 0-40 |
| 54. | 76/2 | మెట్ట | సారపు నరసన్నదొర S/o. పోతురాజుదొర | 3-47 |

| | | | | |
|---|---|---|---|---|
| | | | సారపు నరసన్నదొర S/o. అబ్బాయిదొర | |
| 55. | 76/3 | మెట్ట | సారపు రామన్నదొర S/o. లచ్చన్నదొర | 2-84 |
| 56. | 77/3 | మెట్ట | సారపు చినపోతురాజుదొర, సింగరయ్యదొర S/o. రాజన్నదొర | 3-49 |
| 57. | 78/1 | మెట్ట | చపాని సత్యనారాయణ S/o. సీతారామయ్య | 1-02 |
| 58. | 78/2 | మెట్ట | చపాని సత్యనారాయణ S/o. సీతారామయ్య రౌతు రామారావు S/o. పైడియ్య | 5-84 |
| 59. | 80/1 | మెట్ట | పరడ ఎర్రయ్యదొర, రామన్నదొర బాపన్నదొర, గంగన్నదొర S/o. తమ్మన్నదొర | 4-16 |
| 60. | 80/3 | మెట్ట | సారపు చినపోతురాజు, సింగరయ్యదొర S/o. రాజన్నదొర | 0-98 |
| 61. | 81 | మెట్ట | కుంజం రాజన్నదొర S/o. పండుదొర | 6-44 |
| 62. | 82 | మెట్ట | బొరగ సూరన్నదొర S/o. చిన్నాలుదొర | 2-32 |
| 63. | 84/1 | మెట్ట | కుంజం బాలుదొర S/o. పండుదొర | 2-43 |
| | | | మొత్తం ఎక./సెం | **226.26** |



## పట్టిక - 2
## సూరంపాలెం ప్రాజెక్టు కోసం కొత్తాడ గ్రామంలో భూమిని కోల్పోయిన రైతులు

| క్రమ సంఖ్య | సర్వే నెం. | సొంతదారు/అనుభవదారు పేరు | విస్తీర్ణం ఎక./సెం. |
|---|---|---|---|
| 1. | 12/2ఎ | ఏక శ్రీరాములు, S/o. పొట్టిదొర | 2.54 |
| 2. | 12/2బి | ఏక పొట్టిదొర S/o. | 0.96 |
| 3. | 16/2 | కుంజం గంగన్నదొర, S/o. జగ్గన్నదొర | 2.46 |
| 4. | 16/3 | కుంజం బుల్లమ్మ, S/o. కామన్నదొర | 1.54 |
| 5. | 19/1 | కారం బాపన్నదొర | 0.63 |
| 6. | 12/2 | మాడి పాపారావు, S/o. పెంటన్నదొర | 1.66 |
| 7. | 43 | కుంజం చిన్నాలదొర | 0.95 |
| 8. | 45/1 | కుంజం చిన్నాలదొర | 1.77 |
| 9. | 45/2, 86/2, 179/8ఎ | కుంజం ముసలయ్యదొర | 7.46 |
| 10. | 45/3 | కుంజం పొట్టిదొర, S/o. రామన్నదొర | 2.61 |
| 11. | 47/2బి,104/2 | మిరియాల రాజమ్మ, S/o. వీరాస్వామిదొర | 4.66 |
| 12. | 87 | కలవల సుబ్బరాజు, S/o. అప్పాలస్వామి | 1.34 |
| 13. | 88/2ఎ, 3ఎ, 3సి, 3ఇ, 3ఎఫ్ 31, 104/1సి | సారపు బద్రమ్మదొర, S/o. సోమన్నదొర | 5.99 |
| 14. | 88/2సి, 3బి, 3ఎచ్,104/1ఎ | సారపు చెల్లన్నదొర, S/o. గంగన్నదొర | 13.15 |
| 15. | 89/2 | నానపు అప్పారావు | 1.27 |
| 16. | 89/3ఎ | కలుముల సూరన్నదొర, S/o. స్వామిదొర | 2.00 |
| 17. | 89/3బి | కలుముల వెంకన్నదొర, S/o. స్వామిదొర | 2.06 |
| 18. | 94 | కలవల నాగరాజు, S/o. గంగరాజు | 5.84 |

| | | | |
|---|---|---|---|
| 19. | 96/1ఎ | కలుముల బుచ్చమ్మ, W/o. స్వామిదొర | 2.43 |
| 20. | 96/1బిపి | కుంజం సూరమ్మ, W/o. గడ్డిదొర | 1.70 |
| 21. | 96/2ఎ | బీమన వెంకటేశ్వరరావు, S/o. టాటరావు | 4.83 |
| 22. | 96/2బి | బీమన పెదబాపిరాజు, S/o. సూరన్న | 0.99 |
| 23. | 96/2సి | బీమన బాపిరాజు | 0.94 |
| 24. | 97/2 | కలుముల బాపన్నదొర, | 2.03 |
| 25. | 97/3ఎ,24 | సారపు బాపనమ్మ, W/o. స్వామిదొర | 0.24 |
| 26. | 97/3బి, 3డి | కరపు నరసమ్మ, W/o. బాపిరాజు | 1.22 |
| 27. | 97/3సి | సారపు బాపన్నదొర, S/o. చిన్నాలదొర | 0.32 |
| 28. | 102/2 | కరం చెల్లాయమ్మ | 1.11 |
| 29. | 103/1 | కరం బాపన్నదొర, S/o. చిన్నాలదొర | 0.23 |
| 30. | 103/2,181/3 | సారపు బాలుదొర, S/o. చిన్నాలదొర | 0.57 |
| 31. | 104/4 | మాదారపు సూర్యరావు, S/o. పాపయ్య | 0.68 |
| 32. | 108/1,179/డి | కుంజం వెంకన్నదొర, S/o. బుచ్చన్నదొర | 0.89 |
| 33. | 108/3 179/1సి | కోసు బుచ్చమ్మ, W/o. స్వామిదొర | 0.87 |
| 34. | 108/4,179/1బి | కరపు బాపానమ్మ, W/o. తమ్మన్నదొర | 0.99 |
| 35. | 178/1బి, 3బి, 3ఇ,4ఎ, 4ఎఫ్ | మడకం కన్నమ్మ, W/o. సూర్యనారాయన | 2.57 |
| 36. | 178/1సి, 3ఎ, 3సి, 4బి, 4డి, 3ఎఫ్ | మడకం కన్నమ్మ, W/o. అబద్దం | 0.86 |
| 37. | 178/3డి, 4సి, 4ఇ, 5ఎ | చవలం వెంకన్నదొర, S/o. కామన్నదొర | 0.54 |
| 38. | 179/2, 6సి | శీర్షం నాగన్నదొర, S/o. చిన్నాలదొర | 1.47 |



| | | | |
|---|---|---|---|
| 39. | 179/3, 4, 7 | కారం కన్నమ్మ, W/o. అమ్మన్నదొర | 2.22 |
| 40. | 179/6బి | కుంజం బాలకృష్ణ, | 1.09 |
| 41. | 181/1బి | సారపు చంటియ్యదొర, S/o. స్వామిదొర | 0.95 |
| 42. | 181/1సి | సారపు తమ్మన్నదొర | 1.38 |
| 43. | 181/1ఇ, 191/1 | సారపు చినబాపన్నదొర, S/o. బాలుదొర | 4.42 |
| 44. | 181/1ఎఫ్ | సారపు పోతురాజుదొర, S/o. కన్నయ్యదొర | 1.43 |
| 45. | 181/1ఎ | సారపు పోతురాజు, S/o. చిన్నాలదొర | 1.78 |
| 46. | 183/2 | మడకం పార్వతమ్మ, W/o. వీరాస్వామి | 2.80 |
| 47. | 185/2 | మడకం అర్జున్న, S/o. | 3.33 |
| 48. | 192 | కారం సుబ్బన్నదొర | 2.98 |
| 49. | 183/2 185/2 | తోర్లపాటి చంద్రమ్మ, W/o. భీముడు | 9.23 |
| 50. | 195/2ఎ | ఆనం శ్రీను, S/o. సత్యనారాయణ | 2.32 |
| 51. | 108/2 179/1ఎ 181/1ఎ | సారపు చెల్లాయమ్మ, W/o. బాలుదొర | 1.82 |
| | | **మొత్తం ఎక. సెంట్లు** | **132.92** |

## పట్టిక - 2ఎ

### సూరంపాలెం ప్రాజెక్టు కోసం సూరంపాలెం గ్రామంలో భూమిని కోల్పోయిన రైతులు

| క్రమ సంఖ్య | సొంతదారు/అనుభవదారు పేరు | సర్వే నెం. | విస్తీర్ణం ఎక./సెం. |
|---|---|---|---|
| 1. | కారం బాలదొర, S/o. బాపిరాజు | 14/2,15/2 47/1, 40/2ఎ | 2.52 |
| 2. | సారపు రామన్నదొర, S/o. బొర్రన్నదొర | 15/1బి | 2.37 |
| 3. | మడకం పెదనరసన్నదొర, S/o. బాలుదొర | 15/3ఎ | 1.09 |
| 4. | మడకం చిన నరసన్నదొర, S/o. బాలుదొర | 15/3ఎ | 1.08 |
| 5. | కుంజం బాలుదొర, S/o. పండుదొర | 16/1ఎ | 2.60 |
| 6. | కుంజం రాజన్నదొర, S/o. గంగన్నదొర | 17/1 | 8.03 |
| 7. | సారపు నాగన్నదొర, S/o. బాపన్నదొర | 18/2 | 2.54 |
| 8. | సారపు గంగన్నదొర, S/o. బాపన్నదొర | 18/2 | 2.54 |
| 9. | సారపు చిన్నాలుదొర. S/o. బాపన్నదొర | 18/2 | 2.54 |
| 10. | కారం స్వామిదొర, S/o. బొర్రన్నదొర | 19 | 7.62 |
| 11. | కొనసం గీతమ్మ, D/o. చింతాకులమ్మ | 35/2ఎ | 0.37 |
| 12. | కారం బొర్రన్నదొర, S/o. జగ్గన్నదొర | 47/3ఎ | 0.02 |
| 13. | సారపు బాపిరాజు, S/o. సోమన్నదొర | 42 | 4.85 |
| 14. | సారపు జియన్నదొర, S/o. గంగన్నదొర | 44/1 | 2.95 |
| 15. | భూముల ముసలమ్మ, D/o. చిన్నమ్మి | 44/2 | 1.23 |
| 16. | చోడి బాపన్నదొర, S/o. బాపన్నదొర | 49/1ఎ | 1.26.5 |
| 17. | చోడి నాగన్నదొర, S/o. బాపన్నదొర | 49/1ఎ | 1.26.5 |
| 18. | ఇతరులు | | 39.41 |
| | **మొత్తం** | | **81.76** |



## పట్టిక - 2 బి

### సూరంపాలెం ప్రాజెక్టు కోసం చిన్నగార్లపాడు గ్రామంలో భూమిని కోల్పోయిన రైతులు

| క్రమ సంఖ్య | సొంతదారు/అనుభవదారు పేరు | సర్వే నెం. | విస్తీర్ణం ఎక./సెం. |
|---|---|---|---|
| 1. | కుంజం మంగమ్మ, W/o. మరిడియ్య | 7/2బి, 37/2బి | 4.17 |
| 2. | కోసి రగుపతి, S/o. కామన్నదొర | 12/2బి, 12/3బి 12/4బి | 2.79 |
| 3. | దంతులూరి అప్పల నరసమ్మ, W/o. కొండరాజు | 13/1ఎ, 13/2 | 0.43 |
| 4. | కారం లింగన్నదొర, S/o. తమ్మన్నదొర | 25/6బి,35/7బి 41/2బి,41/4బి 42/3బి, 42/5బి 51/2ఎ | 7.14 |
| 5. | కారం స్వామిదొర, S/o. సింగనయ్యదొర | 41/3బి | 0.20 |
| 6. | దబ్బకోట ఈశ్వరమ్మ, W/o. నూకరాజు | 37/1ఎ2, 37/1ఎ3, 37/1బి2 | 0.920 |
| 7. | నేతల ఇంగరయ్య, S/o. బోదప్పన్న | 41/5ఎ, 42/8బి | 1.89 |
| | **మొత్తం** | | **19.20** |

## పట్టిక - 3
## సూర్పపాలెం ప్రాజెక్టు కోసం చోడివీధి గ్రామంలో ఇళ్ళను కోల్పోయిన గిరిజనులు

| క్రమ సంఖ్య | కుటుంబపెద్ద పేరు | భర్త/తండ్రి పేరు | కులము |
|---|---|---|---|
| 01. | చోడి నరసయ్య | నరసన్నదొర | కోయ |
| 02. | చోడి బాపమమ్మ | రామారావు | ,, |
| 03. | చోడి నూకలమ్మ | పండుదొర | ,, |
| 04. | బల్లెం సీతమ్మ | గంగన్నదొర | ,, |
| 05. | సారపు చిన బుల్లెమ్మ | కన్నప్పదొర | ,, |
| 06. | సారపు పెద బుల్లెమ్మ | చంటియ్యదొర | ,, |
| 07. | మడకం కండమ్మ | చెల్లన్నదొర | ,, |
| 08. | చోడి పొట్టమ్మ | చెల్లన్నదొర | ,, |
| 09. | సారపు గంగాభవాని | కామన్నదొర | ,, |
| 10. | సారపు బోదమ్మ | చెల్లన్నదొర | ,, |
| 11. | చోడి లక్ష్మి | నూకన్నదొర | ,, |
| 12. | చోడి బాపన్నదొర | D/o. పండుదొర | ,, |
| 13. | సారపు వెంకటలక్ష్మి | పోతురాజుదొర | ,, |
| 14. | చోడి నూకలమ్మ | తమ్మన్నదొర | ,, |
| 15. | మడకం పండుదొర | బుల్లిదొర | ,, |
| 16. | చోడి వీరాయమ్మ | నూకన్నదొర | ,, |
| 17. | చోడి బుల్లియమ్మ | అబ్బులుదొర | ,, |
| 18. | మడకం సోమలమ్మ | పోతురాజుదొర | ,, |
| 19. | మడకం పాపాయమ్మ | చెల్లన్నదొర | ,, |
| 20. | చుందం బోరమ్మ | చిన తమ్మన్నదొర | ,, |
| 21. | కారం బుల్లిదొర | సుబ్బన్నదొర | ,, |
| 22. | మిర్తివాడ బాలాజి | వెంకన్న | ,, |
| 23. | చోడి భూదేవి | వెంకన్నదొర | ,, |
| 24. | చోడి నాగమని | కన్నయ్యదొర | ,, |
| 25. | చోడి సత్యవతి | D/o. పాపన్నదొర | ,, |
| 26. | చోడి కుమారి | బాపన్నదొర | ,, |
| 27. | చోడి బాబురావు | తమ్మన్నదొర | ,, |
| 28. | మడకం సూరమ్మ | వెంకన్న | ,, |
| 29. | సారపు బాబురావు | కామన్నదొర | ,, |
| 30. | సారపు నూకరాజుదొర | కన్నబ్బదొర | ,, |

## పట్టిక - 4

### సూరెంపాలెం ప్రాజెక్టుకోసం టేకులవీధి గ్రామంలో ఇళ్ళను కోల్పోయిన గిరిజనులు

| క్రమ సంఖ్య | కుటుంబపెద్ద పేరు | భర్త/తండ్రి పేరు | కులము |
|---|---|---|---|
| 01. | సారపు నూకాలమ్మ | చినపోతురాజుదొర | కోయ |
| 02. | సారపు క్రిష్ణవేణి | అబ్బాయిదొర | ,, |
| 03. | సారపు బాపన్నదొర | వీరన్నదొర | ,, |
| 04. | సారపు లక్ష్మి | వెంకన్నదొర | ,, |
| 05. | సారపు లక్ష్మి | పొట్టిదొర | ,, |
| 06. | మడకం సోమలమ్మ | రాజన్నదొర | ,, |
| 07. | కోటం లక్ష్మి | సూరన్నదొర | ,, |
| 08. | మడకం రాజన్నదొర | బుల్లిదొర | ,, |
| 09. | కుంజం ఆదిలక్ష్మి | లక్ష్మన్నదొర | ,, |
| 10. | కుంజం బాలుదొర | చెల్లన్నదొర | ,, |
| 11. | కారం మని | బుల్లిదొర | ,, |
| 12. | సారపు సత్యకుమారి | వెంకట కృష్ణదొర | ,, |
| 13. | సారపు బాపన్నదొర | వెంకన్నదొర | ,, |
| 14. | చుందం బాపన్నదొర | మంగన్నదొర | ,, |
| 15. | సారపు నుకాలమ్మ | వెంకన్నదొర | ,, |
| 16. | సారపు లక్ష్మి | కామన్నదొర | ,, |
| 17. | కుంజం బాపన్నదొర | చెల్లన్నదొర | ,, |
| 18. | కారం బుచ్చమ్మ | రాజన్నదొర | ,, |
| 19. | సారపు మణి | బాపన్నదొర | ,, |
| 20. | కుంజం సావిత్రి | జోగిదొర | ,, |



## పట్టిక - 5

### సూరెంపాలెం ప్రాజెక్టుకోసం ప్రభుత్వం రైతులనుండి స్వాధీనం చేసుకున్న భూమి మరియు ప్రాజెక్టులో ముంపునకు గురైన ఇళ్ళ విస్తీర్ణం వివరాలు

| క్రమ సంఖ్య | గ్రామం పేరు | రైతుల సంఖ్య | స్వాధీన పరచుకున్న భూమి | మునిగిపోయే ఇళ్లు | ప్రభావితమయ్యే కుటుంబాలు | స్వాధీన పరచుకున్న కుటుంబాలు |
|---|---|---|---|---|---|---|
| 01. | దోనెలపల్లి | 52 | ఎసి 226.26 | 50 | 62 | ఎసి 2.20 |
| 02. | కోత్తాడ | 51 | ఎసి 132.92 | 61 | 67 | ఎసి 1.97 |
| 03. | సూరంపాలెం | 53 | ఎసి 81.76 | 0 | 0 | - |
| 04. | చిన గార్లపాడు | 7 | ఎసి 18.14 | 0 | 0 | - |
| | మొత్తం | 163 | ఎసి 461.08 | 111 | 129 | ఎసి 4.17 |

## పట్టిక - 6

### సూరెంపాలెం ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలలో మిగిలి ఉన్న భూమి వివరాలు

| క్రమ సంఖ్య | గ్రామం పేరు | గ్రామం మొత్తం రైతుల సంఖ్య | భూ విస్తీర్ణం | | | స్వాధీనపరచుకున్న మిగులు భూమి | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | పట్ట | పొరంబోకు | మొత్తం | పట్ట | పొరంబోకు | మొత్తం |
| 01. | దోనెలపల్లి | 83 | 577.20 | 469.63 | 1046.83 | 350.94 | 360.92 | 711.86 |
| 02. | కోత్తాడ | 168 | 1618.00 | 789.51 | 2407.30 | 1484.87 | 687.1 | 2171.97 |
| 03. | సూరంపాలెం | 159 | 734.90 | 459.71 | 1194.58 | 653.1 | 438.72 | 1091.82 |
| 04. | చినగార్లపాడు | 52 | 386.60 | 215.01 | 601.59 | 368.45 | 209.9 | 578.35 |
| 05. | ఎర్రంపాలెం | 24 | 2 36.70 | 185.16 | 421.84 | 236.68 | 185.16 | 421.84 |
| | మొత్తం | 486 | 3553.4 | 2119.02 | 5672.14 | 3094.04 | 1881.8 | 4975.84 |

## పట్టిక - 7

### ప్రభుత్వం నుండి భూమికి బదులు భూమిని పొందిన గిరిజనుల సంఖ్య వివరాలు

Statements showing the particulars of assigned land already made to the Land Loosers who were affected in land acquisition for construction of Surampalem reservoir scheme in Gangavaram Mandal (Agency).

| క్రమ సంఖ్య | గ్రామం పేరు | భూమి కోల్పోయినవారు | భూమి ఇచ్చిన కేసుల సంఖ్య | విస్తీర్ణం ఎక. సెంట్లు | మిగిలిన కేసులు | కేటాయించిన భూమి | | | రిమార్కు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | గ్రామం | క్రమ సంఖ్య | విస్తీర్ణం ఎక. సెంట్లు | |
| 1. | దోనెలపల్లి | 52 | 21 | 43.47 | 31 | దోనెలపలల్లి | 8/2 | 53.37 | తుప్పలు నరికి నేలను చదును చేయటం |
| 2. | కొత్తాడ | 51 | 0 | 0 | 51 | పోతందొర | 1 | 50 | |
| 3. | సూరంపాలెం | 14 | 0 | 0 | 39 | చింగర్లపాడు | 7/1 | 105 | |
| 4. | సూరంపాలెం (కెనాల్) | 39 | 0 | 0 | 39 | సూరం పాలెం | 4 | 25 | |
| 5. | చినగార్లపాడు (కెనాల్) | 7 | 0 | 0 | 7 | కొత్తాడ | 168/2 | 88 | |
| | | | | | | గంగవరం | 203 | 45 | |
| | | | | | | నేలదోనెల పాడు | .2/3 | 8.43 | |
| | | | | | | | .2/11 | 3.80 | |
| | | | | | | | .8/3 | 1.51 | |
| | | | | | | | 25 | 4.87 | |
| | | | | | | | 31 | 9.28 | |
| | **మొత్తం** | **163** | **21** | **43.47** | **142** | | | **405.81** | |



## పట్టిక - 8

### ఏజన్సీ గంగవరంమండలంలో సూరంపాలెం నిర్వాసితులకు పంపిణీ చేయడంకోసం ప్రభుత్వానికి లభ్యమయ్యే భూమి వివరాలు

| క్రమ సంఖ్య | గ్రామం పేరు | క్రమ సంఖ్య | విస్తీర్ణం |
|---|---|---|---|
| 1. | దోనెలపల్లి | 8/2 | 53.37 |
| 2. | పోతందొరపాలెం | 1 | 50.00 |
| 3. | చినగార్లపాడు | 7/1 | 105.00 |
| 4. | సూరంపాలెం | 4 | 25.00 |
| 5. | కొత్తాడ | 168/2 | 88.00 |
| 6. | గంగవరం | 203 | 45.00 |
| 7. | నేలదోనెలపాడు | 2/3, 8/11, 8/3, 25, 31 | 39.44 |
| | **మొత్తం** | | **405.81** |

పై పట్టికల ద్వారా గిరిజనుల ఏ విధంగా తమ సాగు భూమిని, ఇళ్ళను కోల్పోయారో మనకు తెలిసింది. ఈ గిరిజన గ్రామాలలోనే ప్రభుత్వం ఆధీనంలో ఇంకా 405.81 ఎకరాల భూమి ఉన్నట్లు పట్టిక- 8 ద్వారా మనకు స్పష్టంగా తెలుస్తుంది. కాబట్టి రెవెన్యూ అధికారులు ఆ భూమిని వెంటనే ప్రాజెక్టు వల్ల భూమిని కోల్పోయిన గిరిజన రైతులకు పంచి ఇవ్వవచ్చును.

## పట్టిక - 9
### చినగార్లపాడు వద్ద ఇళ్ళ స్థలాలు పొందిన కొత్తాడ గ్రామస్థుల జాబిత

| క్రమ సంఖ్య | పట్టాదారు పేరు |
|---|---|
| 1. | మిరియాల రాజమ్మ, W/o. వీరాస్వామి |
| 2. | కారం బాపన్నదొర, S/o. చిన్నాలదొర |
| 3. | కుంజం కన్నయ్యదొర, S/o. కామన్నదొర |
| 4. | కుంజం చిన వెంకన్నదొర, S/o. పండుదొర |
| 5. | కుంజం బాపన్నదొర, S/o. కృష్ణారావు |
| 6. | సారపు రాజన్నదొర, S/o. సోమన్నదొర |
| 7. | కారం వెంకన్నదొర, S/o. దూలిదొర |
| 8. | కారం చిన బాపన్నదొర, S/o. బాపన్నదొర |
| 9. | కులుమల వెంకన్నదొర, S/o. స్వామిదొర |
| 10. | మరపం పండమ్మ, W/o. భీమన్నదొర |
| 11 | చెదలం కామన్నదొర, S/o. బుచ్చన్నదొర |
| 12. | మడకం బుచ్చమ్మ, D/o. బుచ్చన్నదొర |
| 13. | కారం చెల్లమ్మదొర, S/o. కన్నయ్యదొర |
| 14. | కుంజం ముసలయ్యదొర, S/o. బుచ్చన్నదొర |
| 15. | కుంజం రామన్నదొర, S/o. పండుదొర |
| 16. | కలుమల సుబ్బన్నదొర, S/o. నాగన్నదొర |
| 17. | కుంజం వెంకన్నదొర, S/o. బుచ్చన్నదొర |
| 18. | సారపు చెల్లన్నదొర, S/o. స్వామిదొర |
| 19. | పొడుగు పోతురాజు, S/o. వెంకటస్వామి |
| 20. | మడకం పార్వతమ్మ, W/o. వీరాస్వామి |
| 21. | కలుమల బుల్లిదొర, S/o. సుబ్బన్నదొర |
| 22. | కలుమల పెదబాపిరాజు, S/o. సుబ్బన్నదొర |



| | |
|---|---|
| 23. | కాలవ చెంతమ్మ, W/o. సుబ్బారావు |
| 24. | కుంజం చిన్నాలదొర, S/o. బాపన్నదొర |
| 25. | సారపు బలగందొర, S/o. సోమన్నదొర |
| 26. | కలుమల ధర్మయ్య, W/o. బాలుదొర |
| 27. | కలుమల సూరన్నదొర, S/o. సుబ్బన్నదొర |
| 28. | కలుమల బాపన్నదొర, S/o. స్వామిదొర |
| 29. | సారపు తమ్మన్నదొర, S/o. చిన్నాలదొర |
| 30. | కారం సూరన్నదొర, S/o. చిన్నాలదొర |
| 31. | కారం చిన్నాలదొర, S/o. చెల్లన్నదొర |
| 32. | సారపు మల్లుదొర, S/o. చిన్నయ్యదొర |
| 33. | కుంజం ముసలయ్యదొర, S/o. కామన్నదొర |
| 34. | కారం సుబ్బన్నదొర, S/o. కన్నయ్యదొర |
| 35. | మడకం బుల్లిదొర, S/o. రాజన్నదొర |
| 36. | శీరం నరసమ్మ, W/o. నాగన్నదొర |
| 37. | కారం వెంకన్నదొర, S/o. చిన్నాలదొర |
| 38. | కుంజం పండుదొర, S/o. కామన్నదొర |
| 39. | కారం చెల్లమ్మదొర, S/o. చిన్నాలదొర |
| 40. | సారపు పోతన్నదొర, S/o. కన్నయ్యదొర |
| 41. | కుంజం నాగన్నదొర, S/o. గంగన్నదొర |
| 42. | కారం కాముదమ్మ, W/o. సత్యనారాయణదొర |
| 43. | కారం నరసన్నదొర, S/o. చిన్నాలదొర |
| 44. | సారపు చెల్లాయమ్మ, W/o. బాలుదొర |
| 45. | కొతం అబ్బయ్యదొర, S/o. స్వామిదొర |
| 46. | సారపు చంటియ్య, S/o. స్వామిదొర |
| 47. | కుంజం బాలదొర, S/o. ముసలయ్యదొర |

| | |
|---|---|
| 48. | సారపు వెంకన్నదొర, S/o. చిన్నాలదొర |
| 49. | సారపు బాలుదొర, S/o. స్వామిదొర |
| 50. | భీమ విజయ, W/o. వెంకటేశ్వరరావు |
| 51. | సి హెచ్. చిట్టెమ్మ, W/o. అబ్బాయిదొర |
| 52. | సారపు బుల్లియమ్మ, W/o. రామకృష్ణదొర |
| 53. | సారపు సోమలమ్మ, W/o. బాపన్నదొర |
| 54. | సారపు చంటియ్య, S/o. చిన్నాలదొర |
| 55. | సారపు చెల్లమ్మ, W/o. దూలిదొర |
| 56. | మలగల గంగమ్మ, W/o. వెంకటేశ్వరులు |
| 57. | కారం బేబి, W/o. చిన్నాలదొర |
| 58. | కారం లక్ష్మి, W/o. పోతన్నదొర |
| 59. | భీమన రామాయమ్మ, W/o. పెదబాపిరాజు |
| 60. | మాడరపు వెంకాయమ్మ, W/o. సూర్యారావు |
| 61. | కాలుమల బాపానమ్మ, W/o. సూరన్నదొర |
| 62. | గొర్రపు సరోజిని, W/o. సదానందరావు |
| 63. | సారపు వరలక్ష్మి, W/o. హరనాదరావు |
| 64. | పొడుగు ఎరకమ్మ, W/o. వెంకన్న |
| 65. | శీరసం రామాయమ్మ, W/o. నాగన్నదొర |
| 66. | సిహెచ్ సింగారమ్మ, W/o. వెంకన్నదొర |
| 67. | సిహెచ్ బోదమ్మ, W/o. శంకరుడిదొర |
| 68. | సిహెచ్ మంగాయమ్మ, W/o. కృష్ణదొర |
| 69. | కుంజం చెల్లాయమ్మ, W/o. వెంటేశ్వరులుదొర |
| 70. | కలుమల కుమారి, W/o. వెంకన్నదొర |
| 71. | సారపు వెంకటలక్ష్మి, W/o. చినరాజన్నదొర |
| 72. | మడకం అర్జున, W/o. కామన్నదొర |
| 73. | సారపు సుబ్బాయమ్మ, W/o. నాగన్నదొర |



| | |
|---|---|
| 74. | సారపు బుల్లియమ్మా, W/o. కొండయ్యదొర |
| 75. | సారపు నాగమణి, W/o. బాపన్నదొర |
| 76. | సారపు రామాయమ్మ, W/o. బాలుదొర |
| 77. | సారపు బాపానమ్మ, W/o. కన్నయ్యదొర |
| 78. | సారపు చిన్నాలమ్మ, W/o. చిన్నబాపన్నదొర |
| 79. | మడకం బాలమ్మ, W/o. రామన్నదొర |
| 80. | సారపు వెంకటలక్ష్మి, W/o. శ్రీను |
| 81. | కారం బాలదొర, S/o. చిన్నాలదొర |
| 82. | సారపు నూకాలమ్మ, W/o. పోతురాజు |
| 83. | కారం గంగమ్మ, W/o. చిన్నాలదొర |
| 84. | జర్రిపోతుల లక్ష్మి, W/o. సత్యనారాయణ |
| 85. | బి.హెచ్. బేబి, W/o. వెంకన్న |
| 86. | బి.హెచ్. లక్ష్మి, W/o. అబ్బయ్యదొర |
| 87. | బుద్దిగ లక్ష్మి, W/o. లక్ష్మి |
| 88. | బుద్దిగ సూర్యవతి, W/o. సత్యనారాయణ |
| 89. | తుర్లపాటి అప్పలకొండ, W/o. సింహాచలం |
| 90. | బంది సుధ, W/o. కోటేశ్వరరావు |
| 91. | టి. సింహాచలం, W/o. అప్పలరాజు |
| 92. | ఆనెం దుర్గ, W/o. శ్రీను |
| 93. | జె. సత్యవతి, W/o. సన్యాసిరావు |
| 94. | దాసరి సరోజిని, W/o. వసంతరావు |
| 95. | తొట్ట సింహాచలం, W/o. వెంకటేశ్వరులు |
| 96. | బుద్దిగ శకుంతల, W/o. వెంకటేశ్వరరావు |
| 97. | కలవల లక్ష్మి, W/o. నాగరాజు |
| 98. | నానపు రామాయమ్మ, W/o. అప్పారావు |
| 99. | కలవల లక్ష్మి, W/o. అప్పారావు |

## పట్టిక - 10
## చినగార్లపాడు వద్ద ఇళ్ళ స్థలాలు పొందిన చోడివీధి, టేకులవీధి గ్రామస్థుల జాబితా

| క్రమ సంఖ్య | పట్టాదారు పేరు |
|---|---|
| 1. | చుందం రామాయమ్మ, W/o. రామన్నదొర |
| 2. | చుందం లక్ష్మి, W/o. లచ్చన్న |
| 3. | చుందం బాపన్నదొర, W/o. పండుదొర |
| 4. | చుందం దుర్గాలమ్మ, W/o. సామిదొర |
| 5. | చోడి సోమలమ్మ, W/o. నరసన్నదొర |
| 6. | కారం సూరాయమ్మ, W/o. అబ్బాయిదొర |
| 7. | కారం లక్ష్మి, W/o. లేట్ చిన్నాలదొర |
| 8. | చోడి రామన్నదొర, S/o. పండుదొర |
| 9. | సారపు పాపాయమ్మ, W/o. లేట్ పాపయ్య |
| 10. | చోడి చిన్నాలమ్మ, W/o. అబ్బులుదొర |
| 11. | కుంజం లక్ష్మి, W/o. గోపాలందొర |
| 12. | కుంజం బుర్రమ్మ, W/o.. నరసన్నదొర |
| 13. | శీర్షం వెంకటలక్ష్మి, W/o. బాపిరాజుదొర |
| 14. | కుంజం బుల్లెమ్మ, W/o. ఎల్. కామన్నదొర |
| 15. | కుంజం లక్ష్మి, W/o. అబ్బాయిదొర |
| 16. | కుంజం సూరమ్మ, W/o. సూరన్నదొర |
| 17. | కారం బాలమ్మ, W/o. సుబ్బన్నదొర |
| 18. | కుంజం రాజులమ్మ, W/o. నరసన్నదొర |
| 19. | కుంజం వెంకటలక్ష్మి, W/o. గంగన్నదొర |
| 20. | కారం ఆదియమ్మ, W/o. బుచ్చెన్నదొర |
| 21. | మడకం లక్ష్మి, W/o. గంగరాజుదొర |
| 22. | కారం పోతమ్మ, W/o. దూలిదొర |



| క్రమ సంఖ్య | పట్టాదారు పేరు |
|---|---|
| 23. | మడకం వీరాయమ్మ, W/o. అనుమన్నదొర |
| 24. | తొడియం బుచ్చెన్నదొర, S/o. గంగన్నదొర |
| 25. | కారం బాపానమ్మ, W/o. సూరన్నదొర |
| 26. | కారం బుల్లియమ్మ, W/o. చిన్నాలదొర |
| 27. | కారం రాఘవ, W/o. బుల్లిదొర |
| 28. | చోడి చింతాలమ్మ, W/o. బుల్లిదొర |
| 29. | కుంజం పండమ్మ, W/o. జోగిదొర |
| 30. | కారం వెంకటలక్ష్మి, W/o. వెంకన్నదొర |
| 31. | కారం లక్ష్మి, W/o. సుబ్బన్నదొర |
| 32. | కారం సుబ్బాయమ్మ, W/o. రామారావుదొర |
| 33. | కారం గంగమ్మ, W/o. స్వామిదొర |
| 34. | కారం బుల్లియమ్మ, W/o. అగ్గిదొర |
| 35. | కారం జోగమ్మ, W/o. పాపన్నదొర |
| 36. | కారం రాజమ్మ, W/o. బాపన్నదొర |
| 37. | కుంజం పోతురాజు, S/o. చిన్నాలదొర |
| 38. | సారపు ఆదియమ్మ, W/o. పోతురాజు |
| 39. | సారపు బాపానమ్మ, W/o. బాలుదొర |
| 40. | కుంజం నాగమణి, W/o. రాజన్నదొర |
| 41. | చుందం చెల్లాయమ్మ, W/o. అప్పారావుదొర |
| 42. | శీర్షం మంగమణి, W/o. బుల్లిదొర |
| 43. | కారం బుల్లెమ్మ, W/o. రాజన్నదొర |
| 44. | సారపు అక్కాయమ్మ, W/o. బాపన్నదొర |
| 45. | సారపు ముత్యాలదొర, S/o. పండుదొర |

| క్రమ సంఖ్య | పట్టాదారు పేరు |
|---|---|
| 46. | కోసు చెల్లాయమ్మ, W/o. రామన్నదొర |
| 47. | సారపు గన్నెమ్మ, W/o. చెల్లన్నదొర |
| 48. | చోడు బాపనమ్మ, W/o. పండుదొర |
| 49. | సారపు లక్ష్మి, W/o. బాపన్నదొర |
| 50. | సారపు చిన్నాలమ్మ, W/o. చిన్నాలదొర |
| 51. | కారం నాగమణి, W/o. పరమేష్దొర |
| 52. | మడి బుల్లియమ్మ, W/o. పాపారావుదొర |
| 53. | కుంజం ఎరకన్నదొర, W/o. పండుదొర |
| 54. | చోడి లక్ష్మి, W/o. బాపన్నదొర |
| 55. | సారపు గంగమ్మ, W/o. బుల్లిదొర |
| 56. | సారపు వెంకటలక్ష్మి, W/o. బుల్లిదొర |
| 57. | సారపు గంగ, W/o. గంగారావుదొర |
| 58. | ఏక బాపానమ్మ, W/o. శ్రీరామదొర |
| 59. | చుందం వీరమ్మ, W/o. కామన్నదొర |
| 60. | చుందం లక్ష్మి, W/o. బాపన్నదొర |
| 61. | చుందం సింగారమ్మ, W/o. సూరన్నదొర |
| 62. | వేదుల్లి కంటమ్మ, W/o. అబ్బులు |
| 63. | సారపు బుల్లియమ్మ, W/o. గంగన్నదొర |
| 64. | సారపు చెల్లాయమ్మ, W/o. వెంకన్నదొర |
| 65. | సారపు బాపానమ్మ, W/o. బాలుదొర |
| 66. | బూమల బుల్లియమ్మ, W/o. రాంబాబుదొర |
| 67. | సారపు బుల్లియమ్మ, W/o. శ్రీరామదొర |



పైపట్టికల ద్వారా కొత్తాడ, టేకులవీధి, చోడివీధి మరియు దోనెలపల్లి గ్రామాల గిరిజనుల 5 సెంట్లు చొప్పున ప్రభుత్వం నుండి ఇళ్ళ స్థలాలు పొందారు. ఈ స్థలాల్లో ప్రభుత్వం వారికి పక్కా ఇళ్ళు నిర్మించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. దోనెలపల్లి గ్రామస్థులు కొండలంపాలెం వద్ద ఏర్పాటు చేసిన పునరావాస గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన నివేశన స్థలంలో తమ శ్రమదానంతో మరియు భూముల నష్టపరిహారం క్రింద ప్రభుత్వం ఇచ్చిన డబ్బునుకూడా వెచ్చించి ఇళ్ళను నిర్మించుకున్నారు.

చినగార్లపాడు వద్ద ఇళ్ళ స్థలాలు పొందిన కొత్తాడ, టేకులవీధి, చోడెవీధి, గ్రామాల గిరిజనుల అక్కడ ఇళ్ళ నిర్మాణం పూర్తిగా జరక్కపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఈ పునరావాస గ్రామంలో రోడ్లు తదితర కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం కుంటి నడక నడుస్తున్నది. వీరికి ఆ గృహాలలో కనీస సదుపాయాలతో నివసించే రోజు ఎప్పుడొస్తుందో ఎదురు చూద్దాం.

**పట్టిక – 11**

**ఇళ్ళ స్థలాలు పొందిన దోనెలపల్లి గ్రామస్థుల జాబితా**

| క్రమ సంఖ్య | పట్టాదారు పేరు |
|---|---|
| 1. | కుంజం పోసమ్మ, W/o. వెంకటేశ్వరులుదొర |
| 2. | నాడిపుడి రామాయమ్మ, W/o. రాములు |
| 3. | దాసరి లక్ష్మి, W/o. రవి |
| 4. | దాసరి రాజమ్మ, W/o. సింహాచలందొర |
| 5. | దాసరి రాజమ్మ, W/o. చంటిదొర |
| 6. | దాసరి చిట్టెమ్మ, W/o. అప్పారావుదొర |
| 7. | వెంట పేరయ్య, W/o. ఇమ్మానియలి |
| 8. | సాపాని పద్మావతి, W/o. సత్యనారాయణ |
| 9. | నార్ల సుబ్బలక్ష్మి, W/o. శివయ్య |
| 10. | నార్ల వీర రాఘవయ్య, W/o. ఆది నారాయణ |

| | |
|---|---|
| 11. | గుర్రల చెక్కమ్మ, W/o. అప్పారావు |
| 12. | గాడల బద్రమ్మ, W/o.  రామన్న |
| 13. | గుల్ల పారమ్మ, W/o. కనకం |
| 14. | పెదకాపు నరసమ్మ, W/o. అప్పారావుదొర |
| 15. | పెదకాపు సత్యవతి, W/o. కృష్ణదొర |
| 16. | పెదకాపు పార్వతి, W/o. చంద్రరావుదొర |
| 17. | దాసరి పార్వతి, W/o. చిన్న సింహాచలందొర |
| 18. | దాసరి లక్ష్మి, W/o. లక్ష్మన్నదొర |
| 19. | బొరగ చిట్టెమ్మ, W/o. పండుదొర |
| 20. | బొరగ లక్ష్మన్న, W/o. బాపన్నదొర |
| 21. | సారపు వీరాయమ్మ, W/o. అబ్బాయిదొర |
| 22. | సారపు రాములమ్మ, W/o. నరసన్నదొర |
| 23. | కుంజం సక్కుబాయి, W/o. వీరాస్వామి |
| 24. | కోసు లక్ష్మి, W/o. శ్రీను |
| 25. | కుంజం సూర్యకాంతం, W/o. బాలరాజుదొర |
| 26. | కుంజం పాపాయమ్మ, W/o. చిన్నాలదొర |
| 27. | తాను లక్ష్మి, W/o. కృష్ణ |
| 28. | కుంజం చెల్లన్నదొర, W/o. పండుదొర |
| 29. | కుంజం గంగమ్మ, W/o. కృష్ణదొర |
| 30. | సారపు సింగరయ్య, W/o. రాజన్నదొర |
| 31. | సారపు రాములమ్మ, W/o. పోతురాజుదొర |
| 32. | కుంజపు చిన్నాలమ్మ, W/o. చిన వెంకన్నదొర |
| 33. | కుంజం బాపానమ్మ, W/o. అబ్బాయిదొర |
| 34. | కుంజం బుల్లియమ్మ, W/o. సోమన్నదొర |



| | |
|---|---|
| 35. | కుంజం సీతమ్మ, W/o. చిన్నబాలుదొర |
| 36. | కంజం సూరమ్మ, W/o. సుబ్బన్నదొర |
| 37. | కుంజం రాజన్నదొర, W/o. పండుదొర |
| 38. | కుంజం పెద ఆదియమ్మ, W/o. రామన్నదొర |
| 39. | కుంజం చిన ఆదియమ్మ, W/o. తమ్మన్నదొర |
| 40. | కుంజం పార్వతి, W/o. బాబురావుదొర |
| 41. | కుంజం లక్ష్మి, W/o. దొంగబాబుదొర |
| 42. | బాలెం రామానమ్మ, W/o. పెంటన్నదొర |
| 43. | బాలెం పెంటమ్మ, W/o. బుచ్చన్నదొర |
| 44. | కుంజం రాములమ్మ, W/o. గంగన్నదొర |
| 45. | కుంజం కృష్ణవేణి, W/o. రామన్న |
| 46. | కుంజం వెంకటలక్ష్మి, W/o. వెంకటేశ్వరులుదొర |
| 47. | బాలెం రాములమ్మ, W/o. పండుదొర |
| 48. | బాలెం రామలక్ష్మి, W/o. బాలుదొర |
| 49. | బాలెం వెంకాయమ్మ,  W/o. గంగన్నదొర |
| 50. | కుంజం వెంకటలక్ష్మి, W/o. సత్యానారాయనదొర |
| 51. | కుంజం వీరాయమ్మ, W/o. శ్రీనివాసదొర |
| 52. | కుంజం కాంతం, W/o. అబ్బాయిదొర |
| 53. | సారపు బంగారం, W/o. కొండయ్యదొర |
| 54. | బాలెం ఆమదమ్మ, W/o. వెంకన్నదొర |
| 55. | కుంజం లక్ష్మి, W/o. నరసన్నదొర |
| 56. | కుంంజం లక్ష్మి, W/o. చిన్నాలదొర |

## సూరంపాలెం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం

### ఆర్. ఆర్ ప్యాకేజి అమలు తీరు

సూరంపాలెం ప్రాజెక్టువల్ల నిర్వాసితులైన గిరిజనులకుద్దేశించిన ఆర్.ఆర్. ప్యాకేజి పూర్తి స్థాయిలో సమగ్రంగా అమలు కాలేదని కాకినాడ రాజీవ్‌గాంధీ న్యాయ కళాశాల నిర్వహించిన సర్వేలో వెల్లడయ్యింది. ప్రాజెక్టువల్ల ప్రభావితమైన దోనెలపల్లి, కొత్తాడ, సూరంపాలెం, చినగార్లపాడు గ్రామాలలో రాజీవ్‌గాంధీ న్యాయ కళాశాల విద్యార్థుల 'శక్తి' స్వచ్ఛంద సంస్థ సహకారంతో విస్తృతంగా సర్వే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. త్రినాధ్ నేతృత్వంలో ఇరవైరెండు మంది విద్యార్థులు ఈ ప్రాజెక్టువల్ల నిర్వాసితులైన గిరిజనుల పునరావాసం కోసం ఉద్దేశించిన **రిసెటిల్‌మెంట్ & రిహాబిలిటేషన్** (ఆర్.ఆర్.ప్యాకేజి) ప్యాకేజి ప్రభుత్వం అమలు జరిపిన తీరును పరిశీలించారు.

### ఈ సర్వేలో విద్యార్థిబృందం కనుగొన్న సత్యాలు

1. దోనెలపల్లి, కొత్తాడ, సూరంపాలెం, చినగార్లపాడు గ్రామాలలో 163 మంది రైతుల నుండి సుమారు 461.08 ఎకరాలు వ్యవసాయభూమిని, 129 కుటుంబాలకు చెందిన ఇళ్ళను ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకుంది.
2. ఈ ప్రాజెక్టువల్ల సర్వస్వం పోగొట్టుకున్న వారంతా షెడ్యూలు ప్రాంతానికి చెందిన గిరిజనులే.
3. వీరిలో 'డి' ఫారం పట్టా కలవారికి ఎకరానికి పదివేల రూపాయల చొప్పున, జిరాయితీ భూమి కలవారికి ఎకరానికి 35 వేలరూపాయల చొప్పున కోల్పోయిన భూమికి నష్టపరిహారంగా చెల్లించటానికి ప్రభుత్వం నిర్ణయించింది.
4. నష్టపరిహారమొత్తాన్ని మరో 20% వరకు పెంచటానికి రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ వారికి అధికారం ఉన్న దృష్ట్యా 'డి' ఫారం పట్టాదారులకు ఎకరానికి రూ.12,000 చొప్పున, జిరాయితీ మరియు సెటిల్‌మెంట్ పట్టాదారులకు ఎకరానికి రూ.42,000 చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించవచ్చును.



కాని ఈ విధంగా చెల్లించినట్లు సర్వేలో ఎక్కడా వెల్లడికాలేదు.

5. కోల్పోయిన భూములలో ఫలవృక్షాలున్నట్లయితే వాటి నిమిత్తం నిర్వాసిత గిరిజనులకు ప్రత్యేక నష్టపరిహారం చెల్లించవలసి వుండగా ఆ విధంగా ప్రభుత్వం చెల్లించలేదని నిర్వాసితులు సర్వేలో వెల్లడించారు. కాలువల నిర్మాణం వల్ల భూమిని కోల్పోయిన వారికి కూడా పరిహారం చెల్లించలేదు.
6. భూమికి భూమిని కేటాయించటానికి ప్రభుత్వం హైకోర్టులో ఒప్పుకున్నప్పటికీ ఒక్క దోనెలపల్లి గ్రామంలో కేవలం 21 మంది రైతులకు మాత్రమే 43.47 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు చెప్పి ప్రభుత్వం 'డి' ఫారం పట్టాలు జారీ చేసింది. వీరిలోకూడా చాలామందికి ఆ భూమి ఎక్కడుందో రెవెన్యూ అధికారులు చూపించలేదు. మిగతా వారెవరికీ భూమికి బదులు భూమిని కేటాయించలేదు.
7. పోతందొరపాలెం, చినగార్లపాడు, సూరంపాలెం, కొత్తాడ, గంగవరం, నేలదోనెలపాడు గ్రామాలలో ప్రభుత్వం ఆధీనంలో 352.44 ఎకరాల భూమి ఉంది. ఈభూమిని ఈ ప్రాజెక్టువల్ల భూమిని కోల్పోయిన నిర్వాసితులకు అందచేయవచ్చును, కానీ ఆ విధంగా చేయలేదు.
8. కొత్తాడ గ్రామంలో నిర్వాసితులైన గిరిజనులకు చినగార్లపాడు వద్ద మొదటి దశలో 99 ఇళ్ళను 'కొత్తాడ పునరావాస కాలనీ' లో నిర్మించారు. కాని ఇందులో పదిహేను ఇళ్ళు మినహా మిగతా ఇళ్ళు పూర్తిగా నిర్మాణం కాలేదు. రెండవ దశలో మరో 67 ఇళ్ళను చోడివీధి, టేకులవీధి గ్రామస్థుల కోసం నిర్మించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ వీటి నిర్మాణం కూడా పూర్తిగా నోచుకోలేదు.

   ఈ గ్రామంలో ఇళ్ళ నిర్మాణ బాధ్యతను 'ప్రగతి' అనే స్వచ్ఛందసంస్థకు అప్పచెప్పి, ప్రభుత్వం ఈ సంస్థకు ఇంటికి రూ.50,000 చొప్పున చెల్లించినట్లు తెలిసింది. నిర్వాసితులు కూడా పదిహేనువేల రూపాయల నుండి 20,000వరకు తమ సొమ్మును వెచ్చించటమే కాకుండా తాముకూడా ఈ ఇళ్ళనిర్మాణ పనుల్లో పాలు పంచుకున్నారు. ఈ కాలనీలో రోడ్లు పూర్తిగా నిర్మించలేదు. మొత్తంమీద కాలనీ నివాసయోగ్యంగా లేదు.

ఎ) ఈ గ్రామస్థులకు స్థానభ్రంశం వల్ల చెల్లించవలసిన జీవనభృతిని చెల్లించిన దాఖలాలు సర్వేలో కనిపించలేదు. నెలకు కుటుంబానికి రూ.600 చొప్పున ఆరునెలల పాటు రూ.3,600 జీవనభృతికింద ప్రభుత్వం చెల్లించవలసి ఉంది.

బి) పశుపోషణ క్రింద ప్రతికుటుంబానికి నెలకు రూ.300 చొప్పున 6 నెలలకు రూ.1800లు చెల్లించవలసి వుండగా చెల్లించినట్లు దాఖలా సర్వేలో కనిపించలేదు.

సి) అలాగే రవాణాచార్జీల క్రింద కుటుంబానికి రూ.300 చొప్పున చెల్లించాల్సి ఉన్న రవాణాఅలవెన్సు చెల్లించినట్లు ఆధారాలు సర్వేలో గుర్తింపబడలేదు.

9. దోనెలపల్లిగ్రామం రిజర్వాయరులో పూర్తిగా మునిగిపోయింది, ఈ గ్రామస్థులందరికి కొండలంపాడు గ్రామం దగ్గర కొండల్లో పునరావాస గ్రామాన్ని నిర్మించారు. ఇక్కడ మొత్తం 59 మంది నిర్వాసితులకు 59 ఇళ్ళు నిర్మించారు. కమ్యూనిటీ భవనం, డిస్పెన్సరీ, రామాలయం నిర్మించారు. లబ్ధిదారులే తమ ఇళ్ళను ఇక్కడ నిర్మించుకుని నివాసయోగ్యంగా మలచుకున్నారు. స్కూలు భవనం కూడా ఈ గ్రామంలో నిర్మించారు. డిస్పెన్సరీ కేవలం ఒక గిరిజన కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌తో నిర్వహింపబడుతున్నది.

ఈ గ్రామంలో వారందర్నీ వేరే ప్రాంతంలో నిర్మించిన పునరావాస గ్రామానికి తరలించడం వల్ల 14 మంది గిరిజనులు మనోవ్యధతో మరణించినట్లు గ్రామస్థులు చెప్పారు.

ఈ పునరావాస గ్రామానికి చుట్టు ప్రక్కల గల ఏ గ్రామంతోనూ కలిపే విధంగా రోడ్డు నిర్మాణం జరగలేదు. ఈ గ్రామానికి 8 కి.మీ. దూరంలోగల రాజవరం గ్రామానికి వెంటనే రోడ్డు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు. ఈ గ్రామస్థులకు కూడా రవాణాఅలవెన్సు, జీవనభృతి, పశుపోషణ నగదులను ప్రభుత్వం చెల్లించినట్లు సర్వేలో వెల్లడి కాలేదు.

10. సూరంపాలెం గ్రామంలో గ్రామస్థులు తమ నివాసాలను పోగొట్టుకోన్నప్పటికీ 17 మంది గిరిజనులు తమ సాగు భూమిని ప్రాజెక్టుకోసం కోల్పోయారు. ఈ



గ్రామానికి చెందిన చోడి బాపన్నదొర, చోడి నాగన్న దొరలు రిజర్వాయరు మెయిన్ కాల్వ నిర్మాణంలో 5 ఎకరాల భూమిని కోల్పోయినప్పటికిని ప్రభుత్వ అధికారులు కేవలం 1.26.5 ఎకరాల భూమికే నష్టపరిహారం చెల్లించారు. ఈ గ్రామస్థులకు కూడా ప్రభుత్వం పక్కాఇళ్ళు నిర్మించి ఇస్తుంది అని చెప్పినప్పటికినీ ఈ నిర్ణయాన్ని ఇంతవరకూ అమలు చేయలేదు.

11. టేకులవీధి గ్రామానికి చెందిన నాలుగు గిరిజన కుటుంబాల భూమిని ప్రభుత్వం రిజర్వాయర్ కోసం సేకరించింది. వీరికి కూడా ప్యాకేజి సొమ్ము పూర్తిగా చెల్లించలేదు.

12. చోడివీధి గ్రామాలకు కూడా 'శక్తి' సంస్థ సహకారం వల్ల ప్రభుత్వం కొత్తాడ పునరావాస కాలనీలో 30 ఇళ్ళు నిర్మించి ఇవ్వటానికి ప్రభుత్వం సమ్మతించింది. నిర్మాణం ప్రారంభించినప్పటికీ పూర్తికాలేదు, సొంతంగా గ్రామస్థులు ఇళ్ళ నిర్మాణం చేపట్టినప్పటికినీ ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తాన్ని గిరిజనులకు ఇవ్వటానికి తాత్సారం చేస్తున్నది.

13. సూరంపాలెం భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఐ.టి.డి.ఏ. అధికారులు గిరిజన గ్రామసభల్లో చెప్తూ వచ్చారు. అదేవిధంగా కొత్తాడ పునరావాస కాలనీలో మొదట విడత నిర్మించిన గృహాల నిర్మాణాన్ని పూర్తిచేసి కనీస వసతులు కల్పిస్తామని కూడా చెప్పారు. భూమికి భూమి కోసం గంగవరం, లక్కొండ, చినగార్లపాడు, పెదగార్లపాడు, గొరగొమ్మి గ్రామాల్లో సుమారు 104 ఎకరాలు గుర్తించామని మూడు రోజుల్లో ఆభూమిని బాధితులకు అప్పగిస్తామని సూరంపాలెం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా ఐ.టి.డి.ఏ. అధికారులు ప్రకటించారు. కానీ ఇంతవరకు ఇది కార్యరూపం దాల్చలేదు.

## సిఫార్సులు

విద్యార్థుల బృందం నిర్వహించిన సర్వేలో కనుగొన్న సత్యాలను దృష్టిలో ఉంచుకుని రాజీవ్‌గాంధీ న్యాయకళాశాల రీసెర్చ్ సెల్ ఈ క్రింది చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నది.

1. ప్రభుత్వం నిర్వాసితుల కోసం అమలు జరిపే అర్.ఆర్. ప్యాకేజి నిర్వహణ నిమిత్తం ప్రతీ ప్రాజెక్టుకూ ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఆ ప్యాకేజి బాధ్యతను స్పష్టీకరించాలి మరియు ఆ ప్రత్యేక అధికారి నిర్వహణలో ప్యాకేజి అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.
2. వివిధ సాగునీటి ప్రాజెక్టులు, తదితర నిర్మాణాలు, పరిశ్రమలవల్ల భూమిని కోల్పోయిన నిర్వాసితులకు వివిధ అంశాల క్రింద అర్.ఆర్. ప్యాకేజిలో భాగంగా చెల్లించవలసిన నగదును నిర్వాసితుని బ్యాంకుఅక్కౌంట్‌లోనే నేరుగా జమచేయాలి.
3. ఆర్.అర్. ప్యాకేజి అమలు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు ఆ ప్రాంతంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, న్యాయకళాశాలల సహకారంతో సమీక్షించి ప్యాకేజి పూర్తి స్థాయిలో అమలు జరపడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి.
4. సూరంపాలెం ప్రాజెక్టు నిర్మాణం కోసం భూమిని కోల్పోయిన నిర్వాసితులకు ఏజన్సీ గంగవరం మండలంలో వివిధ గ్రామాలలో ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూమిని వెంటనే పంపిణీ చేయాలి.
5. గిరిజన ప్రాంతాల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం లేదా ఇతర అవసరాల కోసం ప్రభుత్వం భూమిని సేకరించిన అన్ని సందర్భాలలో ఆర్.ఆర్.ప్యాకేజి అక్కడ ఏ విధంగా అమలు జరిగిందనే విషయం పైన సర్వే తదితర అధ్యయనాలు చేసేందుకు కళాశాలల బృందాలకు ఐ.టి.డి.ఏ ఆర్థిక సహాయం అందించాలి.
6. సూరంపాలెం ప్రాజెక్టు నిర్వాసితులకోసం ప్రభుత్వం అమలు చేసిన ఆర్.ఆర్. ప్యాకేజి వివరాలను వెంటనే ప్రకటించాలి.
7. షెడ్యూల్డ్‌ప్రాంతంలో భూమినికోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం నామమాత్రంగా చెల్లిస్తున్న నష్టపరిహారాన్ని ఎకరానికి కనీసం మూడులక్షల రూపాయలకు పెంచాలి.



## భూపతిపాలెం నిర్వాసితులు గాంధీనగరం గ్రామస్తులతో జూన్ 2005లో ప్రాజెక్టు ఆఫీసర్ (గిరిజన సంక్షేమ) ఒప్పందం [5]

### మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఒప్పందపు అవగాహన)

తూర్పుగోదావరిజిల్లా రంపచోడవరం డివిజన్ ఏజన్సీ గిరిజనుల అభివృద్ధి నిమిత్తము. సాగునీటి సదుపాయము వంటి ప్రజోపయోగ కార్యక్రమములో భాగంగా గోదావరి ఉపనది అయిన సీతపల్లి వాగుపైన భూపతిపాలెం గ్రామము వద్ద జాలాసయం (రిజార్వాయర్)ను నిర్మించుటకుగాను ప్రభుత్వము నిర్ణయించినది. సదరు జలాశయము వలన ముంపుకు గురియగు నిర్వాసితులకు పునరావాస చర్యలలో భాగంగా ప్రభుత్వ ప్రతినిధియగు శ్రీ తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు వారికి మరియు గాంధీనగరం గిరిజన గ్రామస్థులకు మధ్య జరిగిన చర్యలలో భాగంగా చర్చలలో భాగంగా కుదిరిన ఒప్పందం ప్రకారము ది.06-2005న వ్రాయించుకొనిన ఒప్పందపు అవగాహన పత్రము.

### ఒప్పందము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరపున తూర్పుగోదావరి జిల్లాకలెక్టర్ వారియొక్క ప్రతినిధులు (ఒకటవపార్టీ) మరియు తూర్పుగోదావరిజిల్లా రంపచోడవరం మండలం గాంధీనగరం గిరిజన గ్రామస్థులకు (రెండవపార్టీ) మధ్య కుదిరిన ఒప్పందము ప్రకారము ఒకటవపార్టీ అగు శ్రీ తూర్పుగోదావరిజిల్లా కలెక్టరువారు మరియు వారి ప్రతినిధులు, భూపతిపాలెం రిజర్వాయర్ ముంపు నిర్వాసితులైన గాంధీనగరం గిరిజన గ్రామస్తులకు (రెండవపార్టీ) ఈ క్రింది విధమైన నష్టపరిహరములను, పునరావాస కార్యాక్రమములను నెరవేర్చుటకు అంగీకరించియున్నారు.

1. రిజర్వాయర్ ముంపులో పట్టా భూములను కోల్పోయిన గాంధీనగరం గిరిజన గ్రామస్తులకు, కోల్పోయిన భూమితోపాటు అదనంగా 2 ఎకరముల ప్రభుత్వభూమిని కేటాయించుటకు అంగీకరించడమైనది.
2. ముంపులో డి పట్టాభూమి పోయినవారికి మరియు భూమిలేని గాంధీనగరం గిరిజన గ్రామస్థులకు 2 ఎకరములు ప్రభుత్వభూమి కేటాయించుటకు అంగీకరించడమైనది.

3. రిజర్వాయర్ నిర్వాసితులలో వివాహితులందరికి 5సెంట్ల భూమి మరియు రూ.50,000/- విలువగల ఇల్లుప్రభుత్వం వారిచే మంజూరు చేయుటకు అంగీకరించడమైనది.
4. భవిష్యత్ అవసరాలకు ఎసెస్సెడ్‌వేస్ట్ (తరంకట్టిన గయ్యాళు) 50సెంట్లు భూమి గ్రామకంఠముగా కేటాయించుటకు అంగీకరించడమైనది.
5. రిజర్వాయర్ నిర్వాసితులలో పంటలను కోల్పోయినవారికి ఒక సంవత్సరమునకు ఒక ఎకరానికివచ్చు ఆదాయం నష్టపరిహారంగాఇచ్చుటకు అంగీకరించడమైనది.
6. ముంపునకు గురి అయిన ఫలసాయమగు వృక్షములలో ఒక్కొక్క చెట్టుకుగాను.

   మామిడి - ఎ కేటగిరీ రూ.695, బి కేటగిరీ రూ.556, సి కేటగిరీ రూ.420 చొప్పున

   జీడిమామిడి - ఎ కేటగిరీ రూ.250/-, బి కేటగిరీ రూ.216/-, సి కేటగిరీ రూ.162/- చొప్పున

   చింతచెట్టు - ఎ కేటగిరీ రూ.2825/-, బి కేటగిరీ రూ.2260/-, సి కేటగిరీ రూ.1695/- చొప్పున

   పనసచెట్టు - ఎ కేటగిరీ రూ.2595/-, బి కేటగిరీ రూ.2076/-, సి కేటగిరీ రూ.1557/- చొప్పున

   నేరేడుచెట్టు - ఎ కేటగిరీ రూ. 420/-, బి కేటగిరీ రూ.336/-, సి కేటగిరీ రూ.252/- చొప్పున

   సపోటాచెట్టు - ఎ కేటగిరీ రూ. , బి కేటగిరీ రూ.1239/-, సి కేటగిరీ రూ. 929/- చొప్పున

   కొబ్బరిచెట్టుకు రూ.250/- చొప్పున, కుంకుడు చెట్టుకు రూ.200/- చొప్పున, తాడిచెట్టుకు రూ.250/- చొప్పున, టేకు చెట్టుకు రూ. చొప్పున

   నిమ్మజాతులచెట్లకు రూ.304/- చొప్పున నష్టపరిహారంగా చెల్లించుటకు అంగీకరించడమైనది.

   కొండపోడులో సాగచేస్తున్న చెట్లకుగాను వ్యవసాయమునకుగాని ఎటువంటి నష్టపరిహారము చెల్లించబడదు.
7. సెక్యూరిటీగార్డు/ హోంగార్డు/ రిజర్వాయర్ ఖాళీలలోని నిర్వాసితులలో అర్హులైన



వారందరికి వారి అర్హతమేరకు ఉద్యోగములను ఇచ్చుటకు అంగీకరించడమైనది.

8. నిర్వాసితులలో పైవిధంగా ఉద్యోగం పొందనివారికి రాజీవ్ యువశక్తి/ ట్రైకార్/ ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. లేక ఏదైనా పథకంనుండి ఉపాధి కల్పించుటకు అంగీకరించడమైనది.
9. నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా ఇచ్చిన కాలనీలో స్కూలు మరియు గుడిని కట్టించుటకు నిర్ణయించడమైనది.
10. ముంపుకు గురియగు గిరిజన గ్రామప్రజలతో ఏర్పడిన కోపరేటివ్ సొసైటీ వారికి జలాశయములో చేపలు పట్టుకొను హక్కును కల్పించుటకు నిర్ణయించడమైనది.
11. నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా కట్టించిన కాలనీలకు, వారి కుటుంబమును మార్చుకొనుటకుగాను నిర్వాసితులలో ప్రతి గిరిజన కుటుంబానికి రవాణా ఖర్చుకుగాను రూ.2,000లను మరియు ఐ.టి.డి.ఎ ట్రాక్కు ద్వారా ఒకవైపు ప్రయాణ సౌకర్యం కల్పించుటకుగాను అంగీకరించడమైనది.
12. నిర్వాసితులలో ప్రతి గిరిజన కుటుంబమునకు ఉత్పాదక పి.వి.జి గ్రాంటు క్రింద రూ.6,000 ఇచ్చుటకు అంగీకరించడమైనది.
13. ముంపుకు గురియైన భూమికిగాను ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూమి అభివృద్ధిపరచి ఇచ్చుటకుగాని అంగీకరించడమైనది.
14. నిర్వాసితులైన ప్రతి గిరిజన కుటుంబమువారికి అంత్యోదయ అన్నయోజన కార్డు ఇచ్చుటకు అంగీకరించడమైనది.
15. నిర్వాసితులలో పశువుల ఉన్నవారికి పశుపోషణకుగాను రూ.1200 చెల్లించుటకు నిర్ణయించడమైనది.
16. నిర్వాసితులలో ప్రతి కుటుంబమునకు పొగరాని పొయ్యి కొరకు రూ.600 నిర్ణయించడమైనది.
17. నిర్వాసితులలో ప్రతి స్త్రీ యజమాని కుటుంబమునకు త్రిఫ్ట్ గ్రాంటుకుగాను రూ.1,000 చెల్లించుటకు నిర్ణయించడమైనది.
18. నిర్వాసితులలో అర్హులైనవారికి వృత్తిపరమైన శిక్షణ నిమిత్తము రూ.3,000 మంజూరు చేయుటకు నిర్ణయించడమైనది.

19. నిర్వాసితులలో ప్రతి మేజరు స్త్రీ మరియు పురుషులకు ఉత్పాదక గ్రాంటుగా రూ. 8,000 చెల్లించుటకు నిర్ణయించడమైనది.

20. రిజర్వాయర్ పనులలో పాల్గొనేటటువంటి గిరిజన కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం వేతనము చెల్లించుటకు అంగీకరించడమైనది.

అదే విధంగా రెండవ పార్టీ అయిన గాంధీనగరం గిరిజన గ్రామస్థులు రిజర్వాయర్ నిర్మాణం పనులకు ఎటువంటి ఆటంకములు కలిగించరాదనియూ, రిజర్వాయర్ పనులలోను మరియు పునరావాస చర్యలలోను ప్రభుత్వ యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించుటకుగాను నిర్ణయించడమైనది. పైన తెలిపిన పునరావాస కార్యక్రమములను శ్రీ జిల్లాకలెక్టర్‌వారి ప్రతినిధిగా ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఎ. వారు నిర్వహించుటకుగాను నిర్ణయించడమైనది. భూపతిపాలెం ప్రాజెక్టు నిర్మాణమునకు ముంపుకు గురియగు గిరిజన గ్రామముల యొక్క వినతుల నేపధ్యంలో గిరిజనులకు మరియు జిల్లాఅధికార యంత్రాంగమునకు వివిధ చర్చల అనంతరం, గిరిజన నిర్వాసితులు ఎదుర్కొను ప్రత్యేక పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని మరియు ఈ రిజర్వాయర్ నిర్మాణము ద్వారా గిరిజనులకు జరుగు లాభాలను గమనించి ఈ పునరావాస ప్యాకేజిలో కొన్ని అదనపు సదుపాయాలను కల్పించి పునరావాస ప్యాకేజిని జిల్లా యంత్రాంగము అమలు చేయుటకు నిర్ణయించినది. ఈ పునరావాస ప్యాకేజి భూపతిపాలెం రిజర్వాయర్ ముంపు గ్రామమయిన గాంధీనగరం గ్రామమునకు సంబంధించిన నిర్వాసితులకు మాత్రమే వర్తించును.

పై ఒప్పందం అంగీకారమును ఇరువురునూ తప్పరాదు.

| ఒకటవపార్టీ | రెండవపార్టీ |
|---|---|
| 1. శ్రీ జిల్లాకలెక్టర్‌గారి తరపున | గాంధీనగరం గిరిజన గ్రామస్థులు |
| జిల్లా జాయింట్ కలెక్టర్ | 1. తుర్రం జగ్గన్నదొర |
| తూర్పుగోదావరి, కాకినాడ. | 2. తుర్రం పాపారావు |
| 2. శ్రీ జిల్లాకలెక్టర్‌గారి ప్రతినిధి | మొత్తం 104గిరిజన గ్రామస్థులు |
| (పునరావాస ప్యాకేజి నిర్వాహణకు) | |
| సాల్మన్ ఆరోగ్యరాజ్ | |
| ప్రాజెక్టు ఆఫీసర్ (ఐ.టి.డి.ఎ.), | |
| రంపచోడవరం. | |



## నాగార్జునసాగర్ నిర్వాసితుల పాట్లు [6]

## పునరావాస గిరిజనులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

మఠంపల్లి, డిసెంబరు 11 (న్యూస్‌టుడే): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములను కోల్పోయి మఠంపల్లి మండలం గుర్రంబోడులో పునరావాసం ఏర్పరచుకున్న నిరుపేద గిరిజనులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లు వెంకటనర్సింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన గుర్రంబోడు లిఫ్టురైతులు తమసమస్యల పరిష్కారానికి చేపట్టిన పాదయాత్రను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. పునరావాస గిరిజనులకు ప్రభుత్వం సాగర్ ప్రాజెక్టులో స్థిరీకరించిన ఆయకట్టు భూమిని ఇవ్వాల్సిఉండగా నిరుపయోగమైన అటవీ భూములను కేటాయించిందని విమర్శించారు. మూడున్నర దశాబ్దాల పోరాట ఫలితంగా ఆయా బీడు భూములను సాగులోనికి తెచ్చేందుకు నిర్మించిన భారీ ఎత్తిపోతల పథకం నిర్వహణ పేదరైతులకు భారంగా మారిందన్నారు. రెండో సంవత్సరం పంట చేతికొచ్చే తరుణంలో విద్యుత్ బిల్లుల వ్యక్తం చేశారు. వేములూరి వాగునుంచివచ్చే నీరు లిఫ్టుకు సరిపోని కారణంగా మూడు సంవత్సరాలుగా ఎత్తిపోతల పథకం రైతులకు ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు. అయినా శ్లాబ్ సిస్టం పేరుతో రూ. 57 లక్షలు బకాయి చెల్లించాలని ట్రాన్స్‌కో అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈసమస్యను సీ.ఎం. దృష్టికి తీసుకెళ్లేందుకు సి.పి.ఎం. ఆధ్వర్యంలో రైతులతో కలెక్టరేట్‌కు పాదయాత్రను చేపట్టినట్లు తెలిపారు. రైతుసంఘం ప్రధాన కార్యదర్శి సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ సాగర్ ఆయకట్టులోనే ఉన్న గుర్రంబోడు భూములకు సాగునీటిని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. భారీ పరిశ్రమలకు వేలాది రూపాయలు సబ్సిడీ ఇస్తూ నిరుపేద గిరిజనులకు విద్యుత్తును ఉచితంగా ఇచ్చేందుకు ఎందుకు నిరాకరిస్తుందని ప్రశ్నించారు. ఈ లిఫ్టువలన సుమారు 700 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, సుమారు రూ. 5.40 లక్షలు వివిధ పన్నుల రూపేణా ప్రభుత్వానికి అదాయం వస్తుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ లిఫ్టునకు విద్యుత్ పునరుద్దరించి పంటలు పండించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత 40 రోజులుగా రిలే దీక్షలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు.

*– 12-12-2003, ఈనాడు*

పునరావాసం ఓ బృహత్తర కర్తవ్యం, పలుకోణాలనుండి పోలవరం. పుట.147.

పోలవరంమూలంగా నిర్వాసితులయ్యే వారిలో చాలా సముచితమైన రీతిలో పునరావాసం లభించేది కొద్దిమందికే. అత్యధికులు రోజుకూలీలుగా, వలసకార్మికులుగా దిగజారిపోతారు. అంతకుమించి ఇప్పుడున్నచోట ఆదివాసులు రాజ్యాంగపరమైన హక్కులను, ప్రత్యేక సదుపాయాలను అనుభవిస్తుంటారు. కొత్త ప్రదేశాలలో ఇకవారికవి లభించవు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, నిర్వాసితులైన ఆదివాసులకు ఎక్కడ పునరావాసం కల్పిస్తే ఆ ప్రాంతాలను రాజ్యాంగంలోని 5వ షెడ్యూలుకింద నోటిఫై చేయాలి. ఆ ప్రాంతంలోని ఇతర ప్రజల బాగుకోసం ఆదివాసులు, పేదలు తమ జీవితాలను, జీవనోపాధిని ఎందుకు త్యాగం చెయ్యాలి? ప్రాంతాలమధ్య నీటి అసమాన పంపిణీ ప్రాంతీయ అసమానతలకు, ఆర్థిక అసంతులనాలకు దారితీస్తుంది.

### మౌలిక సదుపాయాలు

పునరావాస కేంద్రాలలో జీవితం ఎక్కువగా అలవాటు పడగలిగేదిగా, సౌకర్యవంత మైనదిగా చేయడంకోసం ఆరోగ్యం, విద్య, నీటిసరఫరా, మార్కెట్టు, పారిశుధ్యం, సమాచార సంబంధాలు కమ్యూనికేషన్స్, కమ్యూనిటీపార్కు, పంచాయతీ ఆఫీసు మొదలైన వసతులన్నిటిని అందించాల్సి ఉంటుంది.

### టూరిజం

రిజర్వాయరు ఏర్పాటు తరువాత ఈ ప్రాంతాన్ని ఒక వినోద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చు. డామ్ స్థలానికి 5 కి.మీ. ఎగువన పాపికొండలు గోర్జ్ ఉంది. ప్రత్యేకించి అది సుందరమైన ప్రదేశం. దానిని ఒక వినోద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచవచ్చు.

### ఆదివాసులు వ్యక్తంచేసిన ఎంపికలు

తమ ప్రస్తుత నివాసాలకు దగ్గరగా పునరావాసాన్ని కోరుకోవడానికి సంబంధించి, ఆదివాసులు, ఆదివాసేతరులు ఇచ్చిన జవాబుల్లో గమనించదగినంత తేడాలున్నాయి. తమ ప్రస్తుత నివాసాలకు దగ్గరలో పునరావాసాన్ని కోరుకునేవారి నిష్పత్తి అందరిలోకి ఆదివాసులలోనే ఎక్కువ. ఈ విషయమై ఒక నిర్ణయానికిరానివారు మొత్తం బాధితులలో 31శాతం. కాగా అలాంటివారు ఆదివాసులలో 23.3 శాతం మాత్రమే.



ఆయకట్టు ప్రాంతంలో పునరావాసం కల్పించాల్సి ఉన్న స్థానిక కుటుంబాల సంఖ్య 32,258. 170 కుటుంబాలు ఒక గ్రామం ఏర్పాటుకు ఆచరణయోగ్యమే అనుకుంటే, ఆయకట్టు ప్రాంతంలో అలాంటి 160 పునరావాస గ్రామాలను ఏర్పరచడం అవసరం.

ఇప్పుడున్న పెద్ద గ్రామాలకు అదే జనసంఖ్య ఉండేవిధంగా పునరావాసం కల్పించేట్లయితే ఈ సంఖ్య తగ్గిపోవచ్చు. కొన్ని టౌన్‌షిప్పులను లేదా వృద్ధికేంద్రాలను అభివృద్ధిపరిచే ప్రణాళిక ఈ దిశగా చేపట్టే మరింత ప్రణాళికాబద్ధమైనది, వాంఛనీయమైనది కూడా అయిన చర్య. పునరావాస మండలంలోని స్థానిక పరిస్థితులు అనుమతించిన ప్రతిచోట వీటిని ఒక్కొక్కదానిని దాదాపు 5,000 జనాభాతో లేదా దాదాపు 1,700 కుటుంబాలతో అభివృద్ధి పరచవచ్చు. ఆయకట్టు ప్రాంతంలోపలే పునరావాస సంస్థ, అలాంటి 8 వృద్ధి కేంద్రాలను అభివృద్ధిపరచాలి. దీనివలన ఇక మిగిలే గ్రామాల సంఖ్య 72కు తగ్గుతుంది. ఆయకట్టు ప్రాంతంలోని పునరావాస మండలంలో 160కి బదులుగా మొత్తం 80 జనావాసాలే ఏర్పడతాయి.

అలాంటి టౌన్‌షిప్పులను లేదా వృద్ధికేంద్రాలను అభివృద్ధి పరచడంవలన ఉన్నత స్థాయికి చెందిన కమ్యూనిటీ సంస్థలను అక్కడ నెలకొల్పగలుగుతాం. కాబట్టి వాటి అభివృద్ధి వాంఛనీయం. అలాచేస్తే హైస్కూలు, ఆసుపత్రి, పశువుల ఆసుపత్రి, బాంకు, వినియోగదారుల సహకారసంస్థ, పోస్టాఫీసు, పోలీసుస్టేషను మొదలైన సంస్థలను అక్కడే ఏర్పాటుచేయవచ్చు. ఈ పథకం ప్రకారం ఒక్కొక్క వృద్ధికేంద్రాన్ని చుట్టి 9 గ్రామాలుంటాయి. వృద్ధి కేంద్రం కేంద్రస్థానంలో ఉండి చుట్టూఉండే గ్రామాలకు అందుబాటులో ఉండేట్టుగా ఉండాలి. ఇది దృష్టిలో ఉంచుకోవలసిన ఒక ముఖ్యమైన అంశం. పరిస్థితులు బాగా అనుకూలంగా ఉండినట్లయితే, ఈ వృద్ధికేంద్రాలలో కొన్నిటిని కాలేజీలు, మెరుగైన వైద్యసదుపాయాలు ఉండే పెద్ద పట్టణాలుగా అభివృద్ధి పరచవచ్చు. అది జరిగితే పునరావాస జనావాసాల మొత్తం సంఖ్య మరింతగా తగ్గిపోతుంది.

14,871 నిర్వాసిత కుటుంబాలను ఎగువ ప్రాంతంలో పునరావాసం కల్పించాల్సి ఉంది. ఒక ఫలదాయకమైన గ్రామానికి 170 కుటుంబాలు అన్న సూత్రాన్ని అన్వయించి, ఎగువ ప్రాంతంలో 87 జనావాసాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆయకట్టు ప్రాంతంలోపలెనే తగు ప్రదేశాలలో పెద్ద కేంద్రాలను లేదా టౌన్‌షిప్పులను

అభివృద్ధిపరిస్తే ఏర్పాటు చేయవలసిన గ్రామాలసంఖ్య తగ్గిపోతుంది. ఒక్కొక్కదానికి 5,000 జనాభాతో లేదా 1,700 కుటుంబాలతో అలాంటి 4 వృద్ధికేంద్రాలను లేదా టౌన్‌షిప్పులను ఏర్పరచవచ్చు. అలా జరిగితే ఎగువ ప్రాంతంలోని పునరావాస మండలంలో అన్నీ కలిపి దాదాపు 44 జనావాసాలు ఉంటాయి.

**నిర్ధారణలు**

ప్రాజెక్టు కింద ముంపుకు గురయ్యే ప్రాంతంలోని వ్యవసాయరంగానికి విస్పష్టమైన పనితీరు ఉంది. మొత్తం కుటుంబాలలో 56.2 శాతానికి మాత్రమే భూమి ఉంది. మొత్తం భూమిలో 2 శాతాన్ని మినహాయిస్తే మిగతా అంతా ప్రైవేటు భూమే. సాగునీటి వసతులు లేకపోవడంవలన వ్యవసాయం వెనుకబడి ఉంది. అందువలన మొత్తం పంట ప్రాంతం, నికరంగా పంటవేసే ప్రాంతం రెండూ సమానమే. వరిని సాగునీరులేని పంటగా పండిస్తారు. కాబట్టి దిగుబడి తక్కువ. అయితే పొగాకు, మిరప పంటలను ఆ ప్రాంతంలోని పెద్ద విస్తీర్ణంలో పండిస్తారు. అన్ని మండలాలలోను పంటదిగుబడులు చాలా తక్కువ. పొగాకు, మిరప పంటలను మినహాయిస్తే మిగతా అన్ని పంటలకు కలిపి ఎకరానికి ఉత్పత్తి విలువ రూ. 3,500 కంటే తక్కువే.

**❁ 700, 800 కుటుంబాలు ఒకే చోట టౌన్‌షిప్పులో ఏం పెట్టుకు తింటారు? నెలజీతాలు ముట్టేవాళ్ళు చెప్పే కబుర్లు ఇలాగే ఉంటాయి. వసతులు ఉంటే సరిపోతుందా? ఉపాధి మాటేమిటి? ఉపాధి సౌకర్యాలు చేతికొచ్చి కడుపునింపేది ఎప్పటికి? దూరంగా పునరావాసం కల్పిస్తే చేపలు ఎలా పట్టుకుంటారు?**



వనరులను పంచుకోవాల్సిందే, పి.శివరామకృష్ణ. పలుకోణాలనుండి పోలవరం. పుట.187.

అభివృద్ధి విధానాల దిశలనుగానీ వాటి బాగోగులనుగానీ నిర్ణయించడానికి న్యాయస్థానాలు తగిన వేదికలు కావని నర్మద, బాల్కో కేసుల్లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాని, ఆ అత్యున్నత న్యాయస్థానమే, మరోవంక, నదుల అనుసంధానానికై ప్రభుత్వాన్ని ఒప్పించడం ప్రారంభించింది. భారత రాష్ట్రపతీ దానికి అనుకూలమే. ప్రపంచ బాంకు సర్దార్ సరోవర్ ప్రాజెక్టు (ఎస్.ఎస్.పి.) నిర్మాణానికి నిధులనయితే నిలిపివేసిందిగానీ, ఇతర పెద్ద డామ్‌లపట్ల వ్యతిరేక వైఖరినేమీ తీసుకోలేదు. పైగా, భారతదేశంలో సరిపడినంత నీటి నిల్వ సామర్థ్యంలేదని అది పేర్కొంటోంది. తద్వారా నీటి నిల్వ నిర్మాణాలకు నిధులను అందించడానికి తాను సుముఖంగానే ఉన్నట్లు సంకేతాలు ఇస్తోంది.

నిల్వ నిర్మాణపు ఎత్తు ఎంత ఉండాలి? రాజకీయ పార్టీలలో లేదా పౌర సమాజంలో ఈ అంశంపై ఏకాభిప్రాయం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంకాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అయిదు లక్షల మందికిపైగా ప్రజలను నిర్వాసితులను చేసే సాగునీటి పథకాలను చేపడుతోంది. తెలంగాణ రాష్ట్రసమితి (టి.ఆర్.ఎస్.) పులిచింతల ప్రాజెక్టును వ్యతిరేకించింది. ప్రజలు నిర్వాసితులుకాని ఒక ప్రత్యామ్నాయాన్ని రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు టి. హనుమంతరావు సూచించారు. టి.ఆర్.ఎస్. తప్ప మరే ఇతర రాజకీయపార్టీ ఈ ఆలోచనను సమర్థించలేదు. గోదావరి ఐక్యవేదిక దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ముందుచూపు లేనిదిగా ఖండించింది. ఈ స్కీముమీద శాసన సభలో జరిగిన 18 రోజుల చర్చలో ఏ పార్టీకూడా వేదిక అభిప్రాయాన్ని సభదృష్టికి తేలేదు.

టి.హనుమంతరావు, పోలవరం డామ్‌కు ప్రత్యామ్నాయాలను తోసిపుచ్చారు. ప్రస్తుత ప్రాజెక్టు డిజైనునుండి తొలగించిన జలరవాణా సదుపాయంపట్ల ఆయన చాలా పట్టుదలతో ఉన్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు దివంగత కె. శ్రీరామక్రిష్ణయ్య పోలవరం డామ్‌కు వ్యతిరేకం. కనీసముంపుతో లిఫ్టు ఇరిగేషన్ ద్వారా కృష్ణా, గోదావరి జలాల అనుసంధానాన్ని ఆయన ప్రతిపాదించారు. కాని, ఎవరూ ఆయన దృక్పథంపై దృష్టి సారించలేదు. టి.ఆర్.ఎస్. డామ్‌కు వ్యతిరేకం. సి.పి.ఎం., మరో రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు ఎం.ధర్మారావు ప్రతిపాదించిన విధంగా డామ్ ఎత్తును తగ్గించాలంటోంది.

అన్ని పార్టీలూ ఇచ్ఛంపల్లితో సహా తెలంగాణలోని ప్రాజెక్టులను ముందుగా పూర్తి చేయాలన్న అభిప్రాయంతో ఉన్నాయి. 'ఇచ్ఛంపల్లి' పెద్ద సంఖ్యలో ఆదివాసులను నిర్వాసితులను చేస్తుంది. ఇచ్ఛంపల్లి, రాయభూపాలపట్నం డామ్‌లకు వ్యతిరేకంగా 1983లో బాబా ఆమ్టే డామ్‌వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవచ్చు.

నిర్వాసితులయ్యే వారిలో అత్యధికులు, తమ నివాసప్రాంతాలు మునిగిపోవడానికి సుముఖంగా లేరు. వారిలో వనరులున్నవారూ ఉన్నారు, లేనివారూ ఉన్నారు. వారంతా పోలవరండామ్‌ను సమర్థిస్తున్న, వ్యతిరేకిస్తున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారు. ఆదివాసులకు తప్ప మిగతా సామాజిక వర్గాలకు బయటి ప్రపంచం సుపరిచితమైనదే. ఆదివాసులు తమ నివాసప్రాంతాలను విడిచి ఎన్నడూ బయటి ప్రపంచంలోకి అడుగు పెట్టనివారు. కాబట్టి వారుఎక్కువగా భయభ్రాంతులవుతున్నారు. మారుమూల గ్రామాల కోయలను, కొండరెడ్లను కాలనీలలో స్థిరపడేట్టు చేయడానికి గత రెండు దశాబ్దాలుగా భద్రాచలం ఐ.టి.డి.ఎ. సతమతమవుతోంది. కోయలు అలాంటి మార్పులకు కొంత స్పందించారుకాని కొండరెడ్లు మాత్రం కొండలు దిగిరాలేదు.

పోలవరంఆయకట్టు ప్రాంతంలోని గ్రామాలు మార్క్సిస్టు/కమ్యూనిస్టు/మార్క్సిస్టు లెనినిస్టు గ్రూపులు, న్యూడెమోక్రసీ, ఏజెన్సీ ఆదివాసి సంఘాల ప్రాబల్యం కింద ఉన్నాయి. టి.డి.పి. డామ్‌ను వ్యతిరేకించడం లేదు. 205 డిసెంబరు 4న మేధా పాట్కర్ సమక్షంలో పోలవరం డామ్‌కు వ్యతిరేకంగా ఒక సమావేశం జరిగింది. ఏజెన్సీ గిరిజన సంఘం నాయకుడు ఇల్లా రామిరెడ్డి నిర్వాసిత సమస్య పై జరుగుతున్న పోరాటాలను ఇలా వివరించారు:

"వారు ఈ పోలవరం డామ్ కడుతున్నారు. తద్వారా, వారు ఆదివాసులను ఆదివాసేతరులను నాశనం చేస్తున్నారు. డామ్‌ను ఆపివేయాలి. వారు డామ్ కట్టడాన్ని మేం అనుమతించం. మేం దీనికేం చేయాలి? ప్రభుత్వం, డామ్ కట్టాలని గట్టి పట్టుదలతో ఉంది. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు లేకుండా అది జరిగిపోతుందని కూడా వారు మాకు చెబుతున్నారు. నిర్వాసితులంగా మారిన మాకిక ఎన్నటికీ ప్రయోజనం చేకూరదని తెలుసు. మేం అడుక్కుతినేవాళ్లం అవుతాం. గతంలో నిర్వాసితులైన వారి అనుభవమిది. అదే మాకూ ఎదురవుతుంది. మేం, మా ఇళ్లు వదిలిపోయేలా, వారి ప్రణాళికలను ఒప్పుకునేలా ప్రభుత్వం హింసను ప్రయోగిస్తుంది.



మమ్మల్ని కొడతారు, జైల్లోపెడతారు. రంపచోడవరంలోని భూపతిపాలెం రిజర్వాయరు వంటి చిన్నప్రాజెక్టుకు సైతం ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చక్కటి పునరావాస పథకం చూపిస్తుందని, అప్పుడూ వారికి చెప్పారు. ప్రజలను ఖైదు చేశారు. ఒప్పందాన్ని అంగీకరించాలని ఒత్తిడి చేశారు. తర్వాత ఈ ప్రజలు ఎలాంటి లబ్ధి పొందలేదు. ఇక్కడ (పోలవరం విషయంలో) కూడా మేం అసమ్మతిని ప్రదర్శిస్తే, వారు మా మీద తప్పుడు కేసులు మోపుతారు, మమల్ని జైల్లో వేస్తారు."

విద్యార్థులు/ఉద్యోగులువంటి కొన్ని రంగాలలో పలుకుబడి ఉన్న కొన్ని ఆదివాసి గ్రూపులున్నాయి. ఎన్.జి.ఓ.లు (స్వచ్ఛంద సంస్థలు) ఏం చెప్పుకున్నాగానీ, ఈ పార్టీల పంథాకు తలొగ్గాల్సిందే. పోలవరం చుట్టుపక్కల సూరంపాలెం, కొవ్వాడ, భూపతిపాలెం ముసురుమిల్లి మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల కింద నిర్వాసితులైన ఆదివాసుల పునరావాసం విషయంలో ఆవి జోక్యం చేసుకున్నాయి. అయినాగానీ, పునరావాస పురోగతి మాత్రం తీసికట్టుగానే ఉంది.

వాస్తవ పరిస్థితులు ఇంత గందరగోళంగా ఉండగా, జనబలంతో ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవాలనుకోవడం వట్టి ఆశే అవుతుంది. డామ్‌ను వ్యతిరేకిస్తున్నవారు అవలంబిస్తున్న పద్ధతులు: వ్యాజ్యాలు, పాదయాత్రలు, ధర్నాలు, ర్యాలీలు, మీడియా ద్వారాప్రభావాన్ని చూపడం. 15 మంది సభ్యుల ఆదివాసి సలహా మండలిలో (ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్-టి.ఎ.సి.) సి.పి.ఎం. సభ్యులిద్దరు డామ్‌ను వ్యతిరేకించారు. అయితే సి.పి.ఎం. 1995 నుంచి ఉభయగోదావరి జిల్లాల్లోనూ, ఖమ్మంలోనూ చురుగ్గా సాగుతున్న భూమి హక్కు పోరాటంలో ఆదివాసేతర రైతులకు మద్దతుగా ఆదివాసులతో భద్రాచలంలో ప్రదర్శనను నిర్వహించిందన్న విషయం మనం మర్చిపోకూడదు. (ది హిందూ ఆంగ్లదినపత్రిక, 3-3-1999)

పరీవాహక ప్రాంతంలోని ఆదివాసులు 50 శాతం కంటే తక్కువే. వారి సంఖ్య పాపికొండల చుట్టుపక్కల ఎక్కువ. కాని అన్ని గ్రూపులూ ఆదివాసులను అడ్డంపెట్టుకునే ప్రభుత్వంమీద గురిపెడుతున్నారు. గత కొద్ది సంవత్సరాల్లోని ముఖ్యపరిణామాల మూలంగా ఆదివాసేతరుల వలసల ఏర్పాటు ఊపందుకుంది. శబరి నదిమీద ఇటీవలే నిర్మించిన వంతెన ఫలితంగా టూరిజం, వలసలఏర్పాటు ఒక్కసారిగా పెరిగిపోయాయి.

భూపతిపాలెం రిజర్వాయరు ఆదివాసి ప్రాంతాలకు సాగునీటిని అందుబాటులోకి తెస్తుంది. అంతేకాదు, ఆదివాసి గ్రామాలనది ముంపుకు గురిచేస్తుంది కూడా. ఈ

ముంపుకు గురికాగల గ్రామాల ఆదివాసులు రిజర్వాయరును వ్యతిరేకించగా, లబ్ధి పొందే గ్రామాలు సానుకూలత వ్యక్తం చేశాయి. లబ్ధిదారులు ప్రత్యామ్నాయాలను పట్టించుకోలేదు. అలాగే, ముసురుమిల్లి రిజర్వాయరు ఆదివాసి గ్రామాలను ముంచివేసి ఆదివాసుల భూములకు సాగు నీరందిస్తుంది. పునరావాసం రాష్ట్రప్రభుత్వ బాధ్యతని ప్రాజక్టు లబ్ధిదారులు అంటారు. ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవడానికి పేరొందిన ఆదివాసులు సైతం. ఈ 'అభివృద్ధి' ప్రలోభానికిలోనై స్వార్ధపూరిత ధోరణులను వంటబట్టించుకుంటున్నారు. పోలవరం పరీవాహక ప్రాంతంలోకి చొచ్చుకువస్తున్న ఆదివాసేతరులకు మానవ ప్రకృతి సహజ వనరులను అప్పగిస్తూ, అక్కడి ఆదివాసులు క్రమక్రమంగా లోపలి ప్రాంతాలకు మళ్ళి పోతున్నారు. వారి దుస్థితి మహాభారతంలోని ఏకచక్రపురం గ్రామస్తుల గాథను గుర్తుచేస్తుంది. బకాసురుడనే రాక్షసుడు తన ఆహారం కోసం అందరిని చంపుతూ ఉండేవాడు. దాంతో ఆ గ్రామస్తులు రోజుకొక వ్యక్తిని ఒకబండినిండా ఆహారంతో పంపిస్తామని, ఆరాక్షసుడితో ఒప్పందం కుదుర్చుకుంటారు. అలాగే, ఆదివాసులు నిర్వాసితులయ్యేబదులు మనుగడ సాగించడానికి ఇష్టపడతారు.

ఆదివాసులు, ఆదివాసేతరులతో సహేతుకమైన పద్ధతిలో వనరులను పంచుకునేలా ఒప్పందం కుదుర్చుకుని, తమ సాంప్రదాయిక నివాస ప్రాంతపరిరక్షణకు సమైక్య పోరాటం సాగించడం అవసరం. ఆదివాసుల మద్దతుదారులు వారిని అందుకు తయారుచేయాలి. ముంపు, నిర్వాసితులను గావించడాలద్వారా తెచ్చే 'అభివృద్ధి'ని అడ్డుకోవడానికి అలాంటి వ్యూహమే శరణ్యం. దక్షిణ మహారాష్ట్రలో రైతులకు, భూమిలేని వారికి మధ్య అలాంటి న్యాయమైన జలవనరుల పంపిణీ జరిగింది. అందువల్లే వారు, మహారాష్ట్ర ప్రభుత్వంపై కొన్ని ప్రాంతాల్లో రిజర్వాయరు స్థలాన్ని మార్చేలా, మరికొన్ని చోట్ల ఎత్తులను తగ్గించేలా ఒత్తిడి తీసుకురాగలిగారు.

మన అవగాహనను, వనరుల పంపకం ద్వారా ఆచరణలోకి తెచ్చి మరింత సముచితమైనదిగా ఉండే భవితను కలసికట్టుగా రూపొందించుకొవడం మన ముందున్న సవాలు.

## 'పోలవరం' కింద మునిగిపోతున్న గ్రామాలు పశ్చిమగోదావరి



| క్ర.సం. | గ్రామ పంచాయతి | క్ర.సం. | రివెన్యూ గ్రామం | క్ర.సం. | ఊరు | నిర్వాసిత కుటుంబాలు | మొత్తం గిరిజన కుటుంబాలు | భూమిగల కుటుంబాలు | ఇండ్లస్థలాలకి ఇవ్వవలసిన భూమి | భూమికి భూమి చూపిసున్న | మండలం | రివెన్యూ సర్వేనెం. | ఎ.సెం. | ఏజన్సీ/ కాదు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | పైడిపాక | 1 | పైడిపాక | 1 | పైడిపాక | 433 | 0 | 0 | 32.00 | హుకుంపేట | గోపాలపురం | 637 | 32.00 | ఏజన్సీకాదు |
| 2 | చేగొండపల్లి | 2 | చేగొండపల్లి | 2 | చేగొండపల్లి | 224 | 224 | 224 | 298.08 | పోలవరం | పోలవరం | 304, 307 | 12.08 | ఏజన్సీ |
| | | | | | | | | | | ఎల్.ఎన్.డి.పేట | పోలవరం | 68,77,345 మొ॥ | 283.84 | ఏజన్సీ |
| | | | | | | | | | | | ప్రగడపల్లి | 94 | 2.16 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 298.08 | |
| | | 3 | సింగనపల్లి | 3 | సింగనపల్లి | 140 | 140 | 140 | 122.78 | పోలవరం | పోలవరం | 308 | 9.78 | ఏజన్సీ |
| | | | | | | | | | | ప్రగడపల్లి | పోలవరం | 94,13,88,109 మొ॥ | 113.00 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 122.78 | |
| 3 | మామిడిగొంది | 4 | పోలవరం | 4 | మామిడిగొంది | 115 | 115 | 115 | 127.42 | పోలవరం | పోలవరం | 324 | 11.42 | ఏజన్సీ |
| | | | | | | | | | | ప్రగడపల్లి | పోలవరం | 150,152/1,160 మొ॥ | 116.00 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 127.42 | |
| | | | | 5 | దేవరగొంది | 102 | 102 | 102 | 223.24 | పోలవరం | పోలవరం | 303 | 11.24 | ఏజన్సీ |
| | | | | | | | | | | ప్రగడపల్లి | పోలవరం | 68,70,181,235 మొ॥ | 198.84 | ఏజన్సీ |
| | | | | | | | | | | వింజరం | పోలవరం | 93,123 మొ॥ | 13.16 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 223.24 | |
| 4 | పోలవరం | | | 6 | రామయ్యపేట గ్రామంమాత్రమే | 511 | 0 | 0 | 46.53 | పట్టిసీమ (కాలనీ) | పోలవరం | 391,387,386 మొ॥ | 46.53 | ఏజన్సీకాదు |
| 5 | ఇటికలకోట | | | 7 | తోటగొంది గ్రామంమాత్రమే | 62 | 62 | 62 | 66.39 | పోలవరం | పోలవరం | 343 | 6.39 | ఏజన్సీ |
| | | | | | | | | | | వింజరం | పోలవరం | 93,123 మొ॥ | 46.67 | ఏజన్సీ |
| | | | | | | | | | | ప్రగడపల్లి | పోలవరం | 318,376 మొ॥ | 13.33 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 66.39 | |
| 6 | కొండ్రుకోట | 5 | కొండ్రుకోట | 8 | కొండ్రుకోట | 248 | 248 | 248 | 462.80 | ప్రగడపల్లి | పోలవరం | 67,269,229 మొ॥ | 90.89 | ఏజన్సీ |
| | | | | | | | | | | ఎల్.ఎన్.డి.పేట | పోలవరం | 485,68,94 మొ॥ | 104.26 | ఏజన్సీ |
| | | | | | | | | | | నాగంపాలెం | పోలవరం | 67,68,71 మొ॥ | 194.96 | ఏజన్సీ |
| | | | | | | | | | | దోరమామిడి | బుట్టాయగూడెం | 23/3,80/2,98 మొ॥ | 72.69 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 462.80 | |
| | | | | 9 | కొత్తమామిడిగొంది | 58 | 58 | 58 | 53.80 | దోరమామిడి | బుట్టాయగూడెం | 380,381,383 మొ॥ | 53.80 | ఏజన్సీ |
| | | | | 10 | మాదాపురం | 108 | 108 | 108 | 92.80 | దోరమామిడి | బుట్టాయగూడెం | 65,80,486,81 మొ॥ | 92.80 | ఏజన్సీ |
| | | | | 11 | తాళవరం | 237 | 237 | 237 | 186.70 | దోరమామిడి | బుట్టాయగూడెం | 616,78,487 మొ॥ | 102.33 | ఏజన్సీ |
| | | | | | | | | | | ఆర్.గనపవరం | బుట్టాయగూడెం | 293,150,292 మొ॥ | 84.37 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 186.70 | |

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 12 | గాజులగొంది | 112 | 112 | 112 | 86.20 | ఆర్.గనపవరం | బుట్టాయగూడెం | 481,447,400 మొ॥ | 86.20 | ఏజన్సీ |
| | | | | 13 | వాడపల్లి | 138 | 138 | 138 | 114.80 | ఆర్.గనపవరం | బుట్టాయగూడెం | 481,447,400 మొ॥ | 107.27 | ఏజన్సీ |
| | | | | | | | | | | కొవ్వాడ | బుట్టాయగూడెం | 29/2,30 మొ॥ | 7.53 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 114.80 | |
| | | | | 14 | ములగలగూడెం | 100 | 100 | 100 | 75.00 | కొవ్వాడ | బుట్టాయగూడెం | 29,39 మొ॥ | 9.34 | ఏజన్సీ |
| | | | | | | | | | | అంతర్వేదిగూడెం | బుట్టాయగూడెం | 214,776,840 మొ॥ | 65.66 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 75.00 | |
| | | | | 15 | కొత్తూరు | 226 | 0 | 0 | 22.60 | కరగపాడు | గోపాలపురం | 177/1 | 13.16 | ఏజన్సీకాదు |
| | | | | | | | | | | దొండపుడి | గోపాలపురం | 179 | 9.47 | ఏజన్సీకాదు |
| | | | | | | | | | | | | మొత్తం | 22.60 | |
| 7 | తూటిగుంట | 6 | తూటిగుంట | 16 | తూటిగుంట | 198 | 198 | 198 | 285.80 | అంతర్వేదిగూడెం | బుట్టాయగూడెం | 545,661,654 మొ॥ | 29.69 | ఏజన్సీ |
| | | | | | | | | | | బుట్టాయగూడెం | బుట్టాయగూడెం | 334,339,600 మొ॥ | 240.30 | ఏజన్సీ |
| | | | | | | | | | | కొరసవారిగూడెం | బుట్టాయగూడెం | 73 | 15.81 | ఏజన్సీ |
| | | | | 17 | పుడకలగొండి | 0 | 0 | 0 | 27.00 | కొరసవారిగూడెం | బుట్టాయగూడెం | 73,74 | 25.19 | ఏజన్సీ |
| | | | | | | | | | | మార్లగూడెం | బుట్టాయగూడెం | 25 | 1.81 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 27.00 | |
| | | | | 18 | ఎర్రవరం | 75 | 75 | 75 | 82.50 | కె.రాజమండ్రి | బుట్టాయగూడెం | 14,17,38 మొ॥ | 82.50 | ఏజన్సీ |
| | | | | 19 | పైడాకులమామిడి | 83 | 83 | 83 | 89.30 | కె.రాజమండ్రి | బుట్టాయగూడెం | 79,97,98 మొ॥ | 89.30 | ఏజన్సీ |
| | | | | 20 | పల్లపూరు | 38 | 38 | 38 | 28.80 | కె.రాజమండ్రి | బుట్టాయగూడెం | 136,170,191,194 మొ॥ | 28.80 | ఏజన్సీ |
| | | | | 21 | సారుగుడు | 41 | 41 | 41 | 37.10 | కె.రాజమండ్రి | బుట్టాయగూడెం | 227,228,332 మొ॥ | 24.51 | ఏజన్సీ |
| | | | | | | | | | | రాజనగరం | బుట్టాయగూడెం | 29,30,73 | 12.59 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 37.10 | |
| | | | | 22 | కమవరం | 0 | 0 | 0 | 35.00 | రాజనగరం | బుట్టాయగూడెం | 73,100 | 16.49 | ఏజన్సీ |
| | | | | | | | | | | జగ్గిశెట్టిగూడెం | బుట్టాయగూడెం | 85,66,44 మొ॥ | 18.51 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 35.00 | |
| 8 | కొరుటూరు | 7 | కొరుటూరు | 23 | కొరుటూరు | 143 | 143 | 143 | 199.30 | జగ్గిశెట్టిగూడెం | బుట్టాయగూడెం | 91,92,70 | 24.15 | ఏజన్సీ |
| | | | | | | | | | | బూసరాజుపల్లి | బుట్టాయగూడెం | 64,38 | 3.54 | ఏజన్సీ |
| | | | | | | | | | | పి.నారాయణపురం | జీలుగుమిల్లి | 10,11,13 మొ॥ | 171.61 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 199.30 | |
| | | 8 | టేకూరు | 24 | టేకూరు | 178 | 178 | 178 | 267.80 | పి.నారాయణపురం | జీలుగుమిల్లి | 10,11,13 మొ॥ | 267.80 | ఏజన్సీ |
| | | 9 | చీడూరు | 25 | చీడూరు | 103 | 103 | 103 | 156.30 | పి.నారాయణపురం | జీలుగుమిల్లి | 10,11,13 మొ॥ | 156.30 | ఏజన్సీ |
| | | 10 | శివగిరి | 26 | శివగిరి | 161 | 161 | 161 | 249.10 | ప్రగడపల్లి | పోలవరం | 149,93,88 మొ॥ | 166.92 | ఏజన్సీ |
| | | | | | | | | | | ఎల్.ఎన్.డి.పేట | పోలవరం | 355,354,446 మొ॥ | 82.18 | ఏజన్సీ |
| | | 11 | శిరివాక | 27 | శిరివాక | 82 | 82 | 82 | 78.20 | రాజంపాలెం | గోపాలపురం | 18,21,24,63,64 | 78.20 | ఏజన్సీ |
| | | | | 28 | తెల్లదిబ్బలు | 19 | 19 | 19 | 31.90 | పి.నారాయణపురం | జీలుగుమిల్లి | 10,11,13 మొ॥ | 31.90 | ఏజన్సీ |
| | | | | 29 | బొర్నగొంది | 0 | 0 | 0 | 40.00 | ఎల్.ఎన్.డి.పేట | పోలవరం | 42,25,23 మొ॥ | 36.68 | ఏజన్సీ |
| | | | | | | | | | | పోలవరం | పోలవరం | 4/2,6/1 | 3.32 | ఏజన్సీ |
| | | | | | | | | | | | | మొత్తం | 40.00 | |
| | | | | | మొత్తం | 3935 | 2765 | 2765 | 3619.24 | | | | | |

## స్టేట్‌మెంట్ "ఎ"

| క్ర. సం. | పని | అంచనా (లక్షలలో) | బాధ్యతగల అధికారి |
|---|---|---|---|
| 1. | ఇళ్ళ స్థలాలకు 12 ఎకరాల భూమి ఎకరం రూ. 2 లక్షలు | 24.00 | గ్రామీణ అభివృద్ధి అధికారి జంగారెడ్డిగూడెం (ఎల్.ఏ.ఒ) |
| 2. | అభివృద్ధి, ఇళ్ళస్థలం చదునుకు | 53.00 | సూపరింటెండెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్, ఏలూరు. |
| 3. | రూ.40,000/217 ఇళ్ళనిర్మాణం | 86.80 | నిర్వాసితులు-స్వచ్ఛంద సంస్థ |
| 4. | లోపల సిమెంటురోడ్ల నిర్మాణం | 50.00 | సూపరింటెండెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్, ఏలూరు. |
| 5. | గ్రామానికి రోడ్డు | 20.00 | సూపరింటెండెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్, ఏలూరు. |
| 6. | ప్రక్కన మురుగుకాలువలు | 41.00 | సూపరింటెండెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్, ఏలూరు. |
| 7. | మంచినీటి వసతికి చేతిబోర్లు-పంపులు | 25.00 | సూపరింటెండెంట్ ఇంజనీర్, గ్రామీణ నీటిసప్లయి, ఏలూరు |
| 8. | అన్ని గ్రామాలకు మురుగునీటి కాలువలు | 50.00 | సూపరింటెండెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్, ఏలూరు. |
| 9. | విద్యుచ్ఛక్తి (వీధులకు,ఇళ్ళకు) | 20.00 | సూపరింటెండెంట్, ట్రాన్స్‌కో, ఏలూరు. |
| 10. | పాఠశాల, అంగన్‌వాడి, గుడి, చర్చి | 65.00 | సూపరింటెండెంట్ ఇంజనీర్, వగైరాలకు పంచాయతీరాజ్ |
| 11. | కుటుంబానికి రూ.5000/- | 10.85 | గ్రామీణాధికారి రవాణాఛార్జీలు |
| 12. | పశువుల కొట్టానికి రూ.3000/- | 6.51 | |
| 13. | రోజు కూలి రూ.64/- | 190.00 | |
| 14. | నిర్వాసితులకు భూమి | 819.48 | |
| 15. | పరిపాలన, సర్వే, వగైరా ఖర్చులు | 87.69 | |
| | **మొత్తం** | **1549.33** | |

పరిపాలనాధికారి (పునరావాసం)
ఇందిరాసాగర్ ప్రాజెక్టు,
పశ్చిమ గోదావరి.

జిల్లాకలెక్టర్, అధ్యక్షుడు,
ప్రాజెక్టుస్థాయి పర్యవేక్షణ కమిటీ,
పశ్చిమ గోదావరి.



**II. ప్రాజెక్టుస్థాయి పునరావాస కమిటీ**

| | | | |
|---|---|---|---|
| i) | జాయింట్ కలెక్టర్ ప॥గో॥జిల్లా, ఏలూరు | : | అధ్యక్షుడు |
| ii) | కుమారి. చిరపు గీతాంజలి | : | నిర్వాసిత చేగొండపల్లి గ్రామ మహిళాప్రతినిధి |
| 2)ఎ) | శ్రీ.పూనెం సింగన్నదొర | : | నిర్వాసిత షెడ్యూల్డుతెగల ప్రతినిధి కొండ్రుకోట గ్రామం |
| బి) | శ్రీ.చిట్టి రంగారావు | : | నిర్వాసిత షెడ్యూల్డుకులాల ప్రతినిధి టేకూరుగ్రామం |
| 3) | ఫాదర్ మోసెస్ | : | స్వచ్ఛంద ప్రతినిధి, జిల్లా సోషల్ సర్వీస్ సెంటర్, పశ్చిమగోదావరి |
| 4) | శ్రీ.పి.నాగరాజు | : | బ్యాంక్ ప్రతినిధి |
| 5)ఎ) | శ్రీ.దండు వెంకటసత్యనారాయణ రాజు | : | బ్యాంక్ ప్రతినిధి |
| బి) | శ్రీ.తెల్లం సూర్యచంద్రం | : | పంచాయతీసంస్థల ప్రతినిధి అధ్యక్షుడు, తోటగొంది, ఇటికలకోట గ్రామం |
| సి) | శ్రీమతి బొరగాం రాజమణి | : | అధ్యక్షురాలు, మామిడిగొంది |
| డి) | శ్రీమతి ముచ్చిక గంగాదేవి | : | అధ్యక్షురాలు, చేగొండపల్లి |
| ఇ) | శ్రీమతి కుంచె వరలక్ష్మి | : | అధ్యక్షురాలు, పైడిపాక |
| ఎఫ్) | శ్రీ సాగినీడి సత్యనారాయణ | : | అధ్యక్షుడు, రామయ్యపేట |
| జి) | శ్రీ పూనెం శ్రీరామచంద్రమూర్తి | : | అధ్యక్షుడు, కొండ్రుకోట |
| హెచ్) | శ్రీ చితలాడ రామిరెడ్డి | : | అధ్యక్షుడు, తూటిగుంట |
| ఐ) | శ్రీమతి బుజారి సుబ్బలక్ష్మి | : | అధ్యక్షురాలు, కొరుటూరు |
| 6)ఎ) | శ్రీ మిడియం బాబూరావు | : | భద్రాచలం లోకసభ సభ్యుడు |
| బి) | శ్రీ తెల్లం బాలరాజు | : | పోలవరం శాసనసభ్యుడు |

**III. ప్రాజెక్టుస్థాయి పర్యవేక్షణ కమిటీ :**

| | | |
|---|---|---|
| 1. | జిల్లా కలెక్టర్, పశ్చిమగోదావరిజిల్లా | : అధ్యక్షుడు |
| 2. | జాయింట్ కలెక్టర్ / పి.ఎ., ఐ.టి.డి.ఎ. | : సభ్యులు |
| 3. | రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, జంగారెడ్డిగూడెం | : సభ్యులు |
| 4. | ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆర్.డి.ఎ., పశ్చిమగోదావరి | : సభ్యులు |
| 5. | ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు, జిల్లాపరిషత్, పశ్చిమగోదావరి | : సభ్యులు |
| 6. | జిల్లా పంచాయతీ అధికారి, పశ్చిమగోదావరి, ఏలూరు | : సభ్యులు |
| 7. | జిల్లా విద్యాధికారి, పశ్చిమగోదావరి, ఏలూరు | : సభ్యులు |
| 8. | జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, పశ్చిమగోదావరి, ఏలూరు | : సభ్యులు |
| 9. | జిల్లా డిస్‌కోమ్ ప్రతినిధి | : సభ్యులు |
| 10. | సూపరింటెండెంట్, ఆర్.డబ్ల్యు.ఎస్., పి.ఆర్. డిపార్ట్‌మెంట్, పశ్చిమగోదావరి | : సభ్యులు |



## పునరావాసం కోసం జిల్లా అధికారులు రూపొందించిన ప్రణాళిక

పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం మండలం 8 గ్రామ పంచాయితీలలోను 29 గ్రామాలలో నిర్వాసితుల సంఖ్య 3,935 కుటుంబాల పునరావాసం.

| నెం. | గ్రామం | భూమి గుర్తించినచోటు |
|---|---|---|
| 1. | పైడి పాక -1 | హుకుంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట భూమి |
| | పైడి పాక -2 | గుర్తించాలి |
| 2. | దేవరగొంది | పోలవరం మండలం రివెన్యూకిదగ్గర, ఇళ్ళనిర్మాణం సాగుతున్నది |
| 3. | మామిడిగొంది | ప్రగడపల్లి |
| 4. | చేగొండపల్లి | ప్రగడపల్లి |
| 5. | సింగన్నపల్లి | ప్రగడపల్లి |
| 6. | తోట గొంది | భూమి నచ్చలేదు, వింజరం గ్రామంలో కోరుతున్నారు |
| 7. | రామయ్యపేట | ఇంకా గుర్తించారు |

కొరుటూరు గ్రామపంచాయితీలో 7 ఊళ్ళు, 1) కొరుటూరు, టేకురు, చెరుదురు, సివగిరి, చిరువాక, తెల్ల దిబ్బలు, బొరగొంది ఉన్నాయి. 1100.00 ఎకరాల భూమి ఇళ్ళ స్థలాలకు-సాగుకు కావాలి. ఈ భూమి జీలుగుమిల్లి మండలం పి. నారాయణపురంలో గుర్తించారు. కొరుటూరు గ్రామపంచాయితీ నిర్వాసితులు ఈ భూమి తనకు నచ్చిందని తీర్మాణం చేశారు.

తూటిగుంట పంచాయితీలలోగల 7ఊళ్ళు 1) తూటిగుంట , పుడకగొంది, పిడకుల మామిడి, ఎర్రవరం, పుల్లుపర్రు, సరుగుడు, కామవరంలలో నిర్వాసితులను 590.00ఎకరాల భూమికావాలి. బుట్టాయిగూడెం మండలం రెడ్డిగనపవరంలోఈ భూమి వీరు కావాలని కోరుతున్నారు. 300ఎకరాల గుర్తింపు పూర్తి అయ్యింది.

మూడు గ్రామాలలో గుర్తించిన భూమి

1. బుట్టాయిగూడెం - 100
2. దోరమామిడి - 190
3. రెడ్డిగనపవరం - 300

కొంజుకోట గ్రామసభ ఇంకా జరగలేదు.

సర్వే వివరాలు

| నెం. | మండలం | గుర్తించిన భూమి (ఎక. సెంట్లు) |
|---|---|---|
| 1. | జీలుగుమిల్లి | 1100.00 |
| 2. | బుటాయిగూడెం | 989.50 |
| 3. | పోలవరం | 529.74 |
| | | 3619.24 |

పూర్తి అయిన వివరాలు

| క్రమ సంఖ్య | మండలం | మొత్తం విస్తీర్ణం ఎక. సెంట్లు | సర్వే పూర్తి అయినది | ఇంకా పూర్తి కావలసినది |
|---|---|---|---|---|
| 1. | జీలుగుమిల్లి | 1100.00 | 700 | 400 |
| 2. | బుష్టాయిగూడెం | 988.50 | 140 | 849.50 |
| 3. | పోలవరం | 1529.74 | 851.34 | 678.40 |
| | మొత్తం | 3619.24 | 1691.34 | 1927.90 |

29 గ్రామాలు కావలసినవి. 3619.24 సెం. భూమి కావాలి.

2005–2006లలో పునరావాసానికి రూ. 35 కోట్లు విడుదల చేశారు. ఇంతవరకు రోడ్లు, మంచినీరు, భూమి చదును చేయడం, విద్యుత్‌సౌకర్యం, కోసం రూ. 1,83,72,649 ఖర్చు చేశారు.

రివెన్యూ డివిజనల్ ఆఫీసర్,
లాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్
జంగారెడ్డిగూడెం.



## గ్రామ పంచాయితీ కమిటీలు

| క్రమ సంఖ్య | పంచాయితీ పేరు | గ్రామం | గ్రామపంచాయితీ వారు సూచించిన పునరావాస కమిటీ సభ్యులు |
|---|---|---|---|
| 1. | పైడిపాక | పైడిపాక | 1. శ్రీమతి కుంచె వీరలక్ష్మి సర్‌పంచ్ |
| | | | 2. శ్రీ బొత్తా రామారావు |
| | | | 3. శ్రీ కుంచె వెంకటరత్నం |
| | | | 4. శ్రీమతి వర మరియమ్మ |
| | | | 5. శ్రీ కత్తుల వెంకటరత్నం |
| 2. | చేగొండపల్లి | సింగన్నపల్లి | 1. శ్రీమతి. ముచిక గంగాదేవి సర్‌పంచ్ |
| | | | 2. శ్రీ. మిడియం రవి |
| | | | 3. శ్రీమతి. కొవ్వాసు బుచ్చమ్మ |
| | | | 4. శ్రీ. ముచిక వీరాస్వామి |
| | | | 5. శ్రీ. ముచిక అర్జునుదొర |
| 3. | మామిడిగొంది | దేవరగొంది | 1. కుం బొరగం రాజమని సర్పంచ్ |
| | | | 2. శ్రీమతి. తాటి వరలక్ష్మి |
| | | | 3. శ్రీ. చోడి బాలరాజు |
| | | | 4. శ్రీ. కురంశెట్టి గంగరాజు |
| | | | 5. శ్రీ. బురగం కామరాజు |
| 4. | పోలవరం | రామయ్యపేట | 1. శ్రీ. సంగినేది సత్యనారాయణ సర్పంచ్ |
| | | గ్రామంమాత్రమే | 2. శ్రీ. ఎస్. సూర్య బ్రాయనాదం |
| | | | 3. శ్రీమతి. సున్నం వెంకటలక్ష్మి |
| | | | 4. శ్రీ. ఉప్పల రామస్వామి |
| | | | 5. శ్రీ. దత్తి త్రిమూర్తులు |
| 5. | కొండ్రుకోట | కొత్త మామిడిగొంది | 1. శ్రీ.పి. రామచంద్రమూర్తి సర్పంచ్ |
| | | మాడాపురం | 2. శ్రీమతి. మాడి పెంటమ్మ |
| | | తెల్లవరం | 3. శ్రీ. ములెం కామరాజు |
| | | గాజులగొంది | 4. శ్రీ. రామేశ్వరపు వెంకటేశ్వరరావు |

| | | | |
|---|---|---|---|
| | | వడపల్లి | 5. శ్రీ. గంగు అనిల్ కుమార్ |
| | | ములగలగూడెం | 6. శ్రీ. కుంజం బుచ్చయ్య |
| | | కామవరం | 7. శ్రీ. వీరబట్టుల రాజు |
| 6. | తూటిగుంట | పుడకలగొంది | 1. శ్రీ. చింతలాడ రామిరెడ్డి సర్పంచ్ |
| | | ఎర్రవరం | |
| | | పైడాకులమామిడి | 2. శ్రీ. కొవ్వాసు వెంకటేష్ |
| | | పల్లాపురు | 3. శ్రీ. మడకం పోషయ్య |
| | | సరుగుడు | 4. శ్రీమతి. నూనె సంకురమ్మ |
| | | కామవరం | 5. శ్రీ. సంత్రు బాబూరావు |
| 7. | కొరుటూరు | టేకూరు | 1. శ్రీమతి. బుజారి సుబ్బలక్ష్మి సర్పంచ్ |
| | | చీదురు | 2. శ్రీమతి. బడగంటి చిన్నాయమ్మ |
| | | సివగిరి | 3. శ్రీ. కుల్ల చిన్నారెడ్డి |
| | | సిరివాక | 4. శ్రీ. బడిస రామారావు |
| | | తెల్లదిబ్బలు | 5. శ్రీ. సంకురు లచ్చిరెడ్డి |
| | | బొరగొంది | |
| 8. | ఇటికకోట | తోటగొంది | 1. శ్రీ. తెల్లం సూర్యచంద్రం సర్పంచ్ |
| | | గ్రామం మాత్రమే | 2. శ్రీమతి. కొట్టం పెద వీరాయమ్మ |
| | | | 3. శ్రీ. కొట్టం దుర్గారావు |
| | | | 4. శ్రీ. కొట్టం అందరరావు |
| | | | 5. శ్రీ. సున్నం కృపాకర్ |



## నిర్వాసితులను, గ్రామాలను, భూమిని గుర్తించిన వివరాలు

కుటుంబాలు కొరుటూరు, తూటిగుంట, మామిడిగొంది, కొండ్రుకోట, చిగొందపల్లి, తోటగొంది ....ఇటికలకోట గ్రామపంచాయితి పోలవరం మండలం.

| క్రమ సంఖ్య | గ్రామ పంచాయతి | ఊళ్ళ పేర్లు | మొత్తం విస్తీర్ణం | గ్రామంపేరు | సేకరిస్తున్న భూమి విస్తీర్ణం | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | కొరుటూరు | కొరుటూరు | | | | |
| | | టేకూరు | | | | |
| | | చీదురు | 1022.60 | పి.నారాయణపురం | 1100.00 | |
| | | సివగిరి | | (వి) జీలుగుమిల్లి | | |
| | | సిరివాక | | మండలం | | |
| | | తెల్లదిబ్బలు | | | | |
| | | బోర్నగొంది | | | | |
| | | **మొత్తం** | **1022.60** | | **1100.00** | |
| 2. | తూటిగుంట | తూటిగుంట | | రెడ్డి గనపవరం(వి) | 300.00 | |
| | | పైడాకులమామిడి | | దోరమామిడి (వి) | 190.00 | |
| | | ఎర్రవరం | | బుత్తాయిగూడెం (వి) | 100.00 | |
| | | పాలపర్రు | 585.50 | (బుత్తాయిగూడెం | | |
| | | సరుగుడు | | మండలం) | | |
| | | పుడకలగొంది | | | | |
| | | కామవరం | | | | |
| | | **మొత్తం** | **585.50** | | **590.00** | |
| 3. | మామిడిగొంది | మామిడిగొంది | 127.42 | ప్రగడపల్లి (వి) | 130.00 | |
| | | దేవరగొంది | 223.24 | పోలవరం మండలం | 250.00 | |
| | | **మొత్తం** | **350.66** | | **380.00** | |
| 4. | చెగొండపల్లి | చెగొండపల్లి | 298.00 | ప్రగడపల్లి (వి) | 208.00 | |
| | | సింగన్నపల్లి | 122.00 | పోలవరం మండలం | 98.50 | |
| | | **మొత్తం** | **420.00** | | **306.50** | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5. ఇటికలకోట | తోటగొంది | 100.00 | వింజరం | 85.00 | |
| 6. కొండ్రుకోట | కొండ్రుకోట<br>తెల్లవరం<br>గాజులగొంది<br>ములగలగూడెం<br>మాడాపురం<br>కొతురు<br>వడపల్లి<br>కోత మామిడిగొంది | 900.00 | ఎల్.ఎన్.డి పేట<br>పోలవరంమండలం | 250.00 | |
| | **మొత్తం** | **900.00** | | **250.00** | |
| | **మొత్తం** | **3378.76** | | **2711.50** | |

మండల రివెన్యూ ఆఫీసర్
పోలవరం



## గ్రామసభ నిర్వహించిన తేదీలు, ప్రదేశాలు

| | | |
|---|---|---|
| చైతన్య పరిచేందుకు | 14-6-2005 పి. గొందురు | 12 గ్రామాలకు చేరిన పిఎఫ్ సమావేశాలు |
| | 21-6-2005 దేవిపట్నం | 16 గ్రామాలకు చేరిన పిఎఫ్ |
| | 2-7-2005 కొండమొదలు | 12 గ్రామాలకు చేరిన పిఎఫ్ |
| | 9-8-2005 | డి. రావిలంక, బోడిగూడెం, నాగలపల్లి, పరగసనిపాడు |
| | 12-8-2005 | డి. రావిలంక, బోడిగూడెం, నాగలపల్లి, పరగసనిపాడు |
| | 26-8-2005 | పరగసనిపాడు, బోడిగూడెం |
| | 28-8-2005 | పెదబీంపల్లి |
| | 30-8-2005 | గిరిజనుల యూత్‌తోకలిసి పిఎఫ్ |
| | 6-9-2005 | సెంట్రల్ కమిటీ |
| | 9-9-2005, 10-9-2005 | డి. రావిలంక, బోడిగూడెం, నాగలపల్లి, పరగసనిపాడు |
| | 18-10-2005, 20-10-2005 | డి. రావిలంక, బోడిగూడెం, నాగలపల్లి, పరగసనిపాడు |
| సాంఘిక ఆర్థిక సర్వే | ప్రారంభించిన తేదీ 19-8-2005 | పూర్తయిన తేదీ 15-9-2005 |
| చిత్తు పునరావాసం | 19-9-2005 | |
| ప్రచురించిన తేదీ | 1-1-2006<br>1-5-2006<br>20-10-2006 | |

## ఇందిరాసాగర్ ప్రాజెక్ట్ తూర్పుగోదావరి పునరావాసం చిత్తుప్రతి నమునా

ప్రాజెక్ట్ ప్రభావిత మరియు నిర్వాసిత కుటుంబాలకు డ్రాఫ్ట్ ఆర్ ఆర్ ప్యాకేజి సదుపాయాలు

గ్రామముపేరు: సుద్దకొండ మండలం: దేవీపట్నం

| వివరములు | గిరిజనులు | గిరిజనేతర | మొత్తం |
|---|---|---|---|
| మొత్తం కుటుంబాలు | 15 | - | 15 |
| భూమికలవారు | 9 | - | 9 |
| మొత్తం వ్యవసాయం కూలీలు | 6 | - | 6 |
| మొత్తం వృత్తిపనివారు | - | - | - |
| ఇతరులు | - | - | - |

| క్రమ సంఖ్య | ఆర్. ఆర్. ప్యాకేజి సదుపాయాలు | గిరిజనులు | | | గిరిజనేతరులు | | | మొత్తం సొమ్ము (రూపాయిలలో) |
|---|---|---|---|---|---|---|---|---|
| | | కుటుంబాల సంఖ్య | యూనిట్ విలువ | మొత్తం సొమ్ము (రూపాయిలలో) | కుటుంబాలసంఖ్య | యూనిట్ విలువ | మొత్తం సొమ్ము (రూపాయిలలో) | |
| 1 | గృహనిర్మాణం | 15 | 40000 | 600000 | | | | 600000 |
| 2 | పశువులపాకల నిర్మాణం | 9 | 3000 | 27000 | | | | 27000 |
| 3 | రవాణా | 15 | 5000 | 75000 | | | | 75000 |
| 4 | కూలీలకు వేతనాలు | 6 | 40000 | 240000 | | | | 240000 |
| 5 | జీవనభృతి | 15 | 15360 | 230400 | | | | 230400 |
| 6 | గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజి | 15 | 32000 | 480000 | | | | 480000 |
| 7 | మొత్తం సొమ్ము (రూపాయిలలో) | | | 1652400 | | | | 1652400 |



8 సాధారణ సొమ్ము వనరులు :

భవనము రకము :

ఎ) పాఠశాలలు :

బి) అంగన్‌వాడిలు :

సి) సబ్‌సెంటర్లు/ పి. హెచ్. సిలు నిల్

డి) గ్రామ పంచాయితీలు :

ఇ) కమ్యూనిటీహాల్స్ :

ఎఫ్) దేవాలయాలు :

జి) పోస్ట్ ఆఫీసులు :

హెచ్) వి. యస్. యస్/ మహిళా కమిటీలు :

9 త్రాగునీటి సదుపాయాలు : లేదు

(ఎం. పి. డబ్ల్యూ. యస్/ సి. పి. డబ్ల్యూ. యస్/ ఎటువంటి రక్షిత మంచినీటి సదుపాయము లేదు)

10 టాంకులు మరియు ఇతర నీటివనరులు :

| వ. నెం. | వాటర్ టాంక్‌పేరు | టాంక్‌బెడ్ ఓవర్ | నీటిపారుదల గల ప్రాంతము |
|---|---|---|---|
| | | | |
| | నిల్ | | |
| | | | |

11 గ్రామ సాధారణ భూములందలి ఎం. ఎఫ్. పి చెట్లు :

| వ. నెం. | సర్వే నెం. | చెట్టు రకము | సంఖ్య |
|---|---|---|---|
| | | | |
| | | మామిడి | 60 |
| | | | |

| వ. నెం | కుటుంబ యజమాని పేరు | తండ్రి/భర్త పేరు | ఇంటి నిర్మాణము | పశువుల పాక నిర్మాణము | రవాణా | కూలీలకు వేతనాలు | జీవన భృతి | గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజి | మొత్తం సొమ్ము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కొనుతుల చిన్న సోమయ్య | లింగయ్య | 40000 | 3000 | 5000 | – | 15360 | 32000 | 95360 |
| 2 | కొనుతుల నరసింహరావు | లక్ష్మయ్య | 40000 | – | 5000 | 40000 | 15360 | 32000 | 132360 |
| 3 | కొనుతుల తాతరావు | చిన్నసోమయ్య | 40000 | 3000 | 5000 | – | 15360 | 32000 | 95360 |
| 4 | కొనుతుల దేసయ్య | చిన్నసోమయ్య | 40000 | 3000 | 5000 | 4000 | 15360 | 32000 | 135360 |
| 5 | కొనుతుల లక్ష్మయ్య | పెద్దస్వామి | 40000 | 3000 | 5000 | – | 15360 | 32000 | 95360 |
| 6 | నేసిక పెద్దఅబ్బాయి | | 40000 | – | 5000 | 40000 | 15360 | 32000 | 132360 |
| 7 | నేసిక కొటమ్మ | సుర్యారావు | 40000 | 3000 | 5000 | – | 15360 | 32000 | 95360 |
| 8 | కొనుతుల పెద్దఅబ్బాయి | | 40000 | – | 5000 | 40000 | 15360 | 32000 | 132360 |
| 9 | కొనుతుల మల్లయ్య | | 40000 | 3000 | 5000 | – | 15360 | 32000 | 95360 |
| 10 | ఇల్ల కృష్ణ | | 40000 | 3000 | 5000 | 40000 | 15360 | 32000 | 135360 |
| 11 | కొనుతుల చిట్టిబాబు | | 40000 | 3000 | 5000 | – | 15360 | 32000 | 95360 |
| 12 | కొనుతుల వెంకటగిరి | | 40000 | – | 5000 | – | 15360 | 32000 | 92360 |
| 13 | పల్లము వెంకన్న | | 40000 | – | 5000 | – | 15360 | 32000 | 92360 |
| 14 | నేసిక రంగయ్య | తమ్మయ్య | 40000 | 3000 | 5000 | – | 15360 | 32000 | 95360 |
| 15 | నేసిక కొండ్రావు | రంగయ్య | 40000 | – | 5000 | 40000 | 15360 | 32000 | 132360 |
| | **మొత్తం** | | **600000** | **27000** | **75000** | **240000** | **230400** | **480000** | **2ఉ+06** |

ఆర్.ఆర్.ఆఫీసర్, ఇందిరాసాగర్ ప్రాజెక్ట్ మరియు
ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ., రంపచోడవరం



H 12 లక్షల ఎకరాల అటవీభూమి గిరిజనులకు పంచిపెట్టవలసిందిగా గిరిజన సలహామండలి తీర్మానం.

Tribes Advisory Council (TAC), Andhra Pradesh, Resolutions, 1st July, 2005. 4/05 - Resolution: It is resolved to complete the Forest Settlement in tribal areas involving an extent of twelve lakh hectares by posting Deputy Collectors and supporting staff exclusively for the work and if necessary by notifying POs of ITDAs as Forest Settlement Officers.

ఈ కార్యక్రమానికి నిధులు విడుదల చేసినట్లుగా ఆర్థికశాఖ ప్రకటించింది.

H కేంద్ర ప్రభుత్వం గిరిజన మంత్రిత్వశాఖ భూపతిపాలెం, ముసురుమిల్లి రిజర్వాయర్‌లను అనుమతిస్తూ ఇచ్చిన ఆదేశాలు.

"ఆయకట్టు కింద భూమి, చేపలుపట్టుకునే హక్కు గిరిజనులకిస్తూ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యేలోగా పునరావాసం పూర్తిచేయవలసింది."


**Centre clears rehabilitation plan for two irrigation projects**

Special Correspondent :

New Delhi :The Centre on Friday according clearance for two of the State's resettlement and rehabilitation plans for the Musurumilli and Bhupathipalem medium irrigation projects in East Godavari district.

State Special Representative Mallu Ravi said the plan cleared by the Tribal Affairs Ministry envisages allotment of land to tribal families in the command area with irrigation facilities and the State will ensure that it would be completed before submergence begins. The Ministry stipulates that the Government should also ensure protection of rights of the tribals in the proposed reservoirs.

*- The Hindu, 27-09-2006.*



కవర్‌పేజి: ఆంధ్రప్రదేశ్ పర్యావరణ పరిస్థితి ప్రజానివేదిక-1990

title 3rd page



**శక్తి** 305, జనప్రియ అబోడ్స్, గాంధీనగరం, హైదరాబాద్-500 080.

title 4th page